ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-9-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 219 పేజీలు: 10+4 వెల: 6.50

**21నుంచి విద్యార్థులకు దసరా సెలవులు** 2లో

**రష్యాపై రెండోదశ ఆంక్షలు విధిస్తాం: ట్రంప్** 5లో

# గెలుపెవరిది?
## ఉపరాష్ట్రపతి ఎన్నిక నేడే

మొత్తం ఎంపీలు 781
లోక్‌సభ: 542
రాజ్యసభ: 239

ఎన్‌డిఎ బలం 422
ఇండియా కూటమి ఎంపీలు: 311
మెజార్టీ మార్కు: 391

### ఎన్‌డిఎ అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్ • ఇండియా కూటమి నుంచి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి

ఉదయం 10 గం. నుంచి పోలింగ్
సా. 6 గం.కు కౌంటింగ్, ఫలితం
తొలి ఓటు వేయనున్న ప్రధాని మోడీ
బిఆర్ఎస్, బిజెడి ఎన్నికకు దూరం
ఓటింగ్ ఏజెంట్లుగా రామ్మోహన్, రిజిజు, షిండే


సిపి రాధాకృష్ణన్


బి. సుదర్శన్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు8:** బిజెపి సారథ్యంలోని ఎన్డీయే, విపక్ష కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమి ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం నాడు జరగనుంది. ఈ ఎన్నికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తొలి ఓటు వేయనున్నారు. పంజాబ్, హర్యానా ఎంపీలతో కలిసి ప్రధాని తన ఓటు హక్కును వినియోగించుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓటింగ్ ఏజెంట్లను నియమించింది. వీరిలో తెలుగుదేశం పార్టీకి చెందిన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాటు మరో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే ఉన్నారు. మరి కొద్ది గంటల్లో ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్డీయే ఎంపీలకు సోమవారం రాత్రి డిన్నర్ ఇచ్చారు. ఓటింగ్ సందర్భంగా ఎంపీల మధ్య పూర్తి సమన్వయం, ఐక్యతకు ఈ తరహా విందు సమావేశాలు ఎంతో ఉపకరిస్తుంటాయని ఎన్డీయే సీనియర్ నేత ఒకరు తెలిపారు. తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌కు ఎన్డీయే భాగస్వాముల నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజు జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి మధ్య ముఖాముఖీ పోరు నెలకొంది. ఉభయసభల్లోని ఎంపీలు ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. రాజ్యాంగంలోని 64, 68 >>2

---

వీసా షాక్

# ఇక అపాయింట్‌మెంట్ స్వదేశంలోనే




### పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నా హెచ్1బి వీసా రద్దు
### వర్సిటీలనుంచి వారిని స్వదేశాలకు పంపించేసే యోచన
### ట్రంప్ చర్యతో భారత్ విద్యార్థులు బెంబేలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 8:** అమెరికా వీసాల కోసం ఎదురు చూస్తున్న ఇండియన్లకు ట్రంప్ యంత్రాంగం మరో షాక్ ఇచ్చింది. వీసాలపై అమెరికా కొత్త రూల్ తెచ్చింది. ఇక నుంచి ఎవరైనా సరే నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా ఇంటర్వ్యూకి తమ సొంత దేశం లేదా చట్టబద్ధంగా నివాసం ఉంటున్న దేశంలోనే అపాయింట్‌మెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధన తక్షణమే అమల్లోకి వస్తుందని అమెరికా ప్రభుత్వం తేల్చి చెప్పేసింది. సాధారణంగా వ్యాపారం, పర్యటకం కోసం బి1, బి2 వీసాలకు చాలామంది దరఖాస్తు చేసుకుంటారు.తాజా నిబంధన కారణంగా భారతీయులైన వ్యాపారులు, పర్యటకులకు ఇబ్బందులు తప్పకపోవచ్చు. వీళ్ల బి1 వ్యాపార, బీ2 టూరిస్ట్ వీసాలను స్వల్ప వ్యవధిలో పొందడం సాధ్యం కాకపోవచ్చు. గతంలో ఈ వీసా అపాయింట్‌మెంట్లను విదేశాల్లో బుక్ చేసుకొనే అవకాశం ఉండేది. ఇప్పుడు అది వీలుపడదు. కోవిడ్19 సమయంలో వ్యాపార, పర్యాటక వీసాల జారీలో తీవ్ర జాప్యం ఏర్పడింది.. తాజా నిబంధనలతో మళ్లీ అలాంటి పరిస్థితే తలెత్తవచ్చు. నాన్ ఇమిగ్రెంట్ వీసాలను వ్యాపార, పర్యాటక, విద్య, తాత్కాలిక ఉద్యోగాలు, అమెరికా (యుఎస్ఎ) పౌరులతో వివాహం వంటి వాటికి సాధారణంగా ఇస్తుంటారు. సరికొత్త నిబంధన తక్షణమే అమల్లోకి >>2

---

# హైదరాబాద్‌కు గోదావరి జలాభిషేకం


సోమవారం గండిపేటవద్ద గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడుతున్న సిఎం రేవంత్

• గండిపేట వద్ద గోదావరి ఫేజ్-2, 3కి శంకుస్థాపన చేసి 16 జలాశయాలను ప్రారంభించిన సిఎం రేవంత్ • త్వరలో మహారాష్ట్ర సిఎంతో తుమ్మడిహట్టిపై చర్చిస్తా • నల్లగొండ ప్రజలకోసమే మూసీ ప్రక్షాళన • ఇక 3 నెలల్లో హైదరాబాద్ ప్రపంచంలోనే మేటి నగరం: సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు8:** నిజాం సర్కార్ దూరదృష్టితో జంట జలాశయాలను నిర్మించడం వల్లే నగరానికి వచ్చిన వాళ్లకు తాగునీరు అందుతోందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం నాడు గండిపేట వద్ద గోదావరి ఫేజ్ 2, 3కి సిఎం రేవంత్ రెడ్డి శంకు స్థాపన చేశారు. అందులో భాగంగా హైదరాబాద్ జల మండలి ఆధ్వర్యంలో నిర్మించిన 16 జలాశయాలను ఆయన ప్రారంభించారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ తెచ్చిన గోదావరి జలాలను ఆనాటి మున్సిపల్ మంత్రి శామీర్‌పేట వద్ద నెత్తి మీద చల్లుకుని తామే ఏదో చేసినట్లు నమ్మించారని, నెత్తి మీద నీళ్ల చల్లుకుంటే మీరు చేసిన పాపాలు ఎక్కడికి పోవంటూ బిఆర్ఎస్ నేతలకు ఆయన చురకలంటించారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే గోదావరి జలాల తరలింపునకు ముందడుగు పడిందన్నారు. మూసీ నదిలో ప్రవహించే నీరు విషంగా మారి పశువులు, మనుషుల ప్రాణాలు తీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ నది నల్గొండకు విషాన్ని మోసుకెళ్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఎవరు ఏమన్నా మూసీ నది ప్రక్షాళన చేస్తున్నామని స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేందుకే ఈ ప్రాజెక్టు అని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచ దేశాల్లోనే హైదరాబాద్‌కు గొప్ప పేరుందని గుర్తు చేశారు.
హైదరాబాద్‌లో ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఏడాదికి 3 శాతం జనాభా హైదరాబాద్‌కు వలస వస్తోందని గణాంకాలతో సహా వివరించారు. తాగు నీటి అవసరాలు అంతకంతకూ పెరుగుతున్నా >>2

---

# రాబడి పెంచే పూడికతీత

### మిడ్‌మానేరు, కడెం రిజర్వాయర్లలో ఆరంభించాం
### జూరాల, నాగార్జునసాగర్, నిజాం సాగర్, ఎస్సారెస్పీలోనూ చేపడతాం
### ప్రాణహిత-చేవెళ్ల పునరుద్ధరణ తథ్యం
### పాలమూరు-రంగారెడ్డికి అత్యంత ప్రాధాన్యత: మంత్రి ఉత్తమ్


సోమవారం హైదరాబాద్‌లో జరిగిన నీటిపారుదల సమీక్షలో మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా జలాశయాల్లో పూడిక తొలగింపుతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.3వేల కోట్ల నుండి రూ4వేల కోట్ల వరకు రాబడి పొందే అవకాశం ఉందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. సోమవారం నీటిపారుదలశాఖా ప్రధాన కార్యాలయం జలసౌధలో జరిగిన నీటిపారుదల శాఖా సమీక్ష సమావేశంలో పాల్గొని రాష్ట్రంలోని ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూడికలో లక్షల క్యూబిక్ ఇసుక కూడా లభ్యమయ్యే అవకాశం ఉందని తెలిపారు. భారత దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణా ప్రభుత్వం మొట్టమొదటి సారిగా చేపట్టిన రిజర్వాయర్ లలో పూడిక తీత పనులపై పూర్తి స్థాయిలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.ఇప్పటికే మిడ్ మానేరు,కడెం రిజర్వావాయర్‌లలో మొదలుపెట్టామని ప్రస్తుతం జూరాల,నాగార్జున సాగర్, ఎస్ఆర్ఎస్పి, నిజాం సాగర్,హుస్సేన్ సాగర్ తదితర ప్రాజెక్టులలో పూడిక తీత పనులు ప్రారంభించ బోతున్నట్లు ఆయన తెలిపారు.ఇప్పుడు చేపట్టిన పూడిక తీత పనుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.500 కోట్ల రాబడి ఉంటుందని చెప్పారు. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు పూర్తికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.అందుకు అనుగుణంగా తుమ్మడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని >>2

---



# ఎరువులపై మళ్లీ ఆంక్షలు!

### వచ్చే నెలనుంచి పెరగనున్న ధరలు
### ఇప్పటికే 40% మేర భారం

**హైదరాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** ఎరువుల ఎగుమతులపై మళ్లీ ఆంక్షలు విధించాలని చైనా నిర్ణయించింది. ఫలితంగా భారత్ లోనూ ఎరువుల ధరలు పెరగనున్నాయి. ఇప్పటికే చైనా నిబంధనలు, ఆంక్షలతో 40 శాతం మేర ఎరువులధరల్లో పెరుగుదల చోటు చేసుకుంది. భారత్ జూన్‌నుంచి డిసెంబర్ మధ్యలో 1,50,000నుండి 1,60,000టన్నుల వరకూ ప్రత్యేక ఎరువులను దిగుమతి చేసుకొంటుందని గణాంకాలు చెబుతున్నాయి. ఇవి భూసారాన్ని కాపాడుతూనే ఫలసాయాన్ని పెంచేందుకు ఉపయోగపడతాయి. ఈ రంగంలో నాగార్జున ఫర్టిలైజర్స్, దీపక్ ఫర్టిలై >>2

---

# వార్షిక రుణ ప్రణాళిక అమలు భేష్

### తొలి క్వార్టర్‌లో 33.64 శాతం నమోదు
### రుణమాఫీ, రైతు భరోసాకు రూ. 30 వేల కోట్లు జమ
### బ్యాంకర్ల కమిటీ సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి


సోమవారం బ్యాంకర్ల సమావేశంలో డి సిఎం భట్టి

**హైదరాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** బ్యాంకర్ల కమిటీ నిర్ధారించిన వార్షిక రుణ ప్రణాళిక అమలు భేష్‌గాఉందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంలో తొలి క్వార్టర్‌లోనే 33.64 శాతం అమలు కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం హైదరాబాద్‌లో సోమవారం జరిగింది. ఇందులో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా భావిస్తోందన్నారు. రైతుల పక్షాన రైతు రుణమాఫీ, రైతు భరోసా పేరిట రూ.30 వేల కోట్లు బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని చెప్పారు. అలాగే వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో స్థిరమైన వృద్ధితో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా కూడా నిలిచిందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు, వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు. సకాలంలో రుణాలు ఇవ్వడంతో పాటు, ఆస్తుల తాకట్టు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు అంటూ రైతులను ఒత్తిడి చేయవద్దని స్పష్టం చేశారు. >>2

---

# బిజెపి రాష్ట్ర కమిటీ ఖరారు

### ఉపాధ్యక్షులుగా 8 మంది నియామకం

**హైదరాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** తెలంగాణ బిజెపి రాష్ట్ర నూతన కమిటీని ఖరారు అయింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆదేశాలు, ఆమోదం మేరకు సోమవారం స్టేట్ బిజెపి కమిటీని ప్రకటిస్తూ రాంచందర్ రావు ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యక్షులుగా 8 మంది, ప్రధాన కార్యదర్శులు ముగ్గురు, కార్యదర్శులుగా ఎనిమిది మంది, ట్రెజరర్ ఒకరు, జాయింట్ ట్రెజరర్ ఒకరు, చీఫ్ స్పోక్ పర్సన్‌గా ఒకరు, ఏడు మోర్చాలకు అధ్యక్షులను నియమించారు. ఉపాధ్యక్షులుగా డా. బూర నర్సయ్య గౌడ్, డా. కాసం వెంకటేశ్వర్లు యాదవ్, భండారి శాంతి కుమార్, ఎం. జయశ్రీ, కొల్లి మాధవి, డా. జారుపలపత్ గోపి (కల్యాణ్ నాయిక్), రఘునాథ్ రావు, బండ కార్తీక రెడ్డిలను నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా – డా. ఎన్. గౌతమ్ రావు టి. వీరేందర్ గౌడ్, వేముల అశోక్‌లు, కార్యదర్శులుగా డా.ఓ. శ్రీనివాస్ రెడ్డి, కొప్పు భాషా, భరత్ ప్రసాద్, బండారు విజయ >>2

---

# నేను బిఆర్‌ఎస్‌లోనే ఉన్నా

### అభివృద్ధికోసం అన్ని పార్టీలతో ఉంటా 6లో

బిఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేయలేదు: ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

---



# మారిన రోడ్డు ప్రమాదవేళలు!

### మధ్యాహ్నం మూడు నుంచి రాత్రి తొమ్మిది గంటల మధ్య ఎక్కువ ప్రమాదాలు
### కేంద్ర రహదారి, రవాణా శాఖ పరిశీలనలో సంచలన విషయాలు వెల్లడి
### మొత్తం ప్రమాదాలలో 38.40 శాతం ఈ వేళల్లోనే

**హైదరాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** దేశంలో ఏటా రోడ్డు ప్రమాదాలు పెరుగుతుండం తెలిసిందే. ఈ ప్రమాదాలలో లక్ష 10 వేల మందికి పై గా మరణిస్తుండగా నాలుగు లక్షలమందికి పైగా గాయపడుతుండడం విదితమే. రోడ్డు ప్రమాదాలు తెల్లవారుజామున ఎక్కువగా జరుగుతున్నట్లు ఇప్పటి వరకు వున్న నివేదికలు చెబుతుండగా తాజాగా కేంద్ర రహదారి, రవాణా శాఖ తాజాగా నిర్వహించిన సర్వేలో కొత్త విషయాలు వెలుగు చూ శాయి. గడచిన మూడేళ్లుగా తెల్లవారుజామున జరిగే ప్రమాదాలు తక్కువగా వుండగా మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల మధ్య జరుగుతున్న ప్రమాదాల సంఖ్య ఎక్కువగా వుంటోంది. మొత్తం ప్రమాదాలలో 38.4 శాతం ఈ ఆరు గంటల మధ్యే జరుగుతోందని కేంద్ర రహదారి, రవాణా శాఖ 2023 ఏడాదికిగానూ నిర్వహించిన సర్వేలో వెల్లడికాగా దీనికి సంబంధించి తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. 2024 లోనూ ఈ వేళల్లోనే ప్రమాదాలు ఎక్కువగా నమోదైనట్లు ఆ నివేదిక వెల్లడించింది. మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు రోడ్డు ప్రమాదాలు ఎందుకు ఎక్కువగా జరుగుతుందనే దానిపై కేంద్ర రహదారి, రవాణా శాఖ అనేక అంశాలను అధ్యయనం >>2

---



# నేపాల్‌లో భారీ హింస

### సోషల్ మీడియా నిషేధంపై తీవ్ర ఆందోళనలు, 20 మంది మృతి
### హోమ్ మంత్రి రాజీనామా

- 5,7లో


సోమవారం జరిగిన ఎన్డీయె సమావేశంలో మాజీ ప్రధాని దేవెగౌడను ఆహ్వానిస్తున్న ప్రధాని మోడీ

# వార్షిక రుణ ప్రణాళిక అమలు భేష్

>> బ్యాంకర్లు మానవి కోణంలో ఆలోచించాలన్నారు. తెలంగాణ దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటి. పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగాల్లో బలమైన వృద్ధితో పాటు, అనేక అభివృద్ధి కార్యక్రమాలను మన ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని వివరించారు. అర్హులైన రైతులకు రూ. 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, రైతు భరోసా, కొన్ని పంటలకు బోనస్, ప్రధానమధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ వంటి వాటి ఫలితంగా వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా పెరుగుతోంది అన్నారు. రైతుల కోసం ఇచ్చిన హామీని నిలబెట్టి అర్హులైన వారికి రుణ మాఫీని తక్కువ సమయంలోనే అమలు చేసి చరిత్ర సృష్టించామన్నారు. వీటిలో గణనీయ సంఖ్యలో కిసాన్ క్రెడిట్ కార్డు ఖాతాలు పునరుద్ధరించి, రైతులకు నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలను సాధికారత కల్పించేందుకు, ఆదాయ సృష్టి చేసే కార్యకలాపాలకు బ్యాంకులు మరింత రుణ సహాయం చేయాలని కోరారు. వ్యాపారానికి అనుకూలమైన, సృజనాత్మక విధానాలు మరియు ప్రభుత్వ చొరవల వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగి, పరిశ్రమల వృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు.



సోమవారం గండిపేట వద్ద గోదావరి ప్రాజెక్టును ప్రారంభించిన సిఎం రేవంత్, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, వివేక్ తదితరులు

# గెలుపెవరిది?

>> అధికరణలోని నిబంధనల కింద ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతోంది. ఈ ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నోటిఫై చేసింది. సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ జరగనుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక ముందే పలు పార్టీలు తమ నిర్ణయాలను ప్రకటిస్తున్నాయి. తెలంగాణ నుంచి బిఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించింది. తాజాగా మరో పార్టీ కూడా బిఆర్ఎస్ బాటలోనే తమ నిర్ణయాన్ని తెలిపింది. ఒడిశాలోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ బిజూ జనతాదళ్ ఉపరాష్ట్రపతి ఎన్నిక ఓటింగ్‌లో తమ పార్టీ ఎంపిలు దూరంగా ఉంటారని తెలిపింది. ఈ విషయాన్ని ఆ పార్టీ రాజ్యసభ ఎంపి సస్మిత్ పాత్రా వెల్లడించారు.పార్టీ ఎంపిలు, రాజకీయ వ్యవహారాల కమిటీలతో సంప్రదింపుల అనంతరం మాజీ సిఎం,బిజెడి అధినేత నవీన్ పట్నాయక్ ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రకటించారు.ఎన్డీఎ,ఇండియా కూటములకు తమ పార్టీ సమాన దూరం కొనసాగించాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.తమ దృష్టి అంతా రాష్ట్రాభివృద్ధి, 4.5 కోట్ల ప్రజల అభ్యున్నతి పైనే అని పాత్ర తెలిపారు. బిజెడికి రాజ్యసభలో ఏడుగురు ఎంపిలు ఉన్నారు.ఇప్పటికే ఈ ఎన్నికలకు దూరంగా ఉండనున్నట్టు భారత రాష్ట్ర సమితి ప్రకటించింది. రాష్ట్రంలో యూరియా కొరతపై తమ ఆందోళనను తెలియజేసేందుకు, రైతులకు మద్దతుగా నిలిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తెలిపారు. తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. రైతుల పక్షాన తమ గళాన్ని వినిపించేందుకే ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రెండూ రైతాంగాన్ని వేధిస్తున్నాయని ఆరోపించారు. యూరియా సమస్యపై తాము 20 రోజుల ముందే హెచ్చరించినా, రెండు ప్రభుత్వాల నుంచి ఎలాంటి స్పందన రాలేదని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతుల తరఫున నిరసన తెలిపేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామని వివరించారు. "మేము ఎన్డీఏకు గానీ,ఇండియా కూటమికి గానీ జవాబుదారీ కాదు. కేవలం తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారీ" అని ఆయన అన్నారు.
ఉపరాష్ట్రపతి ఎన్నికల బహిష్కరణను ఒక వేదికగా ఉపయోగించుకుని, తెలంగాణ రైతుల బాధలను దేశం దృష్టికి తీసుకెళుతున్నామని ఆయన పేర్కొన్నారు. తమ పోరాటం కేవలం రైతుల సంక్షేమం కోసమేనని కేటీఆర్ తేల్చిచెప్పారు. బిఆర్ఎస్ పార్లమెంటరీ పక్ష నేత కెఆర్ సురేశ్‌రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఇద్దరు అభ్యర్థుల పట్ల తమకు అపారమైన గౌరవం ఉందని, వారు తమ రంగాల్లో నిష్ణాతులని పేర్కొన్నారు. ముఖ్యంగా ఒక అభ్యర్థి తమ రాష్ట్రానికి చెందినవారే అయినప్పటికీ, రైతుల సమస్యలకే తమ పార్టీ మొదటి ప్రాధాన్యం ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పోలింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.పార్లమెంటు ఉభయ సభలకు చెందిన మొత్తం 781 మంది ఎంపీలు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో లోక్‌సభ నుంచి 542 మంది, రాజ్యసభ నుంచి 239 మంది సభ్యులు ఉన్నారు. అభ్యర్థి గెలుపొందాలంటే కనీసం 391 ఓట్లు సాధించాల్సి ఉంటుంది. ప్రస్తుత బలాబలాలను పరిశీలిస్తే, ఎన్డీఏ కూటమికి మొత్తం 425 మంది సభ్యుల మద్దతు ఉంది. 11మంది సభ్యులున్న వైసీపీ పార్టీ ఎన్డీఏకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించడంతో మెజార్టీ పెరిగింది. దీంతో వారి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు, ఇండియా కూటమికి 311 మంది సభ్యుల బలం ఉండగా, మరో 45 మంది ఇతరులు ఉన్నారు. తాను ఏ పార్టీకి చెందినవాడిని కాదని, పార్టీలకు అతీతంగా విజ్ఞతతో ఓటు వేయాలని జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఇప్పటికే ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో క్రాస్ ఓటింగ్ జరిగి ఏమైనా సమీకరణాలు మారతాయా అని రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. అయినప్పటికీ, సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీఏ అభ్యర్థికే విజయావకాశాలు మెండుగా ఉన్నాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సర్వం సిద్ధమైంది. మంగళవారం జరగనున్న ఎన్నిక కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుండగా, సాయంత్రం ఆరు గంటలకు లెక్కింపు జరగనుంది. లెక్కింపు పూర్తికాగానే ఫలితాలను వెలువరించనున్నారు. పార్లమెంట్ భవనంలో రహస్య ఓటింగ్ విధానంలో జరిగే పోలింగ్‌లో ఉభయ సభల సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు వేసే వెసులుబాటు ఉంటుంది. అయినప్పటికీ తమ పార్టీకే ప్రాధాన్యం ఇస్తారు. క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశము కూడా ఉంటుంది. దీంతో అధికార ఎన్డీఏ పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఇందులో ప్రతి సభ్యుడి ఓటు విలువ ఒకటిగానే ఉంటుంది. శిరోమణి అకాలీదళ్, మిజోరం పీపుల్స్ మూమెంట్ లాంటి పార్టీలకు ఒక్కో సభ్యుడు మాత్రమే ఉన్నారు. విపక్షాల అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు పది మంది ఎంపీలు ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించినప్పటికీ, ఎంపీ స్వాతి మాలివాల్‌కు ఆ పార్టీతో సంబంధాలు క్షీణించిన నేపథ్యంలో, ఆమె ఎవరికి ఓటు వేస్తారనే దానిపై స్పష్టత లేదు. స్వతంత్ర అభ్యర్థులు, ఇతర పార్టీ సభ్యులు ఎవరివైపు మొగ్గ చూపుతారనే విషయంపై ఆసక్తి నెలకొంది. మరోవైపు ఎన్నిక ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఎన్డీఏ, ఇండియా కూటములు తమ ఎంపీలతో వేర్వేరు సమావేశాలు నిర్వహించాయి. సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో తమ ఎంపీలతో భేటీ నిర్వహించి ఈఎన్నికలో ఓటువేయాల్సిన పద్ధతిని, పాటించాల్సిన విధివిధానాలను సభ్యులకు ఇండియా కూటమి వివరించింది.
సమావేశం అనంతరం వారికి మాక్ పోల్ నిర్వహించారు. తమ కూటమి బలంగా ఉందని ప్రతిపక్షాలు పూర్తిగా ఐక్యంగా ఉన్నాయని విపక్ష ఎంపీలు అన్నారు. మెజార్టీ మార్జిన్ తక్కువగా ఉందని, అందువల్ల తమ అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. తప్పుడు ఓటింగ్ జరిగే అవకాశం లేకుండా మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు. పార్టీలకు అతీతంగా ఆలోచించి ఓటు వేయాలని విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ విజ్ఞప్తి చేశారు. వంద శాతం ఈ ఎన్నికల్లో గెలుపు తనదేనని ధీమావ్యక్తం చేసిన ఆయన, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ప్రతి ఒక్కరూ దేశం పట్ల మాత్రమే ఆసక్తి చూపుతున్నారని వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్‌ను వీడిన నేతలకు
# పార్టీలోకి ఆహ్వానం

**హైదరాబాద్, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ వీడిన నేతలకు తిరిగి పార్టీలోకి ఆహ్వానం పలుకుతూ పిసిసి విస్తృతస్థాయి సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రతిపాదన చేశారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసి అనేక కారణాలతో పార్టీ వీడి వేరే పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం పలికింది. సోమవారం గాంధీ భవన్‌లో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి చేసిన ప్రతిపాదనను టిపిసిసి కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

## జస్టిస్ సుదర్శన్‌కు లోక్‌తాంత్రిక్ పార్టీ మద్దతు
### - ఎంపి మల్లురవి

**హైదరాబాద్, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు లోక్ తాంత్రిక్ అధ్యక్షులు ఎంపీ హనుమాన్ బెనివల్, అలాగే ఆజాద్ సోషలిస్టు కాసిరం పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్‌లు జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి మద్దతు పలికారని ఎంపి మల్లు రవి ఒక ప్రకటనలో తెలిపారు. మధ్య ప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలకుచెందిన ఎంపీలు మన రాష్ట్రానికి చెందిన సుదర్శన్ రెడ్డి గారికి మద్దతు ఇస్తున్న నేపథ్యంలో మన తెలుగు వారికి తెలుగు ఎంపీలు రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని మల్లు రవి కోరారు.

# కమిటీ ఖరారు

>> లక్ష్మి, శ్రవంతి రెడ్డి, కరణం పరిణి, బద్దం మహిపాల్ రెడ్డి, డా. తుటుపల్లి రవి కుమార్, ట్రెజరర్ దేవకి వాసుదేవ్, జాయింట్ ట్రెజరర్ విజయ్ సురానా జైన్, చీఫ్ స్పోక్ పర్సన్ ఎస్.వి. సుభాష్, మోర్చా అధ్యక్షులు మహిళా మోర్చా డా. మేకల శిల్పా రెడ్డి, యువ మోర్చా గణేష్ కుందే, కిసాన్ మోర్చా బస్వాపురం లక్ష్మీనరసయ్య, ఎస్సీ మోర్చా కాంతి కిరణ్, ఎస్‌టి మోర్చా నేనావత్ రవి నాయక్, ఓబిసి మోర్చా గండమల్ల ఆనంద్‌గౌడ్, మైనార్టీ మోర్చా సర్దార్ జగన్‌మోహన్‌సింగ్‌లను నియమించారు.

# అపాయింట్‌మెంట్ స్వదేశంలోనే

>> వస్తుందని అమెరికా (యుఎస్ఎ) విదేశాంగశాఖ శనివారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారులు వారి స్వదేశాల్లో వీసా అపాయింట్‌మెంట్లను షెడ్యూల్ చేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం భారత్‌లో హైదరాబాద్, ముంబయిల్లోని అమెరికా కాన్సులేట్స్‌లో బి 1, బి 2 వీసాల ఇంటర్వ్యూలకు సుమారు మూడున్నర నెలల సమయం పడుతోంది. ఢిల్లీలో అయితే నాలుగు నెలలు, కోల్‌కతాలో ఐదు నెలలు, చెన్నైలో 9 నెలల సమయం తీసుకొంటోంది. సాధారణంగా భారతీయులు ఈ వీసాల ఇంటర్వ్యూల కోసం జర్మనీ, సింగపూర్, బ్యాంకాక్‌కు వెళుతుంటారని ట్రావెల్ ఏజెన్సీలు చెబుతున్నాయి. రెండేళ్ల కిందట ఫ్రాంక్‌ఫర్ట్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం భారతీయుల కోసం ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు కూడా నిర్వహించే ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా హెచ్1బి వీసాదారులు తమ ఇంటర్వ్యూల కోసం బ్రెజిల్, థాయ్‌ల్యాండ్,రియోడీజెనీరో, చియాంగ్‌మాయి వంటి దూరప్రాంతాలకు కూడా వెళ్లారు. అమెరికాలో వీసాల జారీలో ఇబ్బందుల వల్ల చాలామంది భారతీయ విద్యార్థులు ఇతర దేశాలపై దృష్టిపెట్టారు. గత కొన్ని నెలలుగా అగ్రరాజ్యానికి వెళ్లే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతోందని గణంకాలు వెల్లడిస్తున్నాయి. అమెరికా వీసా అప్లై చేసుకున్న వారికి ఆగస్టు 1, 2025 నుంచి ఇతరుల ద్వారా పాస్‌పోర్ట్‌ను తీసుకునే పద్ధతి రద్దు చేసింది. ఇకపై ఎవరు పాస్‌పోర్ట్‌ను వారే స్వయంగా తీసుకోవాలి, లేదా హోమ్ డెలివరీ కోసం వారు దరఖాస్తు చేసుకోవాలి. అంతే కానీ ఇంకెవరి చేతికీ మీ వీసా ఇవ్వడం కుదరదని ఇటీవలే స్పష్టంచేసింది. దీనికితోడు ఇపుడు హెచ్1బి వీసాపై వచ్చే అభ్యర్థులు అమెరికాలో సైడ్ ఇన్‌కమ్ ఉంటే వారికి వెంటనే వీసా రద్దుచేసే ఆంక్షలు కూడా అమలుకు తెస్తోంది. అందువల్ల అక్కడి రిక్రూట్‌మెంట్ సంస్థల నిపుణులు చిన్న పాటి రాబడి ఉన్న ఉద్యోగాలుకూడా చేయవద్దని హెచ్చరికలుచేస్తున్నారు. హెచ్1బీ వీసాలతో వచ్చే వారు చదువుకుంటూ అనధికారికంగా పనిచేస్తూ ఉపాధిని పొందుతుండేవారు. ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడితే వారి మొత్తం హిస్టరీని ట్రాక్‌చేసే అధికారులు ఈ పార్ట్‌టైమ్ ఉద్యోగాల సమాచారం కూడా రాబడుతున్నారు. వీటి ఆధారంగానే ఒకటిరెండుసార్లు హెచ్చరించి అయినా మారకపోతే వారి వీసాను రద్దుచేసి వారి స్వదేశాలకు పంపించేయాలన్నది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెస్తున్న కొత్త నిబంధన అని చెప్పుకోవచ్చు.

# రాబడి పెంచే పూడికతీత

>> ఆయన అధికారులను ఆదేశించారు.వచ్చే డిసెంబర్ నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న దరిమిలా రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయల్సిన ప్రాజెక్టులలో సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.అందులో భాగంగా ఈ నెల 23న ఢిల్లీలో కేంద్ర జలవనరుల సంఘం సమావేశానికి హాజరై ఆ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులతో పాటు టెక్నికల్ అడ్వైజరీ కమిటీ నుండి అనుమతి తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. అదే విధంగా ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వంతో చర్చించి అనుమతులు తీసుకోవాలని సూచించారు.సీతారాం సాగర్,మోడికుంట వాగు, చనాకా/కొరాట డిస్ట్రిబ్యూటరీ సిస్టంతో పాటు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుల నిర్మాణాలకు కావాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వంనుండి విడుదల చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రానికి పంపాలన్నారు.కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్ విషయమై సుప్రీంకోర్టులో ఈ నెల 23,25న వాదనలు ఉన్నందున అంతకు ముందే సుప్రీంకోర్టు న్యాయవాది సిఎస్ వైద్యనాథ్‌తో చర్చలు జరగనున్నాయన్నారు. జాతీయ డ్యామ్‌ల పరిరక్షణ సంస్థ చేసిన సూచనలకు అనుగుణంగా మెడిగడ్డ,అన్నారం,సుందిళ్ళ బ్యారేజ్‌లను పునరుద్ధరణ ఉంటుందన్నారు.ఎన్‌డిఎస్ఎ సూచనలకు అనుగుణంగా పనులు ముందుకు సాగుతాయని ఆయన స్పష్టం చేశారు. అన్నింటికీ మించి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కొడంగల్ నారాయణపేట ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.అదే విధంగా డిండి,ఎస్.ఎల్.బి.సి, పెండ్లి పాకల, నక్కలగండి ప్రాజెక్టుల భూసేకరణను వేగవంతం చేయాలన్నారు.

# 21నుంచి విద్యార్థులకు దసరా సెలవులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు8:** తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థుల కోసం రాష్ట్ర విద్యా శాఖ దసరా పండగ సెలవులను అధికారికంగా ప్రకటించింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు వేర్వేరు తేదీల్లో సెలవులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఈ నెల 21వ తేదీ నుంచి దసరా సెలవులు ప్రారంభమవుతాయి. ఈ సెలవులు అక్టోబర్ 3వ తేదీ వరకు కొనసాగుతాయి. విద్యార్థులకు దాదాపు 13 రోజుల పాటు పండగ సెలవులు లభించనున్నాయి. జూనియర్ కళాశాలలకు ఈ నెల 28వ తేదీ నుంచి సెలవులు ఇవ్వనున్నట్లు విద్యా శాఖ తెలిపింది. ఈ సెలవులు అక్టోబర్ 5వతేదీతోముగుస్తాయి. అక్టోబర్ 6వతేదీ నుంచి కళాశాలలు తిరిగి ప్రారంభమవుతాయని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ముంబాయిలో ఈగల్ పోలీసుల
# స్పెషల్ ఆపరేషన్
## 24 మంది హవాలా వ్యాపారుల అరెస్ట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ఈగల్ పోలీసులు ముంబాయిలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో 24 మంది హవాలా వ్యాపారులు పట్టుబడ్డారు. నైజీరియాకు చెందిన మాక్స్‌వెల్ అనే డ్రగ్స్ స్మగ్లర్‌ను ఈగల్ పోలీసులు ఇటీవలే అరెస్ట్ చేశారు. అతను ఇచ్చిన సమాచారం ఆధారంగా నెల రోజులకు పైగా ముంబాయిలో మకాం వేసిన ఈగల్ టీమ్ హవాలా వ్యాపారులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి పెద్ద మొత్తంలో డ్రగ్స్‌తో పాటు హవాలా డబ్బును స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వివరాలను ఈగల్ పోలీసులు ఒకటి, రెండు రోజుల్లో వెల్లడించే అవకాశం ఉంది.

# గోదావరి జలాభిషేకం

>>యని చెప్పారు. వేసవి వచ్చిందంటే సచివాలయం ఎదుట నిరసనలు ఉండేవని గుర్తు చేసుకున్నారు. పిజెఆర్ పోరాటంతోనే హైదరాబాద్‌కు మంజీరా జలాలు వచ్చాయన్నారు. హైదరాబాద్‌కు దాహార్తి తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనన్నారు. 1908లో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నిర్మించి నిజాం ప్రభుత్వం హైదరాబాద్ ప్రజలను వరదల నుంచి కాపాడిందన్నారు. వందేళ్లకు పైగా హైదరాబాద్ నగరానికి తాగు నీరు అందుతున్నాయంటే ఆనాటి నిజాం సర్కార్ దూరదృష్టినే కారణమన్నారు. కోటీపైగా జనాభా ఉన్న హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో కృషి చేశాయన్నారు. 1965లో మంజీరా నది నుంచి నగరానికి తాగు నీరు అందించింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. 2002లో కృష్ణా నదీ జలాలను మూడు దశల్లో నగరానికి తరలించి ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. నల్గొండ ప్రజల కోరిక మేరకే మూసీ ప్రక్షాళన చేస్తున్నామని వివరించారు. మూసీ ప్రక్షాళనపై ఎవరు అడ్డం పడ్డా ముందుకెళ్తున్నామన్నారు. మూసీ కాలుష్యం నుంచి నల్గొండ ప్రజలకు విముక్తి కల్పిస్తామని చెప్పారు. మూసీలో హైదరాబాద్ డ్రైనేజీ కలవకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవంతో హైదరాబాద్‌కు తాగునీరు అందుతుందన్నారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కొందరు తాటిచెట్టులా పెరిగినా బుద్ధి మాత్రం పెరగలేదంటూ ప్రతిపక్ష నేతకు చురకలంటించారు. మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలు తీసుకు రావట్లేదన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచే హైదరాబాద్‌కు గోదావరి జలాలను తరలిస్తున్నామని వివరించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కట్టింది కాంగ్రెస్ పార్టీనేనని గుర్తు చేశారు. ఆ సంగతి మరిచిపోయి కొందరు మల్లన్నసాగర్ అని మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. 20 టిఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్‌కు తరలించబోతున్నాం, ఇందులో 16 టిఎంసీలను హైదరాబాద్ తాగు నీటి కోసం వినియోగించబోతున్నాం, చెరువులను నింపుకుంటూ 4 టిఎంసీలను మూసీకితరలించి మూసీని ప్రక్షాళన చేస్తామన్నారు. చేవెళ్లలో వైఎస్ ప్రారంభించిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాసుల కక్కుర్తితో తొలగించింది మీరు కాదా? చేవెళ్ల,తాండూరు పరిగికి సాగునీరు అందకపోవడానికి కారణం మీరు కాదా? అని ప్రశ్నించారు. త్వరలో మహారాష్ట్ర వెళ్లి అక్కడి సీఎంతో మాట్లాడతానన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణంపై వారితోచర్చలు జరుపుతామని తెలిపారు. తుమ్మిడి హట్టి దగ్గర ప్రాణహిత చేవెళ్ల కట్టి ఆదిలాబాద్,రంగారెడ్డి జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. పదేళ్లలో మూసీ ప్రక్షాళనపై కేసీఆర్ ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. మూసీ నది ప్రక్షాళన హైదరాబాదులో ఎందుకు చేసుకోకూడదంటూ ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మోడీ, యోగి ఆదిత్యనాథ్, రేఖాగుప్తా తమతమ రాష్ట్రాల్లోని నదులను ప్రక్షాళన చేసుకోవచ్చా? అంటూ వ్యంగ్యంగా బీజేపీ నేతలను ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనతో కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందనే వారి భయమన్నారు. మూడు నెలల్లో ప్రపంచ నగరాల్లో హైదరాబాద్‌ను మేటిగా తీర్చిదిద్దుతామని చెప్పారు.కాంగ్రెస్ సీఎంల ప్రణాళికల వల్లే హైదరాబాద్ ఈ స్థాయికి చేరుకుందని వివరించారు. కడుపులో విషం పెట్టుకుని ప్రాజెక్టులు ఆపకండంటూ ప్రతిపక్షాలకు ఆయన సూచించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తమ ప్రభుత్వం తిప్పికొడుతుందన్నారు. కలిసి రండి.. హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేసుకుందామంటూ పిలుపునిచ్చారు. తెలంగాణ రైసింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9న తెలంగాణ సమాజానికి అంకితం ఇవ్వబోతున్నా మన్నారు. మూసీ పునరుజ్జీవ పథకానికి శ్రీకారంలో భాగంగా సోమవారం గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ చెరువులను మంచినీటితో నింపేలా ప్రణాళికలు రూపొందించారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ఫేజ్2 అండ్ 3 పథకాలకు ప్రణాళికలు సిద్ధం చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ ప్రాజెక్టును ప్రభుత్వం చేపడుతుంది. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకటస్వామి,శాసనమండలి విప్ పట్నం మహేందర్‌రెడ్డి,సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# మారిన రోడ్డు ప్రమాదవేళలు

>>చేయగా కొత్త విషయాలు వెలుగు చూశాయి. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి ఏడు గం టల వరకు ఆఫీసుల్లో విధులు ముగించుకుని ఇంటికి చేరేవారి సంఖ్య ఎక్కువగా వుండడం ఒక కారణం. ఇదే స మయంలో ఇళ్లకు చేరేందుకు ఆత ృ తగా వెళ్లేవారు ఎక్కువగా వుండడం మరో కారణం. కొన్నిసార్లు ఉ ద్యోగులు ఇళ్లకు చేరేసరికి రాత్రి ఎనిమిది నుంచి తొమ్మిది గంటలు పడుతుం ది. కొందరు ఉద్యోగులు కార్యాలయాల నుంచి అలసటతో సొంత పనుల మీదవెళ్లి ఆలస్యంగా ఇళ్లకు వెళుతుండడం, ఇంకొందరు వేరే ప్రాంతాలకు వెళుతుండడం జరుగుతుంటుంది. అలసట కారణంగా ఈ సమయంలో డ్రైవిం గ్ చేయడం వల్ల దాని ప్రభావం శరీరంపై పడుతోందని. సరిగ్గా ఈ కారణాల వల్లే రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువగా వుంటోందని కేంద్ర రహదారి, రవాణా శాఖ పరిశీలనలో తేలింది. 2019తో గణాంకాలతో పోలి స్తే 2023 నాటికి మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల మధ్య జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా వున్నాయి.కాగా మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల మధ్య రోడ్డు ప్రమాదాలు జరిగేం దుకు అనేక కారణాలున్నట్లు రహ దారి భద్రతా నిపుణులు చెబుతున్నారు. ఇందులో మొదటిది అలసటతో డ్రైవింగ్ చేయడం వల్ల వాహనాల లైటింగ్‌పై వాహన దారులు దృష్టి సారిం చలేక పోవడం.ఇదే స మయంలో ఎదురెదురుగా వస్తున్న వాహనాల లైటింగ్ మరో వాహనం డ్రైవర్ కళ్లలో పడడం. సరిగ్గా ఈ సమయంలో డివైడర్ లేదా మరేదైనా వాహనం వుంటే దానిని ఢీకొడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు.

**దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు జరిగిన వేళల వివరాలు**

| సమయం | 2019 | ప్రమాదాల శాతం | 2023 | ప్రమాదాల శాతం |
|---|---|---|---|---|
| ఉ. 6 గంటల 9 గంటల వరకు | 50,119 | 11.0 | 48,872 | 10.1 |
| ఉ. 9 గంటల 12 గంటల వరకు | 68,267 | 14.9 | 67,580 | 14.0 |
| మ. 12 గంటల 3 గంటల వరకు | 68,361 | 15.0 | 71,697 | 14.9 |
| సా. 6 గంటల రాత్రి 9 గం.వరకు | 86,503 | 18.9 | 99,945 | 20.8 |
| రాత్రి 9 గం.నుంచి రాత్రి 12 గం.వరకు | 50,016 | 10.9 | 55,157 | 11.5 |
| అర్థరాత్రి 12 గం. నుంచి తెల్లవారుజామున 3 గం. వరకు | 24,827 | 5.4 | 24,794 | 5.1 |
| తెల్లవారు 3 గంటల నుంచి ఆరు గం. వరకు | 26,527 | 5.8 | 22,794 | 4.7 |
| తెలియని వేళలు | 3,404 | 0.7 | 5,761 | 1.2 |
| మొత్తం ప్రమాదాలు | 4,56,959 | 100 | 4,80,583 | 100 |

## వారం - వర్జ్యం

09-09-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
విదియ సా.6.28
ఉత్తరభాద్ర సా.6.06
వర్జ్యం : తె.5.06-5.32
దు.ఉ.8.24-9.13, 2)రా.11.12-12.01
శుభసమయం:ఉ.11.00-11.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** కాలానుగుణంగా ప్రవర్తించడమే విజయానికి మార్గమని గుర్తించండి.

**వృషభం:** వ్యవహారాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్య విషయంలో మెలుకువ పాటించండి.

**మిథునం:** కోపతాపాలకు దూరంగా ఉండండి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కర్కాటకం :** కొన్ని అవకాశాలు లభిస్తాయి. పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** దూరపు బంధువుల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.

**కన్య :** కుటుంబ సమస్యలు కొంత వరకు తీరుతాయి. నూతన పెట్టుబడులకు అనుకూలం

**తుల :** బంధువులతో వ్యక్తిగత విషయాలపై సంప్రదిస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:** ఓర్పునేర్పుతో ముందుకు సాగుతారు. గృహ నిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**ధనుస్సు:** అధికార హోదా కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** సంఘంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా వుంటుంది. నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మీనం :** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. స్థిరాస్తి వివాదాల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎరువులపై మళ్లీ ఆంక్షలు!

>> జర్స్, ప్రదీప్ ఫర్టిలైజర్స్ కంపెనీలు అధికంగా వ్యాపారం చేస్తున్నాయి. కానీ, ఆర్థికంగా ఇవి వారికి లాభదాయకం కాదని అంటున్నారు. దీంతో భారత్ ఇప్పుడు పశ్చిమాసియా, ఐరోపాలోని ఉత్పత్తి దారుల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. సుమారు నాలుగైదేళ్లుగా భారత్‌కు ప్రత్యేక ఎరువుల సరఫరాలను చైనా నియంత్రిస్తోంది. 2023లో భారత్‌కు రావాల్సిన ఎరువులను కూడా చైనాకు చెందిన రెండు పెద్ద సంస్థలు నిలిపివేశాయి. ఇటీవల జూన్‌లో నిబంధనలు కొంత సడలించినా, తిరిగి ఆంక్షలు విధించనుంది. దీంతో ఈ సీజన్‌లో ధరల పెరుగుదల తప్ప రైతులపై నేరుగా ప్రభావం ఎంత వరకూ ఉంటుందనేది చర్చనీయాంశమైంది. 95 శాతం స్పెషాలిటీ ఎరువుల కోసం చైనాపైనే భారత్ ఆధారపడి ఉంది. అలాగే 80 శాతం స్పెషాలిటీ ఎరువులను ప్రత్యక్షంగాను, మరో 15 శాతాన్ని పరోక్షంగా చైనా నుంచే భారత్ దిగుమతి చేసుకుంటోంది. ఐదు శాతం ఎన్‌పికె ఫార్ములేషన్లు మినహా, మిగిలిన 95 శాతం స్పెషాలిటీ ఎరువుల కోసం చైనాపైనే భారత్ ఆధారపడుతుంది. ఇటీవల వాటి ఎగుమతిపై చైనా ఆంక్షలు విధించడంతో వాటి ధరలు 40శాతం పెరిగాయి. సరఫరా కొరత ఏర్పడింది. ఆ తర్వాత ఒకనెల ఆంక్షలకు విరామం ప్రకటించడంతో భారత కంపెనీలు సీజన్ అవసరాల కోసం వాటిని సేకరించాయి. సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే వాణిజ్య పంటలు, ద్రాక్ష, అరటి వంటి ఉద్యాన పంటల్లో బిందు సేద్యం కోసం రైతులు వీటిని ఉపయోగిస్తారు. స్వదేశీ సరఫరా మధ్య సీజన్‌లో అందుబాటులోకి రానుందని, అయినా ధరల పెరుగుదల తప్పదని తెలుస్తోంది.తనిఖీలు, సరకు రవాణా ఆలస్యం రూపంలో చైనా ఆంక్షలు ముఖ్యంగా మొక్కలు, చెట్లకు భూవాతావరణ పరిస్థితుల ఆధారంగా కొన్నిరకాల పోషకాలను అందించి ఫలసాయం సాధించేందుకు తయారుచేసిన వాటిని ప్రత్యేకమైన ఎరువులు అని పిలుస్తుంటారు. వీటిల్లో పలు రకాలు ఉండగా, వీటిని పెద్దఎత్తున తయారుచేసుకొనే సామర్థ్యం భారత్‌కు లేదు. చిన్న మొత్తాల్లో స్థానికంగా తయారుచేస్తుంటారు. వాస్తవానికి ఈ రకం ఎరువులను ఎగుమతి చేయాలంటే ఆ ఫ్యాక్టరీ షిప్‌మెంట్లను చైనా అధికారులు తనిఖీలు చేయాలి. ఈ క్రమంలోనే భారత్‌కు పంపే షిప్‌మెంట్స్‌ను వారు తనిఖీ చేయకుండా నిరక్ష ్యం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, స్పష్టమైన నిషేధం ఏదీ విధించకుండానే ఎగుమతులను అడ్డుకొనేందుకు చైనా ఈ ఎత్తుగడ వేసినట్లు సమాచారం.

### ఎర్రకోటలో కలశం చోరీ కేసు..

## నిందితుడి పట్టివేత

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట వద్ద జైన ఉత్సవాల సందర్భంగా చోరీకి గురైన కోటి 50 లక్షల రూపాయ ల బంగారు కలశం ఇతర వస్తువుల అపహరణపై మిస్టరీ వీడింది. ఈ చోరీకి పాల్పడిన నిందితుడిని యుపిలో పోలీసులు అరెస్టు చేశారు. ఆగస్టు నెల 28 నుంచి ఎర్రకోట ప్రాంగణంలో దశలక్షణ మహాపర్వ కార్యక్రమం కొన సాగు తుండగా సెప్టెంబరు మూడవ తేదీన ఈ చోరీ జరిగింది. జైనమత పరమైన ఉత్సవాల కార్యక్రమం సందర్భంగా బంగారు కలశంతో పాటు ఇతర వస్తు వులు చోరీకి గురైన ఘటన ఢిల్లీలో సంచలనం రేపింది. దీనిపై ఫిర్యాదు అందిన వెంటనే రంగంలో దిగిన ఢిల్లీ పోలీసులు సిసి టివిల ఆధారంగా నేరగాడిని యుపిలోని హాపూర్‌లో ఆదివారం రాత్రి అరెస్టు చేశారు. నింది తుడిని భూషణవర్మగా గుర్తించారు. ఇతను భక్తుడి వేషంలో ఈ కార్యక్ర మానికి వచ్చి చోరీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. భక్తుల రద్దీ ని ఆస రాగా చేసుకుని ఇతను ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది. సుమారు 700 గ్రాముల బంగారు కలశంతో పాటు వజ్రా లు, కెంపులు పచ్చలతో పొదిగిన 115 గ్రాముల మరో చిన్న బంగారు కలశాన్ని ఇతను దొంగిలించాడు. కాగా నిందితుడిపై యుపి సహా ఢిల్లీలో ఇంతకు ముందు అనేక కేసులుండగా తాజా ఘటనకు సంబంధించిన వస్తువు లను పోలీసులు జప్తు చేశారు.

## నేడు సికిందరాబాద్ నుంచి రైలు సర్వీసులు పునఃప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** సిక్రింద్రాబాద్ స్టేషన్‌లో రైల్వే సేవలు మళ్లీ యథావిధిగా అందుబాటులోకి వచ్చాయి. రైల్వే స్టేషన్‌లో పునరాభివృద్ధి పనుల కారణంగా దారి మళ్లింపు, టెర్మినల్ మార్పులన్ని రైళ్లన్ని ఇకపై వాటి పాత మార్గాల్లోనే కార్యకలాపాలు కొనసాగిస్తాయని రైల్వే శాఖ వెల్లడించింది. అలాగే కాచిగూడలో తాత్కాలికంగా ఆగుతున్న విజయవాడ నుంచి కాచిగూడ, విజయవాడ శాతవాహన ఎక్స్‌ప్రెస్ (రైలు నెం. 12713/ 12 714) సికిందరాబాద్ నుండి బయలుదేరనున్నట్లు వివరించారు. కొన్ని ట్రైన్స్ ఇప్పటికే ప్రారంభం కాగా మరికొన్ని ట్రైన్స్ సెప్టెంబరు 9 నుంచి అందు బాటులోకి వస్తాయని పేర్కొంది. సికింద్రాబాద్ నుంచి ఇప్పటికే సేవలను ప్రారంభించిన ముంబ నుంచి విశాఖపట్నం డైలీ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 18519/18520), విశాఖపట్నం నుంచి లింగంపల్లి, విశాఖపట్నం డైలీ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 12805/12806), చర్లపల్లి నుంచి మోలా అలీ సికింద్రాబాద్ మీదుగా తిరిగి వెళ్ళే రైళ్లలో కాజీపేట నుంచి హడప్సర్ వెళ్లే కాజీపేట ట్రైవీక్లీ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 17014/17013), కాకినాడ నుంచి పోర్ట్‌సాయినగర్ వెళ్లే షిర్డీకాకినాడ పోర్ట్ ట్రైవీక్లీ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 17206/17205)సెప్టెంబరు 9 నుంచి సికిందరాబాద్ స్టేషన్ నుంచి రాక పోకలు సాగించనున్నాయి. మచిలీపట్నం నుంచి సాయినగర్‌కు వెళ్లే షిర్డీ మచిలీపట్నం వీక్లీ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 17208/17207), సెప్టెంబరు 12 నుంచి వాస్కోడ నుంచి గామాజా వెళ్లే వాస్కోడగామా వీక్లీఎక్స్ ప్రెస్ (రైలునం. 17321/17322) రాకపోకలు సాగిస్తాయని అధికారులు వెల్లడించారు.

## భద్రాచలం-డోర్నకల్‌లో డబుల్ రైల్వేలైన్

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఏళ్లనాటి రైల్వేలైన్ డబులింగ్ కల నెరవెరనుంది. భద్రాచలం రోడ్డు డోర్నకల్ జంక్షన్ మధ్య డబుల్‌లైన్ నిర్మా ణంపై కొత్త ఆశలు చిగురించాయి. రైల్వే డబుల్‌లైన్ కోసం భూసే కరణకు భారత ప్రభుత్వం నూతన గెజిట్‌ను విడుదల చేసింది.ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని ఆరుగ్రామాల పరిధిలో 355మంది రైతులనుంచి 32.03 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించనుంది. ఈ ప్రాంతంలో రెండవ రైల్వే లైన్ విస్తరణ కోసం రైల్వేశాఖ రూ.770.12 కోట్లు ఖర్చు చేయ బోతుంది. అదే విధంగా 2023-24 బడ్జెట్‌లో రూ.100కోట్ల నిధులు కేటాయిం చింది.ఈ రైల్వే లైన్ డబ్లింగ్ ప్రక్రియ పూర్తయితే భద్రాచలం రోడ్డు డోర్నకల్ మధ్య 54.43 కిలోమీటర్ల పరిధిలోని ఆరుస్టేషన్‌లకు సింగిల్‌లైన్ కష్టాలు తప్పనున్నాయి. ఇక భద్రాచలం క్షేత్రానికి ప్రయాణం వేగవంత మవుతుంది. పర్యాటకపరంగా, ఆధ్యాత్మికంగా, ఆర్థికంగా అభివృది దిశగా పరుగులు పెట్టబోతుంది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ వైఖరి ఆత్మహత్యాసదృశం

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకమయిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) తటస్థ వైఖరి తీసుకోవడం ఆత్మహత్యసదృశ్యమని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ మండి పడ్డారు. ఇలాంటి నిర్ణయంతో తెలంగాణ బిడ్డకు ద్రోహం చేయడమేనన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వకపోవడం తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనన్నారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న దేశ ఉపరాష్ట్రపతి ఎన్నికలో బిఆర్ఎస్ తటస్థ వైఖరి తీసుకోవడం అత్యంత విచారకరమన్నారు. ఈ నిర్ణయం తెలంగాణ ప్రజలను మోసం చేయడమే అవుతుందని విమర్శించారు. తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సహకరించిన వ్యక్తి అని, అనేక చారిత్రాత్మక తీర్పులు ఇచ్చిన న్యాయకోవిదుడని, అలాంటి వ్యక్తి ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేస్తుంటే .. బిఆర్ఎస్ తటస్థంగా ఉండడమంటే బిఆర్ఎస్ ఆత్మహత్యాసదృశ్యమే అవుతుందని విమర్శించారు. ఏ తెలంగాణ పేరు చెప్పి, ప్రజల సెంటిమెంట్ ఉపయోగించుకొని కెసిఆర్ రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యారో.. అలాంటి తెలంగాణ బిడ్డకు ఓటు వేయకుండా గైర్హాజరవడమంటే తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని ధ్వంసం చేయడమే అవుతుందని నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేడు మంత్రులతో ముఖాముఖికి జూపల్లి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మంత్రులతో ముఖాముఖి కార్యక్రమానికి హాజరుకావడానికి మంగళవారం ఉదయం 11 గంటలకు ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు గాంధీభవన్‌కు వస్తున్నారు. బుధ వారం ఉదయం 11 గంటలకు జరుగాల్సిన ఈ కార్యక్రమంను మంగళవారం జరుపుతున్నామని గాంధీభవన్ నుంచి ప్రకటన వెలువడింది. ప్రజలు ఎవరైనా సమస్యలు ఉంటే వచ్చి మంత్రికి వివరించుకోవచ్చని గాంధీభవన్ నుంచి వెలువడిన ప్రకటనలో పేర్కొన్నారు.

## యూరియా పంపిణీలో పటిష్ట చర్యలు

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యూరియా పంపిణీలో ఎటువంటి సమస్యలు, ఘర్షణలకు తావులేకుండా పగడ్బందీ చర్యలు చేపట్టినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో క్యూ లైన్స్‌లో తోపులాటలు లేకుండా అదనంగా రైతు వేదికల వద్ద కూడా యూరియా పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. గత కొద్ది రోజులుగా యూరియా పంపిణీలో తలెత్తిన సమస్యలు పునరావృతం కాకుండా రైతు వేదికల వద్ద కూడా యూరియా పంపిణీ చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 500 రైతు వేదికల వద్ద యూరియా అమ్మకాలు జరిపేందుకు వీలుగా రెండు రోజుల వ్యవధిలో 500 ఇపిఓఎస్ మిషన్లు తెప్పించి, సిబ్బందికి శిక్షణ ఇప్పించి యూరియా అమ్మకాలు చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు ముందుగానే టోకెన్లు జారీ చేసి క్యూ లైన్లు లేకుండా తోపులాటలు లేకుండా యూరియా పంపిణీ సజావుగా జరుపుతున్నట్లు చెప్పారు. యూరియా పంపిణీ పై వ్యవసాయ శాఖ కార్యాలయంలో డైరెక్టర్ గోపి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలి పారు. డిమాండ్‌కు తగ్గట్లుగా తెలంగాణ లోనే కాకుండా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో యూరియా సరఫరాలో కొరతతో రైతులు ఇబ్బందులు పడు తున్నారని వివరించారు. గత నెలలో అదనంగా 40వేల టన్నుల యూ రి యా తెచ్చుకున్నామని, ఇకమీదట ప్రతిరోజు 10వేల టన్నులు వివిధ కంపె నీలు సరఫరా చేస్తుండటంతో పంపిణీ మెరుగు పడిందన్నారు. అయితే కొన్ని పార్టీలు రాజకీయ స్వార్థంతో యూరియా పంపిణీ కేంద్రాల వద్ద కావాలని ఆందోళనలు చేసి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే దిగజారుడు రాజకీయం చేస్తున్నారని, వారి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# సిపిగెట్‌లో 93.83 శాతం అర్హత.. రేపటి నుంచి కౌన్సెలింగ్

### 15 వరకు రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్
### 18 నుంచి 20 వరకు వెబ్‌ఆప్షన్లు
### 24న సీట్ల కేటాయింపు.. 27లోపుగా కాలేజీల్లో చేరాలి
### ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 9 యూనివర్సిటీల్లో పిజి కోర్సు లైన ఎంఎ, ఎంకాం, ఎంఎస్సీ సీట్ల భర్తీకి ప్రవేశానికి గత నెలలో నిర్వహించిన కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్(సిపిగెట్) పరీక్షల్లో 93.83 శాతం మంది అర్హత సాధించారు. అర్హత సాధించిన వారికి రేపటి(బుధవారం) నుంచి కౌన్సెలింగ్‌ను నిర్వ హించనున్నారు. సిపిగెట్-2025 ఫలితాలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో సోమవారం విడుదల చేశారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫె సర్ వి బాలకిష్టారెడ్డి, వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ ఐ పురుషోత్తం, ఎస్‌కె మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, ఉస్మానియా యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ ఎం కుమార్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ సూర్య ధనుంజయ, సిపిగెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి పాల్గొన్నారు. సిపిగెట్‌కి 44 సబ్జెక్టులకు 62,806 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 54,692 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన వారిలో 51,317 మంది అర్హత సాధించారు. పరీక్షలకు హాజరైన వారిలో 93.83 శాతం అర్హత సాధించారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మా గాంధీ, శాతవాహన, వీరనారి చాకలి ఐలమ్మ మహిళ వర్సిటీ, జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాల క్యాంపస్, కాన్స్టిట్యూయెంట్, అనుబంధ కళాశాలలు సిపి కోర్సు లైన ఎంఎ, ఎంఎస్సీ, ఎంకామ్, ఎంఎల్ఐబి, ఎంఈడి, ఎంపిఈడి, కోర్సులు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాల కోసం కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ (సిపిగెట్)-2025ను ఉస్మానియా యూనివర్సిటీ కంప్యూ టర్ బేస్డ్ పరీక్ష(సిబిడి) పద్ధతిలో ఆగస్టు 4 నుండి 11 వరకు పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన కౌన్సెలింగ్‌ను రేపటి(బుధవారం) నుంచి ప్రారం భించనున్నట్టు అధికారులు ప్రకటించారు. ఈ నెల 10 నుంచి 15 వరకు రిజిస్ట్రే షన్‌తోపాటు ఆన్‌లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఈ నెల 18న సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన వారి వివరాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నారు. వారు ఈ నెల 18 నుంచి 20 వరకు వెబ్ ఆప్షన్లను ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నెల 20న అభ్యర్థులకు వెబ్ ఆప్షన్లకు ఎడిటింగ్ సౌకర్యం కల్పించారు.

ఈ నెల 24న మొదటి విడత సీట్ల కేటాయింపును ప్రకటిస్తారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 27లోగా ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ ఈ నెల 29 నుంచి ప్రారంభించ నున్నట్టు అధికారులు తెలిపారు.

## ముగిసిన గ్రహణం.. తెరుచుకున్న ఆలయాలు

### ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** సంపూర్ణ చంద్ర గ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం నుంచి దేశ వ్యాప్తంగా మూతపడ్డ ఆలయాలు సోమవారం తెల్లవారు జామున సంప్రోక్షణ, పూజాధికాల తరువాత తిరిగి తెరుకున్నాయి. చంద్ర గ్రహణం భారత్‌లోని అన్ని నగరాలలో స్పష్టంగా క నిపించడం తెలిసిందే. ఖగోళ శాస్త్రవేత్తలతో పాటు ఔత్సాహికులు, విద్యార్థులు బైనాక్యూలర్, టెలిస్కోప్ సహాయంతో ఆదివారం రాత్రి నుంచి గ్రహ ణం ముగిసిన సోమవారం తెల్లవారుజామున ఒంటిగంటన్నర వరకు వీక్షించారు. నగరంలోని బిర్లా మందిర్ సహా అనేక చోట్ల యువకులు, ఔత్సా హికులు గ్రహణాన్ని వీక్షించడం కనిపించింది. కొన్నిచోట్ల శాస్త్రవేత్తలు చంద్ర గ్రహణం పూర్వపరాల గురించి, ఇది ఎందుకు సంభవిస్తుందనే దాని గురించి విద్యార్థులకు వివరించారు. దేశ వ్యాప్తంగా చంద్ర గ్రహణ వీక్షకుల సంఖ్య కోట్లలో వుండడం గమనార్హం. చంద్ర గ్రహణం సమయంలో కొన్ని చోట్ల మినహా చాలాచోట్ల ఆకాశం నిర్మలంగా వుండడం, గ్రహణ దృశ్యాలు స్పష్టంగా కనిపించ డంతో వీక్షకుల సంఖ్య పెరిగిందని శాస్త్రజ్ఞులు తెలిపారు.

ఈ యేడాది చివరి గ్రహణం కావడం, ఇలాంటి గ్రహణం 2047లోనే ఏర్పడనుండడంతో వీక్షకుల సంఖ్య పెరిగేందుకు కారణమని శాస్త్రజ్ఞులు తెలిపారు. కాగా గ్రహణం కారణంగా దేశ వ్యాప్తంగా అన్ని దేవాలయాలు ఆదివారం మధ్యాహ్నం ప్రత్యేక పూజల తరువాత మూత పడడం విదితమే. సోమవారం తెల్లలవారుజామున మూడున్నర గంటల నుంచి నాలుగు గంటల మధ్యన అన్ని ఆలయాలలో ప్రత్యేకంగా పూజలు చేసి, సంప్రోక్షణ ని ర్వహించి ఆలయాలను తిరిగి తెరిచి భక్తులకు దర్శనం కల్పించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతి సహా బెజవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయం, వై జాగ్‌లోని సింహాచలం, తెలంగాణలోని యాదాద్రి, భద్రాచలం, బాసర, వేములవాడ తదితర ఆలయా లలోనూ ఇదే తరహాలో సంప్రోక్షణ నిర్వహించి ఆలయాలను తెరిచి భక్తులకు దర్శనం కల్పించారు. కాగా చంద్రగ్రహణం వున్నప్పటికీ శ్రీకాళహస్తి, ఢిల్లీలోని కాళికా దేవాలయం తెరిచి వుంచి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ రెండు ఆల యాలు రాహు, కేతుల పూజలకు ప్రసిద్ధి కావడంతో గ్రహణాల ప్రభావం వీటిపై వుండదని ఆగమన పండితులు తెలిపారు. మరోవైపు సోమవారం ఉదయం నుంచి అన్ని ఆలయాలలో భక్తుల తాకిడి ఎక్కువగా కనిపించింది. నదులు, సముద్రాల వద్ద కూడా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

## జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటువేసి తెలుగు ఆత్మగౌరవం నిలుపుదాం

### మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిపిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్, తెలం గాణ ఎంపిలు పార్టీలకు అతీతంగా ఓటు తెలుగు ఆత్మగౌరవం నిలుపు కొందామని మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు మంగళవారం జరుగుతుండటంతో ఉండవల్లి అరుణ్‌కుమార్ ఒక విడియో ప్రకటన విడుదల చేసి ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలు కూటమిలో ఉన్నామని సుదర్శన్‌రెడ్డికి ఓటు వేయడానికి సంకోచించాల్సిన అవసరంలేదని అన్నారు. గతంలో యుపిఎ ప్రభుత్వం రాష్ట్రపతిగా ప్రతిభాపాటిల్‌ను ప్రకటించడంతో మరాఠా ఆత్మగౌరవం నిలపడం కోసం కాంగ్రెస్‌ను ఆనాడు తీవ్రంగా వ్యతిరేకించే శివసేన కూడా కలిసి వచ్చి ఓటు వేసిందని ఎన్‌డిఎలో ఉన్నా యుపిఎకు అనుకూలంగా ఓటు వేశారని చరిత్రను గుర్తుచేశారు. తెలుగుదేశం పుట్టుకనే తెలుగు ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీఅని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తుతం ఎన్‌డిఎ కూటమిలో ఉన్నా ఆయన బిజెపితో, మోడీతో గతంలో ఎవరు కూడా వ్యతిరేకించని రీతిలో వ్యతిరేకించారని ఇప్పుడు కూటమితో వ్యతిరేకించాల్సిన అవసరంలేకుండానే కేవలం తెలుగు ఆత్మగౌరవం కాపాడేందుకు ఆత్మప్రభోదంతో ఓటు వేసే స్వేచ్ఛ తన ఎంపిలకు ఇవ్వాలని కోరారు.ఈ ఎన్నికలలో విప్ జారీచేయాల్సి పనిలేదని సీక్రెట్‌గా ఓటింగ్ జరుగుతోందని అందువల్ల ఎవరు ఎటు ఓటు వేశారో తెలిసే అవకాశం కూడా లేదని ఆయన తెలిపారు. తెలుగుదేశం ఎంపిలు ఏలాంటి మెహమాటం లేకుండా ఓటు సుదర్శన్‌రెడ్డికి వేయవచ్చని ఆయన భరోసా ఇచ్చారు. చంద్రబాబు చాలా స్ట్రాంగ్‌గా డిఫరైనారు. ఈ దేశంలో చంద్రబాబును విమర్శిచినం స్ట్రాంగ్‌గా మోడీనిగాని ,బిజెపిని గాని విమర్శించిన నాయకుడు మరొకరులేరని ఆయన తెలిపారు. మసిదులను కూలగొట్టే పార్టీగా చంద్రబాబు బిజెపి అని ఆయన విమర్శించారు ఇక వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ కూట మిని వ్యతిరేకించి గత ఎన్నికల్లో పోటిచేశారు, ఆయనకూటిమి వ్యతి రేకంగా ఓటు వేయాలి కానీ ఎందుకో ఏమో కానీ ఆయన ఎన్‌డిఎ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేస్తామని ప్రకటించారని అన్నారు. భారత ప్రధాన మంత్రి మోడీతో మాజీ ఉపరాష్ట్రపతి జగదీష్‌ధన్ఖడ్ విభేదించి రాజీనామా చేయడంతో ఉప ఎన్నికల అనివార్యమైందని బిజెపి ఆర్ఎస్ఎస్ కు చెందిన రాధకృష్ణన్‌ను బరిలో నిలిపిందని అన్నారు.

## ప్రభుత్వంపై ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధమవుదాం

### పెన్షన్‌దారులకు నమ్మకద్రోహం చేసిన ముఖ్యమంత్రి రేవంత్
### పేదవర్గాల బిడ్డగా పెన్షన్ కోసం కొట్లాడుతున్నా : మందకృష్ణ మాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

**షాద్‌నగర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** దివ్యాంగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసి మాట నిలుపుకోవాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మందకృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడారు. వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 కు, వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ 2016 నుండి 4000 వరకు, కండరాల క్షీ నత రోగులకు, ఇతర తీవ్రమైన రోగులకు 15,000కి ఆంధ్రప్రదే శ్‌లో లాగా పెంచాలన్నారు. పెన్షన్ పెంచుతామని గద్దెనెక్కి 21 నెలలు గడుస్తున్న పెంచుతామన్న పెన్షన్, పెంచకుండా నమ్మకద్రో హం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెన్షన్ దారుల శక్తి ఏంటో చూపించేందుకు ప్రభుత్వంపై ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధం కావాలని, పోరాటం ద్వారానే పాలకుల మెడలు వంచి పెన్షన్ సాధిం చుకుం దామని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి బంగ్లాలో పుట్టాడు, కేసీఆర్ గడిలో పుట్టాడు వేల ఎకరాల భూస్వాముల కుటుంబాల్లో పుట్టారు కాబట్టి వాళ్లకు పేదల బాధలు పట్టవు, నేను పూరి గుడిసెలో పుట్టా ను, పేదల బాధలు నాకు తెలుసు కాబట్టే పెన్షన్ పెంచాలని పేదల కోసం రాష్ట్రం మొత్తం తిరు గుతున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ముఖ్య మంత్రి చంద్రబాబు చేయూత పెన్షన్ 4 వేలు, వికలాంగుల పెన్షన్ 6 వేలు ఇస్తుంటే, రేవంత్ రెడ్డి మాత్రం ఇస్తానన్న పెన్షన్ ఇవ్వకుండా నెలకు వచ్చే పెన్షన్ 2 వేల చొప్పున లెక్కేసిన నెలకు వెయ్యి కోట్లతో 21 నెలలుగా 21వేల కోట్ల రూపాయల డబ్బుల్ని వారికి ఖర్చు చేయకుండా దగా చేశారని అన్నారు. పెన్షన్‌పెంపు కోసం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు రోడెక్కి ఆందోళన కొనసాగి ద్దామని, సోమవారం అన్ని జిల్లా కలెక్టరేట్లను ముట్టడించామని, 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కార్యాలయాల ముందు మహాధర్నా, 20 హైదరాబాద్ విజయ వాడ జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తాం, 21 నుండి 26 వరకు గ్రామ పంచాయతీల ముందు నిరసన దీక్షలు, 27 తెలం గాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని రహదారులను దిగ్బం ధం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు పెంటనోల్ల నరసింహా మాదిగ, జిల్లా నాయకులు కర్రె మైస య్య, తిమ్మగల్ల జంగయ్య, ఎండీ అనిఫ్ మియా, శంకర్రావు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ, ఫరక్ నగర్ మండల అధ్యక్షులు జోగు నాగభూషణం మాదిగ, అనేగాళ్ల ఆనంద్ మాదిగ, చిర్ర శ్రీను మాదిగ, బాలరాజు మాదిగ, అశోక్ మాదిగ, శ్రీశైలం మాది గ, శ్రవణ్ మాదిగ, అలాగే నియోజకవర్గ పెన్షన్ దారులు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి అధికారంలోకి రాగానే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తాం

### తెలంగాణ విమోచన దినోత్సవాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి
### కరపత్రం, స్టిక్కర్లను విడుదల చేసిన రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాలను అధికారి కంగా నిర్వహించే ఫైలుపై సంతకం చేస్తుందని ఎమ్మెల్సీ, తెలంగాణ విమోచన దినోత్సవాల కమిటీ ఛైర్మన్ అంజిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబరు 17ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆధ్వ ర్యంలో కరపత్రం, స్టిక్కర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లా డుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాట చరిత్రను తెలియజేసే ప్రత్యేక రజకార్ సినిమా ప్రత్యేక స్క్రీనింగ్‌ను సెప్టెంబరు 11న నిర్వహించనున్నా మన్నారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్, ఇతర నాయకులు పాల్గొంటారని తెలి పారు. రాష్ట్రంలో సెప్టెంబరు 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా జరపాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిజిల్లాలో సమావేశాలు నిర్వహించ నున్నామన్నారు. సెప్టెం బరు 12 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించి ప్రజలలో చైతన్యం కల్పించనున్నట్లు, సెప్టెంబరు 13న రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 14, 15 తేదీల్లో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి అమరులైన యోధుల చరిత్ర స్థలాలను సందర్శించాలన్నారు. సెప్టెంబర్ 14, 16 తేదీల్లో రాష్ట్రస్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి రజకార్ల అకృత్యాల గురించి , పోరాట యోధుల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. సెప్టెంబర్ 17న కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెరేడ్ గ్రౌండ్స్‌లో అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాలను నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరు అవుతారని తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతి జిల్లాలో జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం విస్మరించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం 2022 నుంచి ప్రతి సంవత్సరం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహిస్తుందని, కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వేడుకలు ప్రారంభించిన తర్వాత అప్పట్లో బిఆర్ఎస్ పార్టీ జాతీయ సమైక్యత దినోత్సవంగా నిర్వహించగా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వ హిస్తుందన్నారు. సెప్టెంబరు 17 తెలంగాణ విమోచన దినోత్సవానికి సంబంధించి చరిత్రను భావితరాలకు తెలియజే యడమే బిజెపి ధ్యేయం అన్నారు.

## సైబర్ నేరగాళ్లకు టెలికాం శాఖ చెక్..

### రెండుకోట్ల ఫోన్ నకిలీ సిమ్‌కార్డుల బ్లాక్

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** దేశంలో అంతకంతకూ పెరిగిపోతున్న సైబర్‌నేరాలపై ఉక్కు పాదం మోపేక్రమంలో కేంద్రం మరో కీలక ముంద డుగు వేసింది. నకిలీ పత్రాలతో సిమ్‌కార్డులు పొంది, వీటి ద్వారా సైబర్ నేరాలకు పాల్ప డుతున్న నేరగాళ్లకు టెలికాం శాఖ చెక్ పెట్టింది. దేశ వ్యాప్తంగా ఈ తరహాలో వున్న రెండు కోట్ల సిమ్‌కార్డులను టెలికాం శాఖ తాజాగా బ్లాక్ చేసింది. సంచార్ సాథి పోర్టల్ ద్వారా సైబర్ నేరా లకు వాడుతున్న సిమ్‌కార్డులను గుర్తించిన టెలికాం శాఖ వీటిని బ్లాక్ చేసింది. సైబర్ నేరాల నివా రణకు నేషనల్ సైబర్‌క్రైం పోర్టల్‌తోపాటు తెలం గాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సహా పలు కేంద్ర, రాష్ట్ర పోలీసు విభాగాలు దేశ, విదేశాల్లో ఆపరే షన్లు చేస్తుండడం తెలిసిందే. ఈ క్రమంలో పదుల సంఖ్యలో సైబర్ నేరగాళ్లు అరెస్టవుతుండడం, కోట్లాది రూపాయల డబ్బులను నేరగాళ్ల నుంచి జప్తు చేస్తుండడం విదితమే. అయినప్పటికీ నకిలీ పత్రాలతో భారత్‌లో సిమ్‌కార్డులో కొంటున్న సైబర్ నేరగాళ్లు వీటిని విదేశాలకు ముఖ్యంగా కాం బోడియా, మియన్మార్, వియత్నాం దేశాల్లో సైబర్ నేరాలకు కేరాఫ్‌గా వున్న అడ్డాలలోని బడా నేర గాళ్లకు అందిస్తున్నారు. వీటి ఆధారంగా భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు ఇక్కడ కొందరు ఏజెంట్లను నియమించుకుని కోట్లాది రూపాయలను దోచుకుంటున్నారు. నాలుగు నెల లుగా దేశవ్యాప్తంగా ఆ యా రాష్ట్రాల నుంచి అం దిన జాబితాను పరిశీలించిన టెలికాం శాఖ రెండు కోట్ల సిమ్‌కార్డులను తాజాగా బ్లాక్ చేసింది. ఈ కార్డులన్నీ సైబర్ నేరాలకు వాడు తున్నట్లు టెలి కాం శాఖ నిర్ధారించింది. టెలికాం కార్యదర్శి నీరజ్ మిట్టల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసు కువచ్చిన సంచార్ సాథి పోర్టల్ వల్లే సైబర్ నేరా లకు పాల్పడే సిమ్ కార్డులను గుర్తించి వాటిని బ్లాక్ చేయగలుగుతున్నామని తెలిపారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
AT: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad

**O.A. No. 491 Of 2025**

BETWEEN:
M/s. YES Bank Ltd. ....Applicant
And
Mr.Tadakamadla Avinash & Anr. ....Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
**Mrs.Tadakamadla Anna Poorna,** W/o Mr.Laxmaiah, H.No.7-3-61/1, Old Gunj, Siddipet, Medak, Telangana-502103.
**ALSO AT: Mrs.Tadakamadla Anna Poorna,** W/o Mr.Laxmaiah, 5-54/1, SP Nagar, Moosapet, Hyderabad-500072. ....Defendant No.2

Please take the summons in the above **O.A.No. 491 of 2025** filed by the Applicant for Recovery of **Rs.32,20,346.62/- (Rupees Thirty Two Lakhs Twenty Thousand Three Hundred Forty Six and Sixty Two Paise Only)** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Newspaper and posted the matter on **06/10/2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **06/10/2025 at 10.30 A.M at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this **04th day of September, 2025.**

(By order of the Tribunal)
Sd/- Registrar
Debts Recovery Tribunal-II, Hyderabad.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
AT: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad

**O.A. No. 493 Of 2025**

BETWEEN:
M/s. YES Bank Ltd. ....Applicant
And
Ms. Swathi Lavdiya & Anr. ....Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

1) **Ms. Swathi Lavdiya,** Plot No.250, Venkataramana Colony, Gokul Plots Mandal, Serilingampally, Hafeezpet, K.V. Rangareddy, Hyderabad, Telangana-500049.
2) **Mr. Lavdiya Naresh,** Plot No.250, Gokul Plots, Venkataramana Colony, Hyderabad, Telangana-500072. ....Defendant/s

Please take the summons in the above **O.A.No. 493 of 2025** filed by the Applicant for Recovery of **Rs.54,34,309.89/- (Rupees Fifty Four Lakh Thirty Four Thousand Three Hundred Nine And Eighty Nine Paise Only)** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Newspaper and posted the matter on **06/10/2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **06/10/2025 at 10.30 A.M at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this **03rd day of September, 2025.**

(By order of the Tribunal)
Sd/- Registrar
Debts Recovery Tribunal-II, Hyderabad.

**యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ**
**భారత ప్రభుత్వం**

**నేషనల్ యూత్ అవార్డ్ 2024**

25వ ఆగస్టు, 2025న ప్రచురింపబడిన ప్రకటనకు సంబంధించి, అవార్డ్ కొరకు దరఖాస్తులు దాఖలు చివరి తేది: 30వ సెప్టెంబర్, 2025కు పొడిగించబడింది.

వెబ్‌సైట్ : https://awards.gov.in/

ప్రకటన యొక్క అన్ని ఇతర వివరాలు ఎటువంటి మార్పు లేకుండా ఉన్నాయి.

CBC 47107/11/0010/2526

**भारतीय प्रौद्योगिकी संस्थान खड़गपुर**
**ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్‌పూర్**

ప్రకటన నం.: R/07/2025, తేది: ఆగస్టు 27, 2025

భారత జాతీయుల నుండి, ఇన్‌స్టిట్యూట్ క్రింది స్థానానికి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

1. చీఫ్ ఇంజనీర్ - 1 ఉద్యోగం
(లెవెల్-14 యొక్క పే మేట్రిక్స్ రూ.144200-218200)

ఆన్‌లైన్ దరఖాస్తు యొక్క చివరి తేది: 26.09.2025

విద్యార్హత, అనుభవం మరియు అప్‌డేట్స్ గురించిన వివరాల కొరకు http://www.iitkgp.ac.in/non-teaching-positions వీక్షించండి.

CBC 21255/12/0011/2526 — రిజిస్ట్రార్

వార్త

ప్రతి కష్టంలోనూ అవకాశాన్ని చూస్తాడు ఆశావాది, ప్రతి అవకాశంలోనూ కష్టాన్నే చూస్తాడు నిరాశావాది.

- షేక్‌స్పియర్

# 'కల్తీ'కి కాపలాదారులెవరు?

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటకంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకపెద్దలు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడంలేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ,ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో నిమిత్తం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ, అదీ ఇదీ అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధాలున్నాయి.పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ విస్తరిస్తున్నది. అన్నిటికంటే ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రభుత్వరంగంలో నడుస్తున్న వసతిగృహాల్లోని విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నది. తినే ఆహారంలో వాడే వస్తువులు కల్తీ ఉండడంతో వాంతులు, విరేచనాలతో ఆస్పత్రులపాలవుతున్నారు. ఇందుకు బాధ్యులంటూ చిరు ఉద్యోగులపై ఏదో నామమాత్రపు చర్యలు తీసుకొని ఉన్నతాధికారులు చేతులు దులుపుకుంటున్నారు. రానురాను ఇది పెరిగిపోతుండడంతో అస్వస్థతపాలయ్యే విద్యార్థులసంఖ్య పెరిగిపోతున్నది. వాస్తవంగా కల్తీని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలుచేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు ఉన్నారు. కోట్లాది రూపాయల జీతభత్యాల రూపేణా తీసుకుంటున్నారు. కానీ కల్తీని నియంత్రించడం అటుంచి రోజురోజుకు పెరిగిపోతున్నది. కల్తీ భారత్‌లోనే కాదు. ప్రపంచవ్యాప్తంగా మానవ జీవనానికి సవాలుగా మారుతున్నా మనదేశంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇది మూడో కంటికి తెలియకుండా జరగడం లేదు. అన్నిటికంటే ముఖ్యంగా ఆహార కల్తీ పెరిగిపోతున్నది. కొందరు దళారులు, వ్యాపారులు లాభాల కోసం పప్పుదినుసులు, మసాలాలు వంటి నిత్యావసర సరుకుల్లో కల్తీ చేస్తున్నారు. హోటళ్లలో కల్తీ ఇష్టానుసారంగా చేస్తున్నారు. కల్తీ అడ్డుకట్ట ప్రమాణాల చట్టం 2006లో తీసుకువచ్చినా అమలు విషయంలో పట్టించుకునేవారే లేరు. అది ఎన్నో ప్రమాదాలను ఉద్దేశిస్తున్నది. భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికారిక సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎ) అమలు గూర్చి దాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు. మార్కెట్లో విక్రయించే ఆహార పదార్థాల తయారీకి ఎఫ్ఎస్ఎస్ఎ అనుమతి తప్పనిసరి. కానీ వ్యాపార సంస్థలేవీ ఈ అనుమతులు తీసుకోవడం లేదు.అలాగే ఎన్నో చట్టాలు కూడా అమలుకునోచుకోవడంలేదు. 1947 వంటనూనెల నియంత్రణ చట్టం, 1955 నిత్యవసర సరుకుల నియంత్రణ చట్టం, 1992 పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం లాంటివెన్నో అమలుకు నోచుకోవడం లేదనే చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా 1954నాటి ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని మరిచిపోయారనే చెప్పొచ్చు. ఇక్కడ, అక్కడ అని కాదు. దేశవ్యాప్తంగా కల్తీ విజృంభించిపోతున్నది. ఈ కల్తీ ద్వారా రకరకాల రుగ్మతలకు గురవుతున్నారు.ముఖ్యంగా గుండె, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మసంబంధిత సమస్యలు పెరిగిపోతున్నాయి. కల్తీ కాటుకు యేటా ప్రపంచ వ్యాప్తంగా డెబ్బైలక్షల మంది వరకు రకరకాల వ్యాధుల బారినపడుతున్నారు. అందులో పది లక్షల వరకు మరణిస్తున్నట్లు అనధికార అంచనాలు. అన్నిటికంటే బాధాకరంగా ఇలా మరణిసునతన్నవారిలో ముప్పైశాతానికి మందికి ఐదేళ్లలోపల ఉన్న బాలబాలికలే. ఇక పాలల్లో కల్తీ ఇటీవల బాగా పెరిగిపోయింది. డిమాండ్‌కు తగినట్లుగా ఉత్పత్తి లేకపోవడంతో ఆ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు రకరకాల మార్గాలతో కృత్రిమ పాలను తయారు చేస్తున్నారు.చక్కెర, ఉప్పు, గంజిపొడి,బియ్యం పిండి, యూరియా, గ్లూకోజ్, హైడ్రోజన్ పరాక్సైడ్, కాస్టిక్ సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీపాలను తయారు చేస్తున్నారు. ఈ కల్తీ పాలను తాగితే అజీర్తి సమస్యతలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుందని వైద్యనిపుణులే హెచ్చరిస్తున్నారు. రసాయనంతో కూడిన పాలను తీసుకుంటే కేన్సర్ వచ్చే అవకాశముందని డాక్టర్లే చెబుతున్నారు. ఈ పాలల్లో చిక్కదనం రవాలాని ఇటీవల కాలంలో ప్రొటీన్‌శాతాన్ని పెంచేదుకు ప్రమాదకరమైన రసాయనికాలు వాడుతున్నారు. ఇక క్రిమిసంహార మందులు పిచికారీ చేసినమేతను యధాతథంగా పశువులకు వేయడంతో దుష్ప్రభావాలకు కారణమవుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో గాలికుంటు లాంటి వ్యాధులు పశువులకు సోకినప్పుడు పాలు పితికకూడదు. అవేమీ పాటించడం లేదు. ఇలాంటి ఎన్నో కారణాలతో పాలు కల్తీ అయిపోతున్నాయి. ఈ పాల ద్వారా చేసే రకరకాల తీపి పదార్థాలు కూడా కలుషితమైపోతున్నాయి. భారతదేశానికి సంబంధించి ఎన్నోసందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకున్న పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. ఇంత పెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని చెప్పండంటూ గతంలో సుప్రీంకోర్టు నిలదీసింది.ఈ దురగాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీం కోర్టు ప్రశ్నించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు కల్తీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొత్త చట్టాల సంగతి దేవుడెరుగు. ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు కృషి చేయాలి.

కీర్తి కాంక్ష లేకుండా చేసేదేదో చక్కగా చేయడమే విజయానికి మూలం.



హరివంశ రాయ్ బచన్

గడిచిపోయిన కష్టాలను జ్ఞప్తికి తెచ్చుకో..అనుభవిస్తున్న సుఖాల తీయదనం పెరుగుతుంది.



సిసి కోల్టన్

# ప్రజావాక్కు



### పెరుగుతున్న డిజిటల్ మోసాలు

ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా 'డిజిటల్ అరెస్ట్' మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పోలీసు అధికారుల పేర్లు, ప్రభుత్వ విభాగాల గుర్తింపులు వక్రీకరించి, సాధారణ ప్రజలను మభ్యపెట్టి, ఆన్‌లైన్‌లో బెదరింపులు, దొంగ దర్యాప్తులు చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. వీడియో కాల్స్‌లో యూనిఫాం ధరించిన వ్యక్తుల వాయిస్ మోడలింగ్ ఉపయోగించి ప్రజలను భయపెట్టడం, మీపై కేసు నమోదైంది అంటూ డబ్బు వసూలు చేయడం వంటి సంఘటనలు సామాన్యప్రజల ఆందోళనకు దారితీస్తున్నాయి. ఇలాంటి మోసాలకు ప్రజలు మోసపోవడానికి ప్రధానకారణం డిజిటల్ పరిజ్ఞానంలోపం,అలాగే పోలీసు లేదా ప్రభుత్వం పేరు వినగానే కలిగే భయం. కాబట్టి ప్రజలుఅప్రమత్తంగా ఉండడం అత్యంత అవసరం. పోలీసు వ్యవస్థ ఎప్పుడూ ఆన్‌లైన్ ద్వారా అరెస్టు చేయదని స్పష్టంగా గుర్తుంచుకోవాలి. ఏదైనా అనుమానాస్పద కాల్ లేదా సందేశం వస్తే వెంటనే హెల్ప్‌లైన్ లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విద్యావ్యవస్థపై రాజకీయ నాటకం

రాష్ట్రంలో రాజకీయ నాయకుల పిల్లలు విదేశాలలో చదువుతారు. కానీ వీళ్ల మన ఎడ్యుకేషన్‌ని మారుస్తాం అని బూటకపు మాటలు చెప్తారు. మనం కూడా అదే నమ్ముతాము.ఎందుకని వాళ్ల పిల్లల్ని మన ప్రాంతంలోనే చదువుపించరు. అంటే విద్య వ్యవస్థను వారు మార్చరు అనే భావనతోనే కదా! ఎందుకని ఇన్ని విన్యాసాలు పదవుల కోసమేకదా ! పార్టీలకు అతీతంగా ఏ ఒక్క రాజకీయ నాయకులు ఎందుకు చేయడం లేదు.

- కె.సురేష్‌కుమార్, ఆరేపల్లి, భూపాలపల్లిజిల్లా

### అగ్ర రాజ్యంగా ఎదగాలి

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అభివృద్ధి చెంది అమెరికా అగ్రరాజ్యంగా ఎదగాలి. భారత దేశం అవినీతి, ఆధిపత్యం,అక్రమాలను విడనాడి ప్రజా ప్రతినిధులు స్వార్థ ప్రయోజనాలను మానుకుంటే అభివృద్ధి సాధ్య పడుతుంది. ప్రజా ప్రతినిధులు తమ నియోజక వర్గాల్లో సమస్యలను అధిగమించి, ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. అప్పుడే దేశం అగ్రరాజ్యంగా ఎదుగుతుంది.

- డి చాంద్ బాషా, కర్నూలు

### గ్రామీణ వైద్యులకు శిక్షణ అవసరం

గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద ప్రజలకు ప్రథమ చికిత్స చేస్తున్న ఆర్ఎంపి పిఎంపీల గ్రామీణ వైద్యులకు తెలంగాణ ప్రభుత్వం శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తించాలి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపి పిఎంపీలకు శిక్షణ తరగతులను నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసి తరగతులు సైతం ప్రారంభించారు. కోర్టు వివాదాల కారణంగా ఆగిపోయింది. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఎంపి పిఎంపీల సమస్యల పరిష్కారానికి సిద్ధం కావడం హర్షదాయకం.

-ముడితనపల్లి ప్రభాకర్, భూపాలపల్లి జిల్లా

### రసాయనం వద్దు సేంద్రియం ముద్దు

కృత్రిమ రసాయనాలను ఉపయోగించకుండా వ్యవసాయం వేల సంవత్సరాలుగా జరిగింది. కృత్రిమ ఎరువులు మొదట 19వ శతాబ్దం మధ్యలో అభివృద్ధి చేయబడ్డాయి. ఈ ప్రారంభ ఎరువులు చౌకగా,శక్తివంతంగా పెద్దమొత్తంలో రవాణా చేయడానికి సులభంగా ఉండేవి. 1940లలో రసాయన పురుగుమందులలో ఇలాంటి పురోగతులు సంభవించాయి , దీని వలన ఆ దశాబ్దం 'పురుగుమందుల యుగం'గా పిలువబడింది.ఈ కొత్త వ్యవసాయ పద్ధతులు, స్వల్పకాలంలో ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, నేల సంపీడనం, కోత, మొత్తం నేల సంతానోత్పత్తిలో క్షీణత వంటి తీవ్రమైన దీర్ఘకాలిక దుష్ప్రభావాలు ఉన్నాయి. అలాగే ఆహార సరఫరాలోకి విష రసాయనాలు ప్రవేశించడం గురించి ఆరోగ్య ఆందోళనలు కూడా ఉన్నాయి.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### భారత్‌పై అమెరికా కసి

గాజా మారణహోమం కొన్ని ఏళ్లుగా సాగుతుంది. అది ఫలితం లేని యుద్ధం కాక మరేమిటి? ఇందులో నేలరాలిన పౌరుల మేధస్సు ఎంత గొప్పగా ప్రపంచానికి ఉపయోగపడుతుందో ఈ ప్రపంచం మరిచిపోతోంది. అసలు ఉద్దేశం ఏమిటి మిడిల్ ఈస్ట్ దేశాలపైన ఆధిపత్యం కదా ఇప్పుడు మిడిల్ ఈస్ట్ దేశాలపైన అమెరికా కన్నుపడింది. అందుకే ఇలా చేస్తుంది. అయితే తన మాట చెల్లుబాటు కావాలె అని చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలితం ఇస్తున్నట్టు లేదు. ఎందుకని అమెరికా వంటి రాజ్యాధినేత ఫోన్‌ను కనీసం భారత ప్రధానమంత్రి ఎత్తడం లేదు అని వార్తలు వస్తున్న నేపథ్యంలో రష్యా నుండి ఇంధనం దిగుమతి చేసుకోవడం అమెరికాకు రుచించడం లేదు.

- భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పర్యావరణ విధ్వంసంతో ప్రపంచానికే ప్రమాదం!

**అడవులను పారిశ్రామిక అభివృద్ధి కోసం కేటాయించడం జరిగిందని చెబుతూ కాంపెన్సేటరీ ఎఫారిస్టేషన్‌లో భాగంగా సదరు అడవుల స్థానంలో మామూలు భూముల్లో మళ్లీ ప్లాంటేషన్ చేబట్టడం ద్వారా అడవుల సంరక్షణ, పునరుద్ధరణతో పాటు దానికి తగిన నష్టపరిహారాన్ని చెల్లించడం తమ విధానంగా ప్రభుత్వం ప్రకటించిందే తప్ప ఆ వైపు అవసరమైన చర్యలు తీసుకున్న దాఖలాలు కనపడడం లేదు. పారిశ్రామిక రంగంతో పాటు ప్రజలు సైతం తమ ఉత్పత్తి విధానాలను, జీవన శైలిని పర్యావరణహితంగా మార్చుకుంటూ గ్లోబల్ వార్మింగ్‌ని నియంత్రించే అటవీరక్షణకు,తద్వారా పర్యావరణ పరిరక్షణకు కంకణబద్ధులై ఈ భూగోళాన్నిమాన వాళితో పాటు సకల జీవ కోటి సుస్థిర మనుగడకు ఊపిరులూదుతారో లేదా మళ్లీ మళ్లీ ప్రకృతిని విధ్వంసం పాలు చేస్తూ దాని ప్రకోపానికి బలై సమిధలుగా మారిపోతారో రాబోయే కాలమే తేల్చిచెప్పాల్సి వుంది.**



డాక్టర్ నీలం సంపత్

ఈ సకల చరాచర ప్రపంచసృష్టి జరిగి అందులో భాగంగా ఏర్పడిన పంచ భూతాలలో ఒకటైన భూమిపై సహజ సిద్ధంగా ఏర్పడిన అడవులు భూగోళానికి ఊపిరితిత్తులుగా వ్యవహరించేవి. ఆ దట్టమైన అడవులే ఆరోగ్యకరమైన పర్యావరణసృష్టితో భూమిపై మానవ మనుగడతో పాటు కోట్ల సంఖ్యలో వున్న వివిధ వృక్ష, జంతు జీవ జాతుల ఆకలితో పాటు అవసరాలను తీరుస్తూ వాటి మనుగడతో పాటు సుస్థిర భవిష్యత్‌కు ప్రాణం పోస్తున్న వైనం బహిరంగ రహస్యమే. నాగరికత పేరుతో మానవాళి సృష్టిస్తున్న అనేక రకాల కాలుష్యాలను ఆహారంగా స్వీకరిస్తూ ప్రాణవాయువైన ఆక్సిజన్ ఉత్పత్తితో మానవ మనుగడకు ఊపిరులూదేవి. మరోవైపు దట్టమైన అడవుల రూపంలో గ్రీన్ కవర్ ఓజోన్ పొరను కాపాడే దుర్భేద్యమైన రక్షణ కవచంగా పనిచేస్తూ సూర్యుడి అతినీల లోహిత కిరణాల బారి నుండి మానవాళిని కాపాడేవి. తద్వార భూతాపం పెరగకుండా వుండి మంచు పర్వతాలను కరిగించేది కాదు. పరిపూర్ణ పర్యావరణ సంతులనంతో అకాల వర్షాలూ, అతి భారీ వర్షాలకు ఆస్కారమే లేకుండా ఋతుక్రమాన్ని అనుసరించి వానలు కురిసేవి. అదే క్రమంలో సహజ సిద్ధమైన అటవీ రక్షకులుగా జీవనాన్ని కొనసాగించే మూలవాసులు రకరకాల పళ్లూ, ఫలాలూ,తేనె, ఇప్పపువ్వుతో పాటు బంక, జిగురు లాంటి ఇతర అనేక రకాలైన కలపేతర ఫలసాయంతో తమ దైనందిన అవసరాలను తీర్చుకునే క్రమంలో అడవిని, దానితో పాటు అడవి మృగాలను సైతం కంటికి రెప్పలా కాపాడేవారు. మరోవైపు అడవికి రారాజుగా జీవించే పులి, చిరుత పులి తదితర మాంసాహార జంతువులు తమలో జనించే ఆకలిని తీర్చు కోవడం కోసం పెద్ద సంఖ్యలో శాఖాహార జంతువులను వేటాడుతూ ఆహారపు గొలుసును సజీవంగా వుంచడమే కాకుండా శాఖాహార జంతువుల బారి నుండి అడవులను కాపాడేవి. అదే విధంగా పులుల ఉనికి ఎంతో విలువైన కలప తదితర అటవీ సంపదను స్మగ్లర్ల బారి నుండి కాపాడడానికి దోహదం చేసేదనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. నాగరికత పరిణామ క్రమంలో ఆ అడవి మధ్యలో ఖాళీ ప్రదేశాలు ఏర్పడినప్పుడు ఆ అడవులకు ఏమాత్రం నష్టం కలిగించకుండా పోడు సేద్యం ద్వారా జొన్నలనో, రాగులనో, నువ్వులనో, ఉలవలనో లేదా కూరగాయలనో పండించడం ద్వారా తమ కుటుంబాల అవసరాలను తీర్చుకునేవారు. ఔషధ మొక్కల ద్వారా సమాజంలో అనేక రకాల అనారోగ్యాలతో బాధపడే వారి ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడేవారు. ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న జనాభా, ఆధునిక నాగరికత, పట్టణీకరణపై మోజు, గృహోపకరణాల కోసం కలప వినియోగం పెరుగుతోంది.అటవీ చట్టాలలో లొసుగులు,పోడు సేద్యం నెపంతో గిరిజనేతరులచే విచ్చల విడిగా అడవుల నరికివేత, ఐక్యరాజ్య సమితి లాంటి అంతర్జాతీయ వేదికల ఒత్తిళ్లు వున్నా ప్రభుత్వాలకు పర్యావరణ పరిరక్షణ స్పృహ లోపిస్తుండడం బాధాకరం. అటవీభూముల్లో నిక్షిప్తమై వున్న బొగ్గు, బంగారం, రాగి, బాక్సైట్, మాంగనీస్, ఇనుము లాంటి అత్యంత విలువైన ఖనిజాలను త్రవ్వి తీయడం ద్వారా అనూహ్యమైన ఆర్థికాభివృద్ధిని సాధిస్తామనే ప్రభుత్వాల అనాలోచిత వైఖరి పర్యావరణ విధ్వంసానికి ప్రేరణగా మారుతోంది. ఆ ఖనిజాల తవ్వకాల కోసం అత్యంత ఆధునిక భారీ యంత్రాల లభ్యతతో పాటు, వాటిని చేరవేయడానికే కాదు, వాటితో పాటు పెద్ద సంఖ్యలో కూలీలను,సాంకేతిక నిపుణులను చేర్చడానికి అవసరమైన రోడ్డు,రైలు రవాణా సదుపాయాల కల్పన, విద్యుచ్ఛక్తి లైన్లను ఏర్పాటు చేయడం లాంటి పనుల కోసం అడవులను విచక్షణా రహితంగా నరికివేస్తున్న వైనం నిస్సం



దేహంగా పర్యావరణ ప్రేమికులకు ఆందోళన కలిగిస్తోంది. ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 17 సుస్థిరతతో కూడిన అభివృద్ధి లక్ష్యాలలో ఒకటి కన్నా ఎక్కువ లక్ష్యాలు వివిధ రకాల కాలుష్యాల బారి నుండి ఈ భూగోళాన్ని కాపాడుతూ దానిని సురక్షితంగా వుంచుతూ తద్వారా దానిపై ఆధారపడి జీవించే మానవాళితో పాటు సకల జీవకోటి మనుగడ సాధ్యమౌతుందని తెలిసినా అమెరికాతో పాటు దక్షిణ యూరోప్‌లోని స్పెయిన్, పోర్చుగల్,ఫ్రాన్స్ లాంటి అనేక ప్రపంచ దేశాలతో పాటు మన దేశం కూడా పర్యావరణ పరిరక్షణ పట్ల తన నిబద్ధతను ప్రదర్శించని నేపథ్యంలో భూతాపం అంచనాలకు మించి పెరుగుతోందనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. గతంలో పర్యావరణ పరిరక్షణ కోసం రూపొందించిన చట్టాలను అమలుపరచడంలో అప్పడప్పుడు ఎంతో కొంత ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం కనపడేది. కాని ప్రస్తుతం సదరు చట్టాలను సవరించడం ద్వారా అవసరమైన లొసుగులను సృష్టించి విచ్చలవిడి పర్యావరణ విధ్వంసానికి తెరదీస్తుండడం దురదృష్టకరమేననే పర్యావరణ శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది.పారిశ్రామిక అభివృద్ధి కోసం సత్వర అభివృద్ధి నమూనా పేరుతో ప్రభుత్వాలు రిజర్వ్ అడవులను సైతం వదిలిపెట్టకుండా ఊచకోతకు పూనుకుంటున్న వైనంపట్ల సాక్షాత్తూ మన దేశ సర్వోన్నత న్యాయస్థానం మానవాళితో పాటు సకల జీవజాతుల మనుగడకు ఊపిరులూదుతున్న అడవులను పూర్తిగా నిర్మూలిస్తారా?అంటూ ప్రభుత్వాలను నిలదీయడం పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందని చెప్పక తప్పదు.నిజానికి ఓ వైపు ప్రపంచ గమనాన్ని మారుస్తున్న పారిశ్రామికీకరణ, ఆటోమొబైల్ పరిశ్రమ విస్తృతితో కోట్లాది వాహనాలు విడుదల చేసే కార్బన్ డై ఆక్సైడ్, శీతలీకరణ యంత్రాలు విడుదల చేస్తున్న క్లోరోఫ్లోరో విషవాయువులు,శిలాజ ఇంధన వనరుల వినియోగం పెచ్చు మీరుతుండడం, అడవులను దహించి వేస్తున్న కార్చిచ్చుల ఉధృతి తోడుగా గ్రీన్‌హౌస్ వాయువులు పర్యావరణానికి హానికలిగిస్తున్న పాలనా విధానాలు, ప్రజల జీవన శైలి ఫలితంగా ఓజోన్ పొరకురంధ్రం పడడం ద్వారా 2000 సంవత్సరంలో 0.69 డిగ్రీ సెల్సియస్‌గా వున్న భూతాపం ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతూ నేటికది 1.3 సెల్సియస్‌కి చేరుకోవడం ద్వారా ప్రపంచ సగటుయైన 1.55కి చేరువలోకి వెళ్ళడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఓ వైపు ప్యారిస్ ఒప్పందం మేరకు 2030 వరకు ఐక్యరాజ్య సమితి నిర్దేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ ద్వారా భూతాపాన్ని 1.5 డిగ్రీ సెల్సియస్ మేరకే నియంత్రిస్తామని ఊదర గొడుతున్న ప్రభుత్వాలే గత పదేళ్ల కాలంలో సదరు పర్యావరణానికి గుండెకాయ లాంటి దట్టమైన అడవులను నరికివేయడానికి ఉత్తర్వులనిస్తున్న వైనంతో ఈ శతాబ్దాంతానికి భూతాపం మూడు రెట్లు పెరిగే ప్రమాద ముందనే పర్యావరణ శాస్త్రవేత్తల అంచనా ఆందోళన కలిగిస్తోంది.ఈ నేపథ్యంలో ఇటీవల సాక్షాత్తూ భారత పార్లమెంట్‌లో ఓ విపక్ష పార్లమెంట్ సభ్యుడు పర్యావరణ పరిరక్షణపై అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యావరణ,అటవీశాఖ మంత్రి వర్యులు ఇచ్చిన జవాబులో భాగంగా 2014 నుండి 2024వరకు దేశవ్యాప్తంగా తమ ప్రభుత్వం చేపట్టినసూతన అభివృద్ధి నమూనలో భాగంగా అటవేతర కార్యక్రమాల నిర్వహణ కోసం 1.7 లక్షల హెక్టార్ల అటవీ భూములను అనగా క్లియర్ చేయగా అందులో గనులు, క్వారీల కోసం 401 చ.కి.మీ,హైడల్,ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం 401 చ.కి.మీ విస్తీర్ణతలో వున్న అడవులను పారిశ్రామిక అభివృద్ధి కోసం కేటాయించ డం జరిగిందని చెబుతూ కాంపెన్సేటరీ ఎఫారిస్టేషన్‌లో భాగంగా సదరు అడవుల స్థానంలో మామూలు భూముల్లో మళ్లీ ప్లాంటేషన్ చేబట్టడం ద్వారా అడవుల సంరక్షణ, పున రుద్ధరణతో పాటు దానికి తగిన నష్టపరిహారాన్ని చెల్లించడం తమ విధానంగా ప్రభుత్వం ప్రకటించిందే తప్ప ఆవైపు అవసరమైన చర్యలు తీసుకున్న దాఖలాలు కనపడడంలేదు. గ్లోబల్ వార్మింగ్‌కు సింహాభాగం తామే కారకంగా మారు తున్న అమెరికా, చైనా, రష్యా తదితర అభివృద్ధి చెందిన దేశాలు దాని మూలంగా పెద్ద మొత్తంలో నష్టపోతున్న అభివృద్ధి చెందుతున్న, వెనుకబడిన దేశాలకు నష్ట పూర్తిని సమకూర్చడంలో తోడ్పాటు నందించాల్సి ఉంది. పారిశ్రామిక రంగంతోపాటు ప్రజలుసైతం తమ ఉత్పత్తి విధానాలను, జీవన శైలిని పర్యావరణహితంగా మార్చుకుం టూ గ్లోబల్ వార్మింగ్‌ని నియంత్రించే అటవీ రక్షణకు,తద్వారా పర్యావరణ పరిరక్షణకు కంకణబద్ధులై ఈ భూగోళాన్నిమాన వాళితో పాటు సకల జీవ కోటి సుస్థిర మనుగడకు ఊపిరు లూదుతారో లేదా మళ్లీ మళ్లీ ప్రకృతిని విధ్వంసం పాలు చేస్తూ దాని ప్రకోపానికి బలై సమిధలుగా మారిపోతారో రాబోయే కాలమే తేల్చి చెప్పాల్సి వుంది. ●

# సుంకాలెన్ని ఉన్నా ఆర్థిక వ్యవస్థ మెరుగే!

ఇస్కా రాజేష్ బాబు

భారత ఆర్థిక వ్యవస్థ తన బలాన్ని మరోసారి రుజువు చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల మధ్య, భారతదేశం 2025-26 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన జీడీపీ వృద్ధిని నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో 7.8 శాతం ఆర్థిక వృద్ధి రేటును సాధించింది. ఇది నిజంగా గొప్ప విషయం. గత సంవత్సరం ఇదే సమయంలో 6.5 శాతం ఉన్న వృద్ధి రేటుతో పోలిస్తే ఈసారి అంచనాలు మించిపోయామని చెప్పవచ్చు. ఈ గణాంకాలను నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ విడుదల చేసింది. ప్రపంచ ఆర్థిక సవాళ్ల నడుమ ఈ వృద్ధి నమోదు కావడం విశేషం. మొత్తానికి మన భారత ఆర్థిక వ్యవస్థ మళ్లీ సత్తా చాటింది. వృద్ధి రేటు అనలిస్టులు,రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా అంచనా వేసిన 6.5 శాతం కంటే ఎక్కువగా ఉంది. దీని ద్వారా ఇండియా ఆర్థిక వ్యవస్థలో పట్టు పెంచుకుందన్న విషయం స్పష్టమవుతుంది. సేవల రంగం, మానుఫాక్చరింగ్ రంగం బలంగా పనిచేయడం వృద్ధికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. రియల్ జీడీపీ అంటే ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత వచ్చే నిజమైన ఆర్థిక వృద్ధి. ఇది రూ.47.89 లక్షల కోట్లకు పెరిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ. 44.42 లక్షల కోట్లు ఉండేది. అదే సమయంలో నామమాత్రపు జీడీపీ (ద్రవ్యోల్బణంతో కలిపిన మొత్తం విలువ) రూ.86.05లక్షల కోట్లకు చేరింది. గతేడాది ఇదే సమయంలో రూ. 79.08 లక్షల కోట్లుగా ఉంది. వ్యవసాయ రంగం 3.7 శాతం వృద్ధిని సాధించింది. ఇది గతేడాది ఇదే కాలంలో 1.5శాతం మాత్రమే ఉంది. గత వృద్ధితో పోలిస్తే ఇది చాలా గొప్ప అభివృద్ధి అని చెప్పవచ్చు. మంచి పంటల దిగుబడి, వర్షాల ప్రభావం, గ్రామీణ ఆదాయం పెరగడం వల్ల వ్యవసాయ వృద్ధి పెరిగినట్లు తెలుస్తోంది. మాన్యుఫాక్చరింగ్ రంగం



కూడా బాగానే పనిచేసింది. 7.7శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది గత సంవత్సరం త్రైమాసికంలో 7.6 శాతం ఉండేది. ఈ మార్పు తక్కువైనా, స్టేబుల్ ప్రొడక్షన్‌కి ఇది సంకేతంగా చెప్పుకోవచ్చు. సేవల రంగం ముఖ్యంగా ఫైనాన్స్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి విభాగాలు ఈ త్రైమాసిక వృద్ధిలో కీలక పాత్ర పోషించాయి. పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పెరగడం, టెక్నాలజీ సేవలు విస్తరించడం వల్ల ఈ రంగం చురుగ్గా కొనసాగుతోంది. ఇండియా ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది. చైనా ఈ కాలంలో కేవలం 5.2 శాతం మాత్రమే వృద్ధి సాధించింది. ఇదే సమయంలో ఇండియా 7.8 శాతం వృద్ధితో ముందుంది. ప్రైవేట్ తుది వినియోగం 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 7.0వృద్ధి రేటును సాధించింది, గత సంవత్సరంలో ఇదే 8.3 శాతంగా ఉంది. వివిధ రంగాల వృద్ధిని పరిశీలిస్తే, వ్యవసాయం,అనుబంధ రంగాల వృద్ధి రేటు 3.7 శాతంగా ఉంది. తయారీ రంగం వృద్ధి రేటు 7.6 శాతం నుండి 7.7శాతంకి పెరిగింది. వాణిజ్యం, రవాణా, కమ్యూనికేషన్ సేవల వృద్ధి 5.4 శాతం నుండి 8.6 శాతంకి వేగవంతమైంది. ఆర్థిక రంగం,రియల్ ఎస్టేట్ వృద్ధి రేటు 6.6 శాతం నుండి 9.5శాతానికి పెరిగి, ఈ రంగాలలో శక్తివంతమైన వృద్ధి సూచిస్తోంది. మైనింగ్ రంగం గత సంవత్సరం 6.6 శాతం వృద్ధిరేటుతో పోలిస్తే ఇప్పుడు 3.1 శాతానికి తగ్గింది. విద్యుత్, గ్యాస్, ఇతర యుటిలిటీ సేవల వృద్ధి కూడా 10.2శాతం నుండి 0.5 శాతానికి తగ్గింది. ఇది ఈ రంగాల్లో కొంత నిష్పత్తి తగ్గింపును చూపిస్తుంది. అంతర్జాతీయ స్థాయిలో, ఐఎంఎఫ్ నివేదిక ప్రకా రం రాబోయే సంవత్సరాల్లో భారత ఆర్థిక వ్యవస్థ జర్మనీని దాటుకుని, మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారగలదని భావిస్తోంది. అమెరికా యుఎస్ సుంకాలు ఉన్నప్పటికీ 2028 నాటికి పర్చేసింగ్ పవర్ పారిటీ పరంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ యుఎస్‌ను కూడా అధిగమించగలదని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ●

# ఐదవ షెడ్యూల్ హననం రాజ్యాంగ విరుద్ధం

గుమ్మడి లక్ష్మీనారాయణ

త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకున్న గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతాల్లో సర్పంచ్ పదవులకు తమకూ పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. ఏజెన్సీలో 10 శాతం గిరిజనులు కూడా లేని కొన్ని గ్రామ పంచాయతీల పరిధిలో వందశాతం రిజర్వేషన్ ఇవ్వడాన్ని రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15ద్వారా సవాల్ చేశారు. దీనికి అసంబద్ధమైన జీవో నెంబర్ 03 సుప్రీంకోర్టు తీర్పును కూడా జత చేశారు. దాన్ని రాష్ట్ర హైకోర్టు తిరస్కరించింది. దీని ద్వారా రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ శాసన తీర్మాణాన్ని కోర్టులు జోక్యం చేసుకోవడం తగదు అనే విషయం స్పష్టం అయింది. 2018 తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఎం.పి.టి.సి, జెడ్.పి.టి.సి రిజర్వేషన్స్ కూడా రొటేషన్ పద్ధతిని అమలు చేయడం కూడా రాజ్యాంగ విరుద్ధమే. ఆదివాసీల రక్షణ కొరకు ఏర్పాటు చేయబడిన రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్లు ప్రత్యేక పరిధిని, గిరిజన హక్కులను కలిగి ఉన్నాయి. అయితే స్వాతంత్ర్యం సిద్ధించి 78 సంవత్సరాల గడచినా ఇక్కడ ఉన్న హక్కులను, చట్టాలను, జీవోలను పకడ్బందీగా అమలు చేసిన దాఖలాలు లేవు. అంటే పేరుకే రాజ్యాంగం గాని అమలు మాత్రం శూన్యం! తెలంగాణ ఏజెన్సీ ఏరియాలో ఏ ప్రభుత్వ శాఖ అయినా గాని పెసా,1/70చట్టానికిలోబడి పని చేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ గిరిజన చట్టాలపై అవగాహన లేని అధికారులు, రాజకీయ నాయకుల వల్ల హక్కుల హననం జరుగుతోంది. గిరిజన రాజకీయ నాయకులు కూడా ఏజెన్సీ ప్రాంతాల్లో ఓట్లే ప్రధాన అంశంగా పనిచేయడంతో ఐదో షెడ్యూల్ పరిధిలోని చట్టాలు జీవోలు చాలా కాలం నుండి వివక్షకు గురవుతున్నాయి. దీనిలోభాగం గానే అటు ప్రభుత్వాలు, ఇటు వలస వచ్చిన గిరిజనేతర, మైదాన గిరిజనులు సామాజిక అంతరాలకు తెరలేపుతూ ఆదిమ గిరిజనుల హక్కులను కాలరాస్తున్నటువంటి సంద ర్భాలు అత్యధికంగా కనపడుతున్నాం. తెలంగాణ ఏర్పడ్డాక గిరిజనుల పరిస్థితి పెనం మీద నుంచి



పోయిలో పడ్డ చందంగా మారింది. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గిరిజనులను ఒక ప్రత్యేక భూభాగంగా గుర్తించకుండా కొత్త జిల్లాల పేరుతో వారు చెట్టుకొకరు పుట్టుకొకరుగా విభజించబడ్డారు. ఐదవ షెడ్యూల్ భూభాగాన్ని పరిగణలోకి తీసుకోకుండా రాజ్యాంగ విలువలకు కట్టుబడకుండా అటు పోలవరం ముంపు, కవ్వాల టైగర్ జోన్, తుపాకుల గూడెం బ్యారేజ్, నల్లమల గనుల వేట వంటివి షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల లో ఏర్పాటు చేయడమే కాకుండా వారి భూభాగంలో పెసా కమిటీ ప్రాతినిధ్యం లేకుండా ఆదివాసీలను నిర్వాసితులను చేసిన సందర్భాలు అరుదు. పదేండ్ల పాలనలో నష్టపోయిన ఆదివాసులు ఈసారి ఎన్నికలలో ఐదవ షెడ్యూల్ తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలను గెలిపించుకున్నారు. కారణం ఇంద్రవెల్లి భారీ బహిరంగ సభతో వారి హక్కులకు రక్షణ కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన దరిమిలా ఆదివాసులు ఈప్రాంతాల నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించుకోవడం జరిగింది. కానీ ఇచ్చిన మాటలు కార్యరూపం దాల్చకుండా పోరాటమే ఆదివాసులకు శరణ్యమవుతోంది. ప్రజాక్షేత్రంలో నిలబడి గెలిచిన మంత్రిపై ఆదివాసులు గంపెడు ఆశలతో ఎదురు చూస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఆదివాసుల పెసా చట్టాన్ని 1/70 చట్టాన్ని అమలు చేయమని అడుగుతున్నారు. ఇప్పుడిప్పుడే ఏజెన్సీలో రోడ్లు, భవనాల సమస్యలు తీరుతున్నాయి. పోడు భూముల సమస్యలు కాస్త మెరు గుపడుతున్నాయి. కాని 'ధరణి' ఆదివాసీ భూముల్ని దగా చేసింది కాగా 'భూమాత' ధోరణి చూస్తే ధరణిని పోలి ఉంది. సాదా బైనామాలతో ఆదివాసీల భూములు వారి ప్రమేయం లేకుండా గిరిజనేతరుల పాలవ్వకుండా ప్రభుత్వం రక్షణ కల్పించాలి. ఐటిడిఏలలో విద్యాశాఖ ఇంజనీరింగ్ శాఖ లు తప్ప మిగతా శాఖలు పనిచేయడం లేదనేవదంతులు విన్పిస్తున్నాయి. ఐటిడిఏ వ్యవస్థక్రింద ఏమి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయో తెలియాలంటే పాలక మండలి సమావేశాలు తరుచుగా జరగాలి. గిరిజన సలహా మండలి (టిఏసి) కమిటీ ఏర్పాటుచేసి దాని విధివిధానాలు రూపొందిస్తే ఆదివాసి ప్రజలకు న్యాయం జరుగుతుంది.ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే జీవో 49ను రద్దు చేయాలి. ఆదివాసుల మీద అటవీశాఖ అధికారులవిచక్షణారహితమైన దాడులకు చరమగీతం పాడాలి. గిరిజన ప్రాంతాల్లో మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులను నిరోధించాలి. గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానికులకు వందశాతం ఉద్యోగాలు కల్పించే జీవో నెంబర్ 03ను పునరుద్ధరించేలా ప్రభుత్వం చొరవ చూపాలి. ●

# అమెరికాకు మిత్రుడైనా భారత్‌కు శత్రువే!

## ప్రధానిమోడీపై ఎఐసిసి చీఫ్ ఖర్గే విసుర్లు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** భారత ప్రధాని నరేంద్ర మోడీ మన దేశానికి శత్రువంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. అమెరికా సుంకాల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మోడీ మళ్లీ స్నేహితులను కావొచ్చని వ్యాఖ్యానించారు. మోడీ, ట్రంప్ పరస్పరం ఓట్లు కోరినందున ఒకరికొకరు మంచిగా ఉండవచ్చని అన్నారు. ఈ మేరకు కర్ణాటకలోని కలబురిగిలో పలు వ్యాఖ్యలు చేశారు. మోడీ ట్రంప్ పొత్తు భారతదేశం ఖర్చుతో వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు. మీరు మీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకోండి. కానీ దేశ ప్రజలనురక్షించండి. ఎందుకంటే దేశం ముందు. మీస్నేహం ద్వితీయంఅని ఆయననొక్కి చెప్పారు. భారతదేశం దశాబ్దాలుగా తటస్థత, అలీన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోందని, అది ఆ మార్గంలోనే కొనసాగాలని ప్రధానమంత్రిని ఖర్గే కోరారు. సవరించిన జిఎస్టీ రేట్లపై, పేదలకు ప్రయోజనం చేకూర్చే ఏ చర్యనైనా కాంగ్రెస్ స్వాగతిస్తుందని ఖర్గే అన్నారు. కానీ బిజెపి ప్రభుత్వం సంవత్సరాలుగా ప్రజలను హింసిస్తోందని ఆరోపించారు. మేం ఆ అంశాన్ని ఎనిమిదేళ్ల క్రితం లేవనెత్తాం. రెండు శ్లాబులు ఉంటే అది పేద ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని మేం చెప్పాం. కానీ వారు నాలుగు నుంచి ఐదు శ్లాబులను ప్రవేశపెట్టి ప్రజలను దోచుకున్నారు. ఎన్నికలు సమీపించిన తర్వాత కొన్ని ఇబ్బందులను ఎదుర్కొని జిఎస్టీ శ్లాబులను సవరించారని ఆయన పేర్కొన్నారు. చైనా చొరబాటు సమయంలో ఎవరూ భారత భూభాగంలోకి ప్రవేశించలేదని మోడీ గతంలో చేసిన వాదనను కూడా ఖర్గే ప్రస్తావించారు. ఇప్పుడు మోడీ స్వయంగా చైనాలోకి ప్రవేశించారని ఎద్దేవా చేశారు. జాతీయ ప్రయోజన సమస్యలపై ప్రతిపక్షాలు ఐక్యంగా ఉన్నప్పటికీ, మోడీమద్దతును దుర్వినియోగం చేయడానికి అది అనుమతించదని తేల్చిచెప్పారు కాంగ్రెస్‌అధ్యక్షుడు. దేశం విషయానికి వస్తే మేం ఒక్కటే. అందులో ఎటువంటి సందేహంలేదు. కానీ మేం మీకు మద్దతు ఇస్తున్నందున, మీరు ఏదైనా ఏకపక్షంగా చేయాలని దాని అర్థం కాదు. మేం దీన్ని నమ్మం అని ఆయన అన్నారు. ట్రంప్‌తో బహిరంగంగా పొత్తు పెట్టుకోవడంద్వారా భారత్‌అంతర్జాతీయ ఖ్యాతిని మోడీదెబ్బతీశారని ఖర్గే ఆరోపించారు. ఆయన భారత్ స్థానాన్ని పాడు చేశారని ఆరోపించారు. బీహార్‌లో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ హైలైట్ చేయాలని యోచిస్తున్న అంశాలను ఖర్గే వెల్లడించారు. మాకు చాలా సమస్యలు ఉన్నాయి. నిరుద్యోగం, శాంతిభద్రతలు, మహిళలపై లైంగిక దాడులు, దళితులు వెనుకబడిన తరగతులకు స్కాలర్‌షిప్‌లు అందడం లేదు. రైతులకు ఎరువులు అందడం లేదు. ఓట్ల చోరీ అంశం కూడా మా ప్రధాన ఎజెండా అని కాంగ్రెస్ అధ్యక్షుడు తెలిపారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాలెట్ పేపర్లను ఉపయోగించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనినిర్ణయించడం మంచిదేననితెలిపారు. మేం దీనిని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో దీనిని ప్రవేశపెట్టింది.



## సోషల్ మీడియా నిషేధంపై నేపాల్‌లో తీవ్ర ఆందోళనలు

### ఇరవై మంది మృతి

**కఠ్మాండూ, సెప్టెంబరు 8:** నేపాల్‌లో సోషల్ మీడియాపై నిషేధం హింసకు దారి తీసింది. సోమవారం కెపి శర్మఓలీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 20మంది ప్రాణాలుకోల్పోగా.. 300 మందికి పైగా గాయపడ్డారు. ఆందోళనకారులు నేపాల్ పార్ల మెంట్ వద్ద దూసుకొస్తున్న క్రమంలో భద్రతా దళాలతో ఘర్షణ జరిగింది. దీంతో కాల్పులు జరిపి ఆందోళనకారులను అదుపు చేయాల్సి వచ్చింది. వేలమంది యువతతో కఠ్మాండూ జనసముద్రంగా మారిపోయింది. పోలీసులు ప్రకటించిన నిషేధిత జోన్లను కూడా వారు లెక్కచేయలేదు. గడువులోపల కమ్యూనికేషన్లు, సమాచార సాంకేతిక శాఖ వద్ద రిజిస్టర్ కానందుకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, యూట్యూబ్, ఎక్స్, రెడిట్, లింక్డిన్ వంటి సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం గత గురువారం నిషేధం విధించింది. ఈ మాధ్యమాలు ఆగస్టు 28 నుంచి ఏడురోజుల్లోగా రిజిస్టర్ కావాల్సి ఉంది. ఈ గడువు బుధవారం రాత్రి తీరిపోయినా అవి రిజిస్టర్ కాలేదు. టిక్‌టాక్, వైబర్, విట్క్, నింబజ్, పోపో లైవ్ మాత్రం రిజిస్టర్ అయ్యాయి. టెలిగ్రామ్, గ్లోబల్ డైరీలు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేశాయి. వాటికి ఆమోదం తెలిపే ప్రక్రియ నడుస్తోంది. ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వ నిషేధం వల్ల చదువు కోసమో, సంపాదన కోసమో విదేశాల్లో ఉంటున్న 70 లక్షల మంది నేపాలీ యువత స్వదేశంలో కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో సంభాషించే అవకాశం కోల్పోతారు. ప్రభుత్వ నిషేధం భావప్రకటక, పత్రికా స్వేచ్ఛకు భంగకరమనీ, రాజ్యాంగ భరోసా ఇచ్చిన సమాచార హక్కునూ కాలరాస్తోందని నేపాల్ పాత్రికేయుల సమాఖ్య విమర్శించింది.



## రష్యాపై రెండోదశ ఆంక్షలు విధించేందుకు మేం రెడీ

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబరు 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యాకు వ్యతిరేకంగా రెండోదశ ఆంక్షలు విధించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. క్రెమ్లిన్ నుంచి చమురు కొనుగోలు చేసే భారత్ సహా ఇతర దేశాలపై రెండోదశ ఆంక్షల ప్రభావం పడనున్నట్లు వెల్లడించారు. ఉక్రెయిన్‌పై రష్యా నిన్న భీకర దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో కీవ్‌లోని కీలకమైన ప్రభుత్వ సముదాయాన్ని మాస్కో దళాలు ధ్వంసం చేశాయి. ఈ దాడి తర్వాత ట్రంప్ నుంచి రెండో దశ ఆంక్షల ప్రకటన వెలువడింది. రష్యా దాడి నేపథ్యంలో వైట్‌హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలో విలేకరులు ట్రంప్‌కు పలు పశ్నలు సంధించారు. రష్యా లేదా చమురు కొనుగోలు చేసే దేశాలపై చర్యలు తీసుకుంటారా అని అధ్యక్షుడిని ప్రశ్నించారు. దీనికి 'అవును, అందుకు సిద్ధంగా ఉన్నాం' అంటూ ట్రంప్ సమాధానమిచ్చారు. యుద్ధం ఆపి, ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు వచ్చేలా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై ఒత్తిడి తెచ్చే వ్యూహంలో భాగంగా, ఆ దేశం నుంచి చమురును దిగుమతి చేసుకుంటున్న దేశాలపై మరోసారి సుంకాలతో పాటు ఆంక్షలను విధించాలని వాషింగ్టన్, దాని యూరోపియన్ మిత్ర దేశాలు యోచిస్తున్నట్టు యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బీసెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా, యూరోపియన్ యూనియన్లు జోక్యంచేసుకుని రష్యన్ చమురు కొనుగోలుచేసే దేశాలపై ఆంక్షలు, టారిఫ్‌లు విధించగలిగితే రష్యన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోవడమే కాక, అది రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చర్చలకు తీసుకువస్తుందని ఆయన అన్నారు.

## పునరుత్పాదక విద్యుత్ రంగంలో అదానీ 60 బిలియన్ డాలర్ల పెట్టుబడులు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ విద్యుత్ రంగంలో ముఖ్యంగా పునరుత్పాదక శక్తి, ఉత్పత్తి, పంపిణీలో 2032 వరకు దాదాపు 60 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని చూస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరం నాటికి 14.2 గిగావాట్లనుంచి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని 50 గిగా వాట్లకు పెంచడానికి 2030 నాటికి గ్రూప్ 21 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ప్లాన్ చేస్తోందని పెట్టుబడిదారుల ప్రజెంటేషన్‌లో అదానీ పవర్ తెలిపింది. అదానీ గ్రూప్‌లో భాగమైన అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ యుటిలిటీస్కేల్ గ్రిడ్‌కనెక్ట్ చేయబడిన సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తుంది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ ద్వారా ట్రాన్స్‌మిషన్, పంపిణీ సామర్థ్యాలను నిర్మించడంలో ఈ గ్రూప్ 17 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. పవర్ డొమైన్‌లోని వివిధకోణాల్లో అంటే పవర్ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్, స్మార్ట్ మీటరింగ్, కూలింగ్ సొల్యూషన్స్‌లో ఉనికిని కలిగి ఉన్న ఒక బహుళ సంస్థ. ఈ ఏడాది మార్చి 31 నాటికి 19,200 కి.మీ.గా ఉన్న భారతదేశపు పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడానికి, 2030 ఆర్థిక సంవత్సరం నాటికి 30,000 కి.మీ.ల ట్రాన్స్‌మిషన్ లైన్లను ఏర్పాటు చేయాలని కంపెనీ చూస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో 17.6 బిజూగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 41.9 గిగా వాట్లకు పెంచుకునేందుకు, 2032 ఆర్థిక సంవత్సరంనాటికి అదానీ పవర్‌ద్వారా 22 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని గ్రూప్ చూస్తోంది. అదానీ పవర్ భారతదేశంలో అతి పెద్ద ప్రైవేట్ థర్మల్ విద్యుత్ ఉత్పత్తిదారు, ఇది గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, తమిళనాడులలో విస్తరించిఉన్న సామర్థ్యాలతో, గుజరాత్‌లో 40 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును కలిగిఉంది. భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యుత్ మార్కెట్లలో ఒకటిఅని అదానీగ్రూప్ తెలిపింది. ఇక్కడ మొత్తం స్థాపిత సామర్థం 11 శాతం వృది ఉంటుందని, 2025లో 475 గిగావాట్లనుండి 2032నాటికి 1,000గిగావాట్లకి చేరుకుంటుందని అంచనా.

## అమెరికా స్టోర్లలో దేశం పరువుతీస్తున్న భారత్ మహిళలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 8:** అమెరికాలోని ప్రముఖ 'టార్గెట్' సూపర్ మార్కెట్లలో భారతీయ మహిళలు షాప్‌లిఫ్టింగ్ చేస్తూ పట్టుబడుతున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. పోలీసుల బాడీక్యామ్‌లలో రికార్డయిన ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ సందర్భంలో భారత్‌లో దొంగతనాలు చేయడానికి అనుమతి ఉందా అని ఓ పోలీస్ అధికారి అడిగిన ప్రశ్న చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఇల్లినాయిస్‌లోని ఓ టార్గెట్ స్టోర్‌లో సుమారు రూ. 1.1 లక్షల విలువైన సరుకులతో ఓ భారతీయ మహిళ పట్టుబడింది. ఆమె ఏడు గంటలకు పైగా స్టోర్‌లోనే గడిపి, చివరకు బిల్లుచెల్లించకుండా కార్ట్‌తో బయటకు వెళ్లేందుకు ప్రయత్నించింది. సిబ్బంది సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఆమెను ప్రశ్నించారు. ఆ సమయంలో ఆమె, నన్ను క్షమించండి. నేను ఈ దేశానికి చెందినదాన్ని కాదు. ఇక్కడ ఉండనని వేడుకుంది. దీనికి స్పందించిన ఓ అధికారి, అయితే భారత్‌లో దొంగతనాలు చేయొచ్చా నేనలా అనుకోవడం లేదు అని ఘాటుగా ప్రశ్నించారు. అనంతరం ఆమెకు బేడీలు వేసి స్టేషన్‌కు తరలించారు.

ఈ ఏడాది జనవరి 15న జరిగిన మరో ఘటనలో, గుజరాతీ మాట్లాడే మరో భారతీయ మహిళ ఇలాగే టార్గెట్ స్టోర్‌లో పట్టుబడింది. పోలీసుల విచారణ సమయంలో ఆమె తీవ్రంగా ఏడుస్తూ, ఉక్కిరిబిక్కిరైంది. దీంతో పోలీసులు ఆమెను శాంతపరిచే ప్రయత్నం చేశారు. తాను తీసుకున్న వస్తువులను తిరిగి అమ్ముకోవడానికి ఈ పని చేసినట్టు ఆమె అంగీకరించింది.

## బిజెపి ఎంపీ సోదరికీ తప్పని గృహహింస

### అత్తింటి వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు



**లక్నో, సెప్టెంబరు 8:** ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యులకు గృహహింస తప్పడం లేదు. అత్తింటి వారి అకృత్యాలను నిలదీసినందుకు చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఎలాగైనా వదిలించుకోవాలని ఆమెను బజార్లోకి గుంజి అందరూ చూస్తుండగా కర్రలు, లాఠీలతో కొడుతున్నారు. గత కొన్ని నెలలు ఇది జరుగుతున్నా చుట్టుపక్కల వారు చోద్యం చూస్తున్నారే తప్ప అడ్డుకోలేకోకపోవడం గమనార్హం. వేధింపులు ఆగకపోవడంతో బాధితురాలు కేసు పెట్టడంతో వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ఫరూఖాబాద్ బిజెపి ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్ సోదరి రీనా రాజ్‌పుత్‌కు 17 ఏండ్ల క్రితం ఇటా జిల్లా రాణి అవంతిబాయి నగర్‌కు చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. వారికి ఓ కూతురు ఉన్నది. అయితే గత కొంతకాలంగా రీనా రాజ్‌పుత్‌పై అత్తింటివారు వేధింపులకు పాల్పడుతున్నారు. ఆమెను ఇంట్లో నుంచి బయటకు వెళ్లగొట్టాలనుకున్నారు. ఇందులో భాగంగా ఆమె స్నానం చేస్తుండగా మామ, బావ కలిసి రహస్యంగా వీడియో తీశారు. గుర్తించిన ఆమె వారిని ప్రశ్నించడంతో మామ ఆమెను తుపాకీతో కొట్టాడు. అతనినుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించగా, తన బావమరిది వీధిలో ఇనుప రాడ్‌తో విచక్షణా రహితంగా కొట్టాడు. ఓపిక నశించిన ఆమె వారి అకృత్యాలను నిలదీయడంతో ఆగ్రహించిన మామ ఇంట్లో నుంచి బయటకు గుంజుకొచ్చి కర్రతో తీవ్రంగా కొట్టారు. దీంతో ఆమె స్థానిక పోలీసులను ఆశ్రయించారు. లాఠీలు, కర్రలతో తరచూ కొడుతున్నారని, తన కూతురిని కూడా హింసించారని తన ఫిర్యాదులు పేర్కొన్నారు. తనకు న్యాయం చేయాలని, భవిష్యత్‌లో ఎలాంటి హానీ జరగకుండా చూడాలని అధికారులను కోరారు. కాగా, బాధితురాలు అధికార పార్టీకి చెందిన ఎంపీ కావడంతో తీవ్ర చర్చనీయాంశమైంది.

## భారత్ వంటి దేశాలపై ఆంక్షలు అవసరమే

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, సెప్టెంబరు 8:** రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు విధించడం సరైన నిర్ణయమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. మాస్కో-కీవ్ మధ్య సంధి కుదిర్చేందుకు భారత్ దౌత్య యత్నాలు చేస్తున్నా ఆయన నుంచి ఇటువంటి వ్యాఖ్యలు రావడం గమనార్హం. జెలెన్‌స్కీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'రష్యాతో వ్యాపార లావాదేవీలు చేస్తున్న దేశాలపై టారిఫ్‌లు విధించడం సరైన చర్యే' అని పేర్కొన్నారు. ఇటీవల షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ప్రధాని మోడీ తియాంజెన్‌లో చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కలిసి వేదిక పంచుకోవడంపై స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అలాస్కాలో ట్రంప్-పుతిన్ చర్చలు విఫలమైన నేపథ్యంలో రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించేందుకు అమెరికా సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో జెలెన్‌స్కీ ప్రకటన వెలువడటం గమనార్హం. నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ డైరెక్టర్ కెవిన్ హాస్సెట్ మాస్కోపై మరిన్ని సరికొత్త ఆంక్షలు విధిస్తారని వెల్లడించారు. 'ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో సహకరించే వారిపై ఆంక్షలు అమలయ్యేలా చూసే బాధ్యత మాదే. ఉదాహరణకు భారత్ ఇంకా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఆంక్షల స్థాయి.. వాటిని విధించిన సమయంపై ప్రస్తుతం, భవిష్యత్తులో కూడా మాట్లాడుకొంటారు' అని పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించాలని భారత్ కూడా ప్రయత్నాలు చేస్తోంది. ప్రధాని మోడీ అటు పుతిన్, ఇటు జెలెన్‌స్కీతో చర్చలు జరుపుతున్నారు. గత నెల రెండో వారంలో పుతిన్‌తో భేటీకి ముందు ఉక్రెయిన్ అధినేతతో మాట్లాడారు. 'ఉక్రెయిన్‌కు సంబంధించి ఇటీవలి పరిణామాలపై జెలెన్‌స్కీతో మాట్లాడి, ఆయన అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ వివాదాన్ని వీలైనంత త్వరగా, శాంతియుతంగా పరిష్కరించడంపై భారత్ స్థిరమైన వైఖరి గురించి తెలియజేశారు. యుద్ధం ముగింపు విషయంలో సాధ్యమైన సహకారాన్ని అందించేందుకు, ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు భారత్ కట్టుబడి ఉంది' అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. తామిద్దరం కీలక అంశాలపై వివరంగా చర్చించినట్లు జెలెన్‌స్కీ సైతం పేర్కొన్నారు. అయినా ఆయన నుంచి భారత్‌పై ప్రతికూల ప్రకటన వెలువడటం గమనార్హం.

## తేజస్వి భార్య ఒక జెర్సీ ఆవులాంటిది!

### సొంతపార్టీ ఎమ్మెల్యే రాజ్ వల్లభ్ యాదవ్ విమర్శలు

**పాట్నా, సెప్టెంబరు 8:** బీహార్‌లో ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) మాజీ ఎమ్మెల్యే రాజ్ బల్లభ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ భార్య రాజశ్రీని ఉద్దేశించి ఆయనచేసిన జెర్సీ ఆవు అని చేసిన వ్యాఖ్య రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. నార్దిగంజ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాజ్ బల్లభ్ మాట్లాడుతూ తేజస్వి యాదవ్‌పై విమర్శలు గుప్పించారు. తేజస్వి యాదవ్ మన కులం అమ్మాయిని పెళ్లి చేసుకుని ఉంటే బాగుండేది. సమాజంలోని ఓ బిడ్డకు మేలు జరిగేది. కానీ ఆయన హర్యానాపంజాబ్ నుంచి ఎవరో ఒకరిని తీసుకొచ్చారు, ఆమె ఓ జెర్సీ ఆవులా ఉందఅని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఆర్జేడీ మహిళావిభాగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నవాడాలో జిల్లా ఆర్జేడీ మహిళా విభాగం అధ్యక్షురాలు రేణుసింగ్ నేతృత్వంలో నిరసన చేపట్టారు. సద్భావనా చౌక్ వద్ద రాజ్ బల్లభ్ యాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రేణు సింగ్ మాట్లాడుతూ.. తేజస్వి భార్య రాజశ్రీని జెర్సీ ఆవు అని పిలవడం ద్వారా రాజ్ బల్లభ్ యాదవ్ కేవలం ఆమెను మాత్రమే కాదు, యావత్ మహిళా లోకాన్నే అవమానించారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం అని హెచ్చరించారు. మహిళల పట్ల అవమానాలను భారతదేశం సహించదంటూ నిరసనకారులు నినాదాలు చేశారు. గతంలో ఆర్జేడీలో ఉన్న రాజ్ బల్లభ్ యాదవ్‌కు వివాదాస్పద చరిత్ర ఉంది. 2016లో బాలికపై అత్యాచారం కేసులో ఆయన జైలుకు వెళ్లారు. దీంతో ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించారు. అయితే, ఇటీవలే పట్నా హైకోర్టు ఈ కేసులో ఆయన్ను నిర్దోషిగా ప్రకటించింది.

## స్థానికుల భుజాలపై ఎక్కి ఎంపి వరద ప్రాంతాల పర్యటన!

**కతిహార్(బీహార్), సెప్టెంబరు 8:** కుండపోత వర్షాలతో బీహార్‌లోని కతిహార్‌జిల్లా అతలా కుతలమైంది. ఎడతెగని వర్షాలవల్ల అక్కడి లోతట్టు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎంపీ తారీఖ్ అన్వర్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడం వివాదాస్పదమైంది. ఎంపీ వరద నీటిలో దిగకపోవడంతో గ్రామస్థులు వీపులపై మోసుకెళ్లిన విడియోలు వైరల్ అయి రాజకీయ పార్టీలకువిమర్శనాస్త్రాలు లభించాయి. అయితే ఆ విమర్శలను కాంగ్రెస్ పార్టీ తోసిపుచ్చింది. ఎంపీకి అస్వస్థతగా ఉండటంతో గ్రామస్థులు మోసుకెళ్లారని వ్యాఖ్యానించింది. తారీఖ్ అన్వర్ కతిహార్ ఎంపీగా వ్యవహరిస్తున్నారు. వరదలు రావడంతో పరిస్థితిని పరిశీలించేందుకు రెండ్రోజులపాటు ఆయన తన నియోజకవర్గంలో పర్యటించారు. అందుకోసం పలు రకాల రవాణా సౌకర్యాలను వినియోగించారు. ట్రాక్టర్, పడవలో వెళ్లి వరద బాధితులను కలిశారు. ఈ సందర్భంగా ఓ చోట బురదగా ఉండటంతో గ్రామస్థులు ఆయనను వీపులపై మోసుకెళ్లారు. దీనిపై రాజకీయ విమర్శలు వచ్చాయి. ఈ వీడియోపై కతిహార్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సునీల్ యాదవ్ స్పందించారు. ఎంపీ అన్వర్‌కు ఆరోగ్యం బాగాలేదు కాబట్టే గ్రామస్థులు మోసుకెళ్లారనిచెప్పారు. తాము ట్రాక్టర్, బోటు, బైకులపై గ్రామాల్లో పర్యటించామని తెలిపారు. ఒకచోట బురద కారణంగా తాము ప్రయాణిస్తున్న ట్రక్ నిలిచిపోయిందని, అక్కడి నుంచి

## సంక్షిప్తంగా..

### ముంబయి బీచ్‌లో అక్షయ్, సిఎం భార్య క్లీన్ అండ్‌గ్రీన్



**ముంబయి, సెప్టెంబరు 8:** గణేశ్ నిమజ్జనం అనంతరం ముంబైలోని సముద్ర తీరాలు చెత్తతో నిండిపోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృత ఫడ్నవీస్ స్వయంగా చెత్తను తొలగించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం ఈ క్లీన్ అండ్‌గ్రీన్ వీడియో సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మహారాష్ట్రలో అత్యంత వైభవంగా జరిగే గణేశ్ ఉత్సవాల అనంతరం, ముఖ్యంగా అనంత చతుర్దశి రోజున, జుహు, గిర్గావ్ వంటి ప్రధాన బీచ్‌లలో నిమజ్జనం పెద్ద ఎత్తున జరుగుతుంది. దీనివల్ల విగ్రహాల అవశేషాలు, పూలు, ఇతర పూజా సామగ్రితో తీర ప్రాంతాలు కలుషితమవుతాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు దివ్య ఫౌండేషన్, బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కలిసి జుహు బీచ్‌లో ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ క్లీనింగ్ డ్రైవ్‌లో అక్షయ్ కుమార్, అమృత ఫడ్నవీస్‌తో పాటు బిఎంసీ కమిషనర్ డాక్టర్ భూషణ్ గగ్రాని కూడా పాల్గొన్నారు.

### భారత్‌లో పర్యటిస్తున్న ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ భారత పర్యటనకు రానున్నారు. సోమవారం నుంచి మూడు రోజులపాటు బెజలెల్ స్మోట్రిచ్ భారత్‌లో పర్యటిస్తారని భారత విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. రెండు దేశాల మధ్య కొంత కాలం నుంచి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాలనే విషయంలో చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నాయి. ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి భారత పర్యటన సందర్భంగా భారత్‌ఇజ్రాయెల్ 'ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పై సంతకం చేసే అవకాశం ఉంది. ఇరుదేశాల మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం దిశగా అడుగులు పడనున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. పర్యటనలో భాగంగా స్మోట్రిచ్ గాంధీనగర్‌లోని భారతదేశ ప్రపంచ ఆర్థికసేవల కేంద్రాన్ని సైతం సందర్శించనున్నారు. బెజలెల్ స్మోట్రిచ్,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌లతో భేటీ కానున్నట్లు అధికారులు చెప్పారు.

### ట్రంప్ ఆనాటి తీరును ఎన్నటికీ మరువలేం: శశిథరూర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌తో సంబంధాలపై సానుకూలంగా మాట్లాడటం, ప్రధాని నరేంద్రమోడీ వెంటనే స్పందించడంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలుచేసారు. ప్రధాని మోడీ త్వరగానే స్పందించినప్పటికీ రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన తీవ్రమైన మరమ్మతులు మిగిలే ఉన్నాయని అన్నారు. భారత్ విషయంలో ట్రంప్ తన స్వరాన్ని తగ్గించడాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నామని థరూర్ చెప్పారు. భారతీయులు ఎదుర్కొన్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుంటే ట్రంప్‌వల్ల కలిగిన బాధను, అవమానాన్ని త్వరగా మర్చి పోలేమని అన్నారు. అధ్యక్షుడు, ఆయన సిబ్బంది చేసిన అవమానాలు చాలా ఉన్నాయని తెలిపారు. ట్రంప్ పాదరస స్వభావం కలిగిన వ్యక్తని థరూర్ అభివర్ణించారు. 'ప్రధాని నరేంద్రమోడీ చాలా త్వరగా స్పందించారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం అనే ప్రాథమిక సంబంధం గురించి విదేశాంగ మంత్రి కూడా నొక్కి చెప్పారు.

### సల్మాన్‌ఖాన్ ఒక గూండా : అభినవ్ కశ్యప్

**ముంబయి, సెప్టెంబరు 8:** బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్‌పై దబాంగ్ చిత్ర దర్శకుడు అభినవ్ కశ్యప్ సంచలన ఆరోపణలు చేశారు. సల్మాన్ ఖాన్ ఒక గూండా అని, అతడో చెడ్డ వ్యక్తి అని తీవ్ర వ్యాఖ్యలు చేయడం పరిశ్రమలో కలకలం రేపుతోంది. ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అభినవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. సల్మాన్‌కు నటనపై ఏమాత్రం ఆసక్తి లేదు. గత 25 ఏళ్లుగా అదే పరిస్థితి. షూటింగ్‌కు వచ్చి మనకు ఏదో మేలు చేస్తున్నట్టు ప్రవర్తిస్తాడు. నటన కంటే ఒక సెలబ్రిటీగా వచ్చే పవర్‌ను ఎంజాయ్ చేయడానికే ఎక్కువ ఇష్టపడతాడు. అతడు ఒక గూండా. దబాంగ్ సినిమాకు ముందు ఈ విషయం నాకు తెలియదు. సల్మాన్ ఒక మర్యాద లేని, చెడ్డ మనిషి అని తీవ్రంగా విమర్శించారు. సల్మాన్ కుటుంబంపైనా ఆయన ఆరోపణలు చేశారు.

# ఆదిలాబాద్ సిమెంటు ప్లాంటును పునరుద్ధరించాలి



హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: ఖాయిలా పడిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆదిలాబాద్

## సిసిఐ ఉన్నతాధికారులతో ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

ప్లాంటును పునరుద్ధరించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ పరిశ్రమను తిరిగి నడిపిం చాలని సిఎం రేవంత్‌రెడ్డి, తానూ పలు సందర్భాల్లో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి హెచ్ డి కుమారస్వామిని కలిసి కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. సోమవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిసిఐ సిఎండి సంజయ్ బంగా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులతో నిర్వహిం చిన ఉన్నత స్థాయి సమావేశంలో పునరుద్ధరణ ప్రతిపాదనలపై శ్రీధర్ బాబు చర్చించారు. ప్లాంటును ఆధునిక యంత్రాలతో పునరు ద్ధరిం చడానికి రూ. 2 వేల కోట్లు అవసరమవు తాయని సిఎండి చెబ్తున్నారని, అది జరిగితే మూడు వేల మందికి ఉపాధి దొరుకుతుందని శ్రీదర్ బాబు తెలిపారు. వెనకబడిన ఆదిలాబాద్ జిల్లాలోని ఈ భారీ పరిశ్రమను పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వమే రివైవ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో కోరారని తెలిపారు. కేంద్రం ప్రతిపాదిస్తున్నట్టుగా ప్లాంటు ప్రైవేటీకరణను (డిస్ ఇన్వెస్ట్ మెంటును) తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పునరుద్ధరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సిసిఐ కోరుతోందని, త్వరలోనే దీనిపైన తమ అభిప్రాయాలను అందచేస్తామని వెల్లడించారు. రెండు వేల ఎకరాల్లో నాణ్యతతో కూడిన సున్నపురాయి గనులు ఉన్నందున ప్లాంటు నిర్వహణ అసాధ్యమేమీ కాదని శ్రీధర్ బాబు చెప్పారు. సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ ముఖ్యకార్యదర్శి ఎన్. శ్రీధర్, గనుల శాఖ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, టిజిఐఐజి ఎండి శశాంక తాండూరు సిసిఐ ప్లాంట్ జిఎం శరద్ కుమార్, సిసిఐ రీజినల్ మేనేజర్ ఉమేశ్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారిలు కూడా సమావేశానికి హాజరై తమ సూచనలను వెల్లడించారు.

# చర్లపల్లి డ్రగ్స్ తయారీ ఫ్యాక్టరీపై సమగ్ర నివేదిక సమర్పించండి

## మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై మరింత గట్టి నిఘా పెట్టాలి

### ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: చర్లపల్లి డ్రగ్స్ తయారీ ఫ్యాక్టరీని క్షేత్రస్థాయిలో పరిశీలించి 24 గంటల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ప్రొహి బిషన్ ఎక్సైజ్‌శాఖ అధికారులను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. డ్రగ్స్ సరఫరాచేస్తున్న నెట్‌వర్క్‌మూలాలు హైదరాబాద్‌లో బయటపడ్డ నేపథ్యంలో కేసు వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. చర్లపల్లి పారిశ్రామిక వాడలో ఓ ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారీ ముడి పదార్థాలను మహారాష్ట్ర పోలీసులు స్వాదీనం చేసుకున్నారని, ఇంత జరుగుతున్నఎక్సైజ్‌శాఖ ఏం చేస్తుందని ప్రశ్నించారు. భవిష్యత్‌లో ఇటువంట ి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, మాదకద్రవ్యాల నియం త్రణకు కార్యచరణను రూపొందించాలన్నారు. మాదకద్రవ్యాల, నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, వినియోగం, రవాణాపై మరింత గట్టి నిఘా పెట్టాలని మంత్రి జూపల్లి అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ నియం త్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల సాగు, తయరీ, రవాణా, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారుల నుంచి విక్రయదారుల వరకు సరఫరా లింకులపై డేగ కన్ను వేసి ఉంచాలన్నారు. ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు, విద్యార్థులు, యువకులను కొందరు గంజాయి స్మగ్లర్లు ఆసరాగా చేసుకున్నారని, ఈ నేపథ్యంలో ఆయా అడ్డాలపై నిఘా పెట్టాలని ఆదేశించారు. ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకో వాలన్నారు. మంత్రి ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ ఖురేషీ, రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథం, ఇతర అధికారులు వాగ్దేవి ల్యాబో రేటరీస్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. సమీక్ష సమావేశంలో ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, ఎక్సైజ్ శాఖ కమిషనర్ హారికిరణ్, అదనపుకమిషనర్ ఖురేషీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల లగేజీపై రైల్వే మరింత కఠిన నిబంధనలు

హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: దేశంలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తారు. సుదూర ప్రయాణాలంటే అందరూ రైళ్లనే ఎంచుకుంటారు. తమతో పాటు భారీగా లగేజ్‌ను కూడా తీసుకెళ్తుంటారు. అయితే ఇకపై లగేజ్ విషయంలో భారతీయ రైల్వే నిబంధనలను కఠినతరం చేసింది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా లగేజీపై పలు ఆంక్షలను విధించింది. విమానాల్లో మాదిరిగానే రైల్వే స్టేషన్లలోనూ ఇకపై బ్యాగేజీ తనిఖీలు తప్పనిసరిగా జరుగుతాయని వెల్లడించింది. అలాగే ప్రయాణించే తరగతులను బట్టే లగేజీలను అనుమతిస్తారు. క్లాసుల వారీగా లగేజీలను కేటాయించారు. ఫస్ట్ క్లాస్ ఏసీ భోగీలో ప్రయాణించే ఒక్కో వ్యక్తి తమతో పాటు 70 కిలోల వరకు ఉచితంగా తీసుకెళ్లవచ్చు. అలాగే సెకెండ్ ఏసీలో ప్రయాణించే వ్యక్తి 50 కిలోలు, థర్డ్ ఏసీలో ప్రయాణించే వ్యక్తి తనతో పాటు 40 కిలోలు తీసుకెళ్లవచ్చు. ఇక, స్లీపర్‌క్లాస్‌లో ప్రయాణించే వ్యక్తి 40 కిలోలకు మించి లగేజీని తీసుకెళ్లకూడదు. ఇక జనరల్ భోగీలో ప్రయాణించే వ్యక్తులు కేవలం 35 కిలోల లగేజీని మాత్రమే తనతో తీసుకెళ్లాలి. పరిమితులు దాటితే అదనంగా చెల్లించాలని రైల్వే అధికారులు ప్రకటించారు.

# బిసి రిజర్వేషన్లు అమలుచేయలేక బిజెపిపై నెపం ఎందుకు?

## కాంగ్రెస్‌ను నిలదీసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు



హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ బిసి రిజర్వేషన్లు అమ లు చేయలేక బిజెపిపై, కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టడం ఏమిటని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్‌రావు ప్రశ్నించారు. బిజెపిపై నెపం నెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. బిసిలకు ఏమీ చేయని కాంగ్రెస్ నాయకులు తమ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. వాస్తవానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి సామాజిక వర్గానికి 42శాతం రిజర్వేషన్లు నిజంగా ఇవ్వాలంటే, అది న్యాయపరమైన ప్రక్రియను పాటిస్తూ, చిత్తశుద్ధితో మాత్రమే సాధ్యమయ్యేదని అన్నారు. 42శాతం బిసి రిజర్వేషన్లను అమలు చేయాలంటే 2018 పంచాయతీ రాజ్ చట్టం (సెక్షన్ 285) సవరణ చేయాల్సి ఉందని, కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు దీనిని అర్థం చేసుకోలేకపోయారని అన్నారు. బిజెపి బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకం అంటూ విమర్శించారు. సెక్షన్ 285 సవరణ లేకుండా రిజర్వేషన్లు అమలు చేయలేమని, ఈ సందర్భంలో, గతంలో సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం 50శాతం క్యాప్ మించరాదు అని కూడా స్పష్టంగా తీర్పునిచ్చిందన్నారు. 22 నెలల ఆలస్యం తర్వాత, కాంగ్రెస్ ప్రభుత్వం తాము చేసిన తప్పును గ్రహించి, చివరికి బిజెపి ఇచ్చిన సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని, ఇటీవల అసెంబ్లీ సమావేశంలో సెక్షన్ 285 సవరణ చేసి మళ్లీ రెండోసారి బిల్లు తీసుకొచ్చింది. కానీ, ఈ చట్ట సవరణ గతంలో ఎందుకు చేయలేదు? అంటూ ప్రశ్నించారు. ఇన్ని రోజులు ఎందుకు ఆలస్యం చేశారు? కాంగ్రెస్ పార్టీలో కపిల్ సిబల్ వంటి అనేక న్యాయ నిపుణులు ఉన్నారు. వారిని ఎందుకు సంప్రదించలేదు? లేదా న్యాయపరమైన ప్రక్రియ కోసం న్యాయనిపుణుల సలహాలను ఎందుకు తీసులేదన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ చేసింది బిసి డిక్లరేషన్ కాదని, బిసిలకు చేసింది ద్రోహం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిజంగా చట్టబద్ధతను పాటించాలనుకునేవాళ్లైతే, ఎందుకు 22 నెలలు ఆలస్యం చేసింది? అన్నారు.

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగిసి ఏడాదిన్నర గడిచింది. అయినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా ఆలస్యం చేయడం దారుణం అన్నారు. దీని ఫలితంగా, తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరగకపోవడంతో, 73వ మరియు 74వ సవరణల ప్రకారం స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి రావాల్సిన సుమారు రూ. 1,600 కోట్లు ఆగిపోయాయి, మొత్తంగా సుమారు రూ.3,000 కోట్ల కేంద్ర నిధులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదట అసెంబ్లీ సమావేశాల్లో 2018 పంచాయతీ రాజ్ యాక్ట్ (సెక్షన్ 285) సవరణను చేసి, బిల్లు ఆమోదం తర్వాత గవర్నర్ వద్దకు పంపించాల్సి ఉండేది. కాని అనేక పరిణామాల అనంతరం ఇటీవల మళ్లీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించిన రెండోసారి బిల్లు పాస్ చేయించి గవర్నర్ వద్దకు పంపించారు. ఇప్పుడు గవర్నర్ వద్ద కేవలం 60 రోజుల సమయం మాత్రమే ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం సమయం మించిపోతుందంటున్నారు. తెలంగాణలో బిసిలకు న్యాయం జరగాలంటే, బిజెపి ప్రభుత్వమే మార్గమన్నారు.

# నేత్రదానానికి టిజిఎస్‌ఆర్‌టిసి తోడ్పాటు

## ఆర్‌టిసి బస్సుల్లో ఉచితంగా కార్నియాల తరలింపు

## సరోజినిదేవి కంటి ఆస్పత్రితో ఎంఒయు

హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: సామాజిక బాధ్యతలో భాగంగా నేత్ర దానానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిజిఎస్ఆర్‌టిసి) తోడ్పాటు అందిస్తోందని సంస్థ ఎండి విసి సజ్జనార్ తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సేకరించిన నేత్రాలను ఉచితంగా ఆర్‌టిసి బస్సుల్లో హైదరాబాద్‌కు తరలించాలని నిర్ణయించినట్టు తెలిపారు. నెట్‌వర్క్ టు సైట్ పేరుతో సరోజిని దేవి కంటి ఆసుపత్రితో ఆర్‌టిసి అవగాహన ఒప్పందం(ఎంవోయు) చేసుకుంది. హైదరాబాద్ మెహిదిపట్నంలోని సరోజిని దేవి కంటి ఆసుపత్రి ప్రాంగణంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఒప్పంద పత్రాలపై ఆర్‌టిసి ఎండీ విసి సజ్జనార్.. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి పరస్పరం అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం.. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నేత్రదాతల నుంచి సేకరించిన కార్నియాలను ఆర్‌టిసి బస్సుల్లో ఉచితంగా హైదరాబాద్‌కు పంపిస్తారని.. సేకరించిన కార్నియాలను ఐస్ బాక్స్‌లో భద్రపరిచి ఆర్‌టిసి లాజిస్టిక్స్ కేంద్రాల్లో వైద్య సిబ్బంది అందజేస్తా రని.. వాటిని తమ బస్సుల్లో హైదరాబాద్‌కు ఆర్‌టిసి డ్రైవర్లు తీసుకువస్తారని విసి తెలిపారు. బస్సులు హైదరాబాద్ చేరుకోగానే సరోజిని కంటి ఆసుపత్రి సిబ్బంది వచ్చి వాటిని తీసుకుని.. ఐ బ్యాంక్‌లో భద్రపరుస్తారని తెలిపారు.

పవిత్రమైన ఈ దాతృ త్వ కార్యక్రమంలో తమ సంస్థ భాగస్వా మ్యం కావడం సంతోషంగా ఉందని సజ్జనార్ తెలిపారు. నెట్‌వర్క్ టు సైట్‌పై ఆర్‌టిసి సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. మృతి చెందాక అత్యంత విలువైన అవయవాలను మట్టిపాలు చేసేకన్నా అంధత్వంతో లోకాన్ని చూడలేని వారికి చూపునీయడం గొప్ప కార్య మన్నారు. భారతదేశంలో ప్రతి ఏటా 3 లక్షలకుపైగా మంది నేత్రాల కోసం ఎదురుచూస్తుంటే.. కేవలం 18 వేల మార్పిడిలు మాత్రమే జరుగు తున్నాయని గుర్తుచేశారు. మరణానంతరం నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సరోజిని దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని మాట్లాడుతూ.. ఉచితంగా కార్నియాలను బస్సు ల్లో ఉచితంగా తరలించేందుకు ముందుకు వచ్చిన టిజిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్‌టిసి బస్సుల్లో సురక్షి తంగా కార్నియాలను సరోజిని కంటి ఆసుపత్రికి తీసుకువచ్చి రోగులకు అమర్చుతామని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి ఎండి సజ్జనార్‌సజ్జనర్ నేత్రదాన ప్రతిజ్ఞ చేసి.. నేత్రదాన ప్రతిజ్ఞా పత్రంపై సంతకం చేసి సరోజిని దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదినికి అందజేశారు.

# నేను బిఆర్‌ఎస్‌లోనే ఉన్నా.. అభివృద్ధి కోసం అన్ని పార్టీలతో ఉంటా

## పార్టీ సభ్యత్వానికి నేను రాజీనామా చెయ్యలేదు!

### సంచలన వ్యాఖ్యలు చేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సంచలనమైన వ్యాఖ్యలు చేశారు. నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, అభివృద్ధి కోసం అన్ని పార్టీలతో ఉంటానని ఆ పార్టీ సభ్యత్వానికి నేను రాజీ నామా చేయలేదని, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పొందలేదని ముఖ్యమంత్రిని కలవడానికి కారణం కేవలం వరదల వలన దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరేందుకేనని వ్యాఖ్యలు చేశారు. దాంతో ఈ వ్యాఖ్యలు ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడుగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మొదట ఆయనతోనే వైఎస్సార్‌సీపీ, ఆ తరువాత బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనూహ్య రాజకీయ పరిస్థితుల దృష్ట్యా పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా ఆయనతోనే ఖమ్మంలో జరిగిన ప్రత్యేక వేదికపై రాహుల్‌గాంధీ చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆ తరువాత కాంగ్రెస్‌లో ఉంటే ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఉండదని తెల్లం వెంకట్రావు వెంటనే బిఆర్ఎస్ పార్టీవైపు జంప్ చేశారు. తెల్లం వెంకట్రావును తమ పార్టీలోకి ఆహ్వానించి అభ్యర్థిగా తెల్లం పేరు ను ప్రకటిస్తే బిఆర్ఎస్ పార్టీని భద్రాచలం నియోజకవర్గంలో గెలిపిం చుకున్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ఆయన సమక్షంలో మరలా డా.తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ కండువాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా కప్పుకున్నారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం తెల్లం వెంకట్రావుతోపాటు బీఆర్ఎస్ పార్టీ బీ -ఫామ్‌పై గెలిచి పార్టీ ఫిరాయించిన మరో 9 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ మొదట హైకోర్టును ఆశ్రయించారు. హై కోర్టును నుంచి బీఆర్ఎస్ పార్టీకు అంత సానుకూలత లభించకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

**తెల్లంది నరంలేని నాలుకంటూ పలువురు మండిపాటు**

నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే భద్రాచలం నియోజకవర్గ అభివృద్దే ఎజెండాగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వెల్లడించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు .. నరం లేని నాలుక వలె నేడు ఈ విధంగా మాట్లాడడ మేమిటని పలువురు రాజకీయ విశ్లేషకులు, ప్రజలు మండిపడుతున్నారు.

# కాళోజీ కథల పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి జూపల్లి



హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: తెలంగాణ సాహిత్య ఆకాడమీ ఆధ్వర్యంలో ప్రచురించిన పద్మభూషణ్ కాళోజి నారాయణరావు రచించిన కథల పుస్తకాన్ని సోమవారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్ పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో కాళోజి సాహిత్యానికి చేసిన కృషిని ఆయన కొనియాడారు. నా గొడవ అనే పుస్తకంలో ఆయన రాసిన కవిత్వమే కాకుండా సాహిత్యం లోని అనేక అంశాలను ఆయన స్పృశించారని, తెలంగాణ భాషకు ఆయన చేసిన కృషి కూడా గొప్పదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకోవడం ఎంతో శుభ సూచకమని, ఇంతటి గొప్ప సాహిత్యవేత 111వ జన్మదిన సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో కాళోజీ కథల పుస్తకాన్ని తీసుకురావడాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలా చారి, కవి యాకుబ్ , ఈమని శివనాగిరెడ్డి, ముచ్చర్ల దినకర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# నేటి నుంచి అఖిలభారత జైళ్ల విభాగాల డ్యూటీమీట్

## టిఎస్‌పిఎలో ప్రారంభించనున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: అఖిల భారత జైళ్ల విభాగాల ఏడవ డ్యూటీ మీట్ మంగళవారం ప్రారంభం కానుంది. శివార్లలోని హిమా యత్ సాగర్‌లో గల రాష్ట్ర పోలీసు అకాడమిలో మూడు రోజులపాటు జరగనున్న ఈ డ్యూటీ మీట్‌ను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించ నున్నారు.

ఈ డ్యూటీ మీట్‌లో 20కి పైగా అంశాలలో దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన జైళ్ల శాఖ అధికారులు, సిబ్బంది పోటీ పడుతున్నారు.

రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి రవిగుప్తా, డిజిపి జితేందర్, జైళ్ల శాఖ డిజి సౌమ్యా మిశ్రా సహా ఆయా రాష్ట్రాల జైళ్ల శాఖ ముఖ్యఅధికారులు పాల్గొనున్నారు.

ఈ డ్యూటీ మీట్‌లో మొత్తం 1300 మంది పాల్గొంటున్నారు. డ్యూటీ మీట్ పురస్కరించుకుని రూపొందించిన లోగోను రాష్ట్ర జైళ్ల శాఖ డిజి సౌమ్యా మిశ్రా సోమవారం పో లీసు అకాడమిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాలకు చెందిన జైళ్ల శాఖ అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా పెరేడ్ నిర్వహించారు.

## సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో

# టెట్‌పై ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలి

### ప్రభుత్వానికి టిఆర్‌టిఎఫ్ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)పై సుప్రీంకోర్టు జారీ చేసిన తీర్పు నేపథ్యంలో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టిఆర్‌టిఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ విజప్తి చేశారు. ఉపాధ్యాయులకు టెట్ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దరిమిలా లీగల్ సెల్‌తోపాటు ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి గౌరవ యోగితా రాణా, పాఠశాల విద్యా డైరక్టర్‌కి ప్రాతినిధ్యం చేసినట్లు కటకం రమేష్ తెలిపారు. టెట్ నిబంధనల కన్నా ముందు నియామకమైన ఉపాధ్యాయులకు గతంలో ఎన్‌సిటిఈ ఇచ్చిన మినహాయింపు, రాష్ట్ర ప్రభుత్వం 2011లో ఇచ్చిన 51 జీవో పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైతే రివ్యూ పిటిషన్ దాఖలు చేయడానికి పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు తీర్పు పరిశీలించి తగు చర్యలు తీసుకోవడానికి, ఉపాధ్యాయ వర్గానికి కూడా ఒక సమాచారాన్ని ఇచ్చేందుకు ఈ సమావేశం ఉపయుక్త కరంగా ఉంటుందన్నారు. విద్యాశాఖ లీగల్ సెల్, ఉపాధ్యాయ సంఘాలతో విద్యా శాఖ అధికారులు సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# చెట్ల నరికివేతపై ఫారెస్టు అధికారుల కొరడా

### ఉల్లంఘించిన వారికి రూ.20 లక్షలు జరిమానా

హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: కూకట్‌పల్లి పరిధిలోని గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ ఆవరణలో గల చెట్ల నరికివేతపై అటవీ అధికారులు భారీఎత్తున జరిమానా విధించారు. గతవారం ఆ కంపెనీ పరిధిలో చెట్లు నరికివేతపై స్థానికులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. దీనిపై విచారణ చేపట్టిన అటవీ అధికారులు అనుమతులు లేకుండా చెట్ల నరికివేతపై సదరు యాజమాన్యానికి 20 లక్షల రూపాయల జరిమానాను విధించారు.. సోమవారం యాజమాన్యం అటవీ శాఖకు 20 లక్షల రూపాయలను చలాన్ రూపంలో చెల్లించిందని మేడ్చల్ జిల్లా అటవీఅధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరూ చెట్లు నరికివేతకు పాల్పడవద్దని జరిమానాతో పాటుగా కేసు కూడా నమోదు చేస్తామని, హెచ్చరించారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, గణేష్‌చారి, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరులు

# బిసి రిజర్వేషన్లు పెంచాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

హైదరాబాద్, సెప్టెంబరు 8,ప్రభాతవార్త: బిసిలకు విద్యా ఉద్యోగ రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని దసరా పండుగ లోపు బీసీ రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే పండుగ తర్వాత లో లక్షలాది మందితో బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభను నిర్వహిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈమేరకు సోమవారం బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత 22 నెలలుగా బీసీలు రిజర్వేషన్లు పెంచాలని పోరాటం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని, బీసీ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో చేర్చేది లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అంటుంటే ఇంకొక వైపు ను బూచిగా చూపిస్తూ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లు రిజర్వేషన్లు పెంచకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బిసి రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు మద్దతు ప్రకటిస్తున్న రాజకీయ పార్టీలు వాటి ఆమోదం కోసం చివరి వరకు కృషి చేయడం లేదని రాజకీయ ఎజెండా తోని పని చేస్తున్నారే తప్ప బీసీ రిజర్వేషన్లపై ఏ రాజకీయ పార్టీ చిత్తశుద్ధితో వ్యవహారించడం లేదని ఆయన మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లు పెంచాలని ఇప్పటివరకు పార్టీలను నేటి వరకు గదుమ పట్టుకుని అడిగామని, ఎవరిని దేహి అని అడిగేది లేదని నిలదీయడాని దసరా తర్వాత పోరాటాలకు పురిటి గడ్డ అయినా భువనగిరిలో లక్షల మందితో బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభను నిర్వహించి రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న రాజకీయంగా పార్టీలను భూస్థాపితం చేస్తామని ఆయనే హెచ్చరించారు.

# రీజినల్ రింగ్ రోడ్డుకు భూములు ఇచ్చేది లేదు

## హెచ్‌ఎండిఎ కార్యాలయం ముందు బాధితుల ధర్నా

హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), సెప్టెంబరు 8, ప్రభాతవార్త: అమీర్‌పేట మైత్రీవనంలో ఉన్న స్వర్ణ జయంతి కాంప్లెక్స్ లోని హెచ్‌ఎండీఏ ఆఫీస్ వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. సోమవారం రీజనల్ రింగ్ రోడ్డుకు తమ భూములు ఇవ్వబోమంటూ బాధితులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. తక్కువ ధరలకు తమ భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. చౌటుప్పల వద్ద పాట అలైన్‌మెంట్ అమార్చారని, దానినే కొనసాగిచాలని డిమాండ్ చేశారు. తమ భూముల జోలికి రావద్దంటూ నినాదాలు చేస్తూ హెచ్‌ఎండీఏ ఆఫీస్ వద్ద బారీగా గుమిగూడి ఆందోళన చేపట్టిన రీజినల్ రింగ్‌రోడ్డు బాధితులు, ఇటీవలే రీజినల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్‌కు సంబంధించిన ప్రైమరి



మైత్రీ వనం చౌరస్తా దగ్గర రోడ్డుపై ధర్నా చేస్తున్న రైతులు

నోటిఫికేషన్ రిలీజ్ చేసిన హెచ్‌ఎండీఏ అలైన్ మెంట్ విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 15 లోపు తెలపాలని కోరిన అధికారులు దీంతో హెచ్‌ఎండీఏ అఫీస్ వద్దకు చేరుకొని రైతులు మా భూములు ఇవ్వ బోమంటూ అందోళనకు దిగారు. ఇటీవల రీజినల్ రింగ్‌రోడ్డు అలైన్ మెంట్ కోసం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ హెచ్‌ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ అలైన్ మెంట్ 8 జిల్లాలు, 33 మండలాలు, 163 రెవెన్యూ, పంచా యతీలకు విస్తరించగా, డిజిటల్ మ్యాప్‌లు, సర్వే నెంబర్లను హెచ్ ఎండీఏ అఫీషియల్ వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ప్రజలు, సంస్థలు 15 సెప్టెంబర్‌లోపు ఏమైనా అభ్యంత రాలు, సూచనలు ఉంటే హెచ్‌ఎండీఏ కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని కోరారు. దీని తర్వాత హెచ్‌ఎండీఏ చివరి నోటిఫికేషన్‌ను విడుదల చేస్తుంది. రైతులు ప్రాణం పోయినా రీజినల్ రింగ్ రోడ్డుకు భూములు ఇవ్వబోమంతూ ప్లా కార్డులో మైత్రీ వనంలోని హెచ్‌ఎండీఏ అఫీస్ వద్ద రైతుల ధర్నా నిర్వహించారు. రీజినల్ రింగ్ రోడ్డుకు పచ్చని పంటపోలాలను లాక్కుంటున్నారని, పంట పోలాల నుంచి కాకుండా ఇంతకు ముందు సర్వే జరిపిన విధంగానే భూములను రింగ్ రోడ్డుకు కెటాయించాలని, దక్షిణ తెలంగాణలోని 7 జిల్లాలోని గ్రామాలరైతుల బారీగా ధర్నా నిర్వహించారు. ఈ మేరకు ఎస్.అర్.నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి జోక్యం చేసుకొని రైతులకు నచ్చజెప్పి రోడ్డుపై నుండి పంపించే ప్రయత్నం చేశారు. అనిల్‌కుమారుకు పోక్సో చట్టం కింద మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమాన విధించిన కోర్టు సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: సనత్ నగర్ శ్రీనివాస్‌లు తెలిపిన వివరాల ప్రకారం సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బోరబండా వివేకానందనగర్ కాలనీలో నివాసం ఉండే లింగంపల్లి అనీల్ కుమార్ తండ్రి ఎల్.నర్సింహ్మా (42)కు కూకట్‌పల్లి కోర్టులో పోక్సో చట్టం కింద 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 10వేల రూపాయలు జరిమానా విధించినట్లు సనత్ నగర్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# రాహుల్‌గాంధీ ప్రధాని కావడం దేశానికి అవసరం

## ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమానికి రూ. 99,529 వేల కోట్లు ఖర్చు పెట్టాం

### కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని కవితమ్మ స్పష్టంగా చెప్పింది

### పిసిసి విస్తృతస్థాయి సమావేశంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం దేశానికి అత్యంత అవసరమని, ఆయనను ప్రధానమంత్రి చేయడానికి బూత్‌లెవల్ కార్యకర్త నుంచి మొదలు కొని టిపిసిసి చీఫ్ వరకు అంతాద కలికట్టుగా ఒక జట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంకు ఆయన ముఖ్య అతిథిగాహాజరై మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్, సంతోష్ దోచుకున్నారని ఆ వాస్తవాలను తీసేందుకే కాళేశ్వరం అంశాన్ని సిబిఐ కి అప్పగించాం అన్నారు. హరీష్ కు రెండవసారి ఇరిగేషన్ శాఖ అందుకోసమే ఇవ్వలేదని కవితమ్మ చెప్పడం ద్వారా దోపిడీ జరిగిందని కెసిఆర్ కుటుంబ సభ్యులే ధృవీకరించారని ఆయన స్పష్టం చేశారు. గోదావరిపై శ్రీపాద ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ, దేవాదుల, నిజాంసాగర్ అన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే చేపట్టిందని అవి చెక్కుచెదరకుండా ఉన్నాయని బిఆర్ఎస్ లక్ష కోట్లతో చేపట్టిన కాళేశ్వరం మాత్రం అవినీతిదాహం తీర్చడంతో కృంగిపోయిందని భట్టి ఆవేదన చెందారు. కృష్ణానదిపై నాగార్జున సాగర్ శ్రీశైలం జూరాల వంటి అన్ని ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే నిర్మించాం 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ కృష్ణ నదిపై ఒక్క ప్రాజెక్టు కట్టలేదు ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వలేదు అన్నారు .ఏడాది కాలంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం 30 వేల ఉద్యోగాలు ప్రాసెస్ లో ఉన్నాయి ఇవి కాకుండా ప్రైవేట్ రంగంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ జరుగుతుందని వివరించారు.తెలంగాణ అంటే నగర రాజ్యం హైదరాబాద్ మహానగరం అభివృద్ధికి ప్రతి సంవత్సరం పదివేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అన్నారు. హైదరాబాద్ సమీపంలోని జిల్లాలను కలుపుతూ రీజనల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు కేవలం సంక్షేమ కార్యక్రమాల కోసమే 99,529 కోట్లు ఖర్చు చేశాం.ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాం అన్నారు. ఏడాది కాలంలో రాష్ట్రంలో 16 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని వివరించారు. బి ఆర్ ఎస్ చేసిన తప్పిదాలు, మనం చేసిన మంచి పనులతో బి ఆర్ ఎస్ పార్టీ కకా వికలం అవుతుంది, టిఆర్ఎస్ పార్టీ ఒకటా? రెండా? ఎన్ని ముక్కలు అవుతుందో తెలియని పరిస్థితి నెలకొందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. టిఆర్ఎస్ ను అధికారం నుంచి తొలగించడం సాధ్యం కాదు అన్నారు కానీ కాంగ్రెస్ కార్యకర్తలు చేసి చూపించారని తెలిపారు.

**పాతవారికి 80 శాతం పదవులు ఇస్తాం:**

**రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్**

టిపిసిసి విస్తృత స్థాయి సమావేశాలు జిల్లాలో నిర్వహించేలా ప్లాన్ చేస్తామని ఎఐసిసి తెలంగాణ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ తెలిపారు. తెలంగాణ ప్రతి కమిటీలో సోషల్ జస్టిస్‌కు అనుగుణంగా ఎంపిక చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా కొనసాగుతున్న 80శాతం పాత వారికి పదవులు ఇచ్చామని ఆమె తెలిపారు. మిగిలిన 20 శాతం కొత్త వారికి అవకాశం కల్పించామని అన్నారు. తెలంగాణ మోడల్ ను దేశ వ్యాప్తంగా అమలు చేసేందుకు కష్టతరమైన సరే కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని ఆమె అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని పార్టీ యోచిస్తోందని ఆమె తెలిపారు.

**మోడీకి 2029లో పరాభవం తప్పదు :**

**పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్**

2029 లో నరేంద్ర మోడీకి పరాభవం తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాల వారు బిసి రిజర్వేషన్లు కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని ఆదేశించారు దేశం ఆశ్చర్యపోయేలా సంక్షేమ పథకాలు అమలుచేస్తూ దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ నిలిచిందని చెప్పుకున్నారు. ఉచిత బస్సు మొదలుకొని సన్నబియ్యం వరకు చరిత్రాత్మక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ప్రకటించారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కుల సర్వే పారదర్శకంగా నిర్వహించారని తెలిపారు.



## మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికితను అభినందించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 8:** మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికిత తనిపర్తిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చికిత తనిపర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. కెనడాలో జరిగిన 2025 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరఫున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళగా చికిత తనిపర్తి రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో సీఎంను ఆమె కలిశారు. ఒలింపిక్స్‌లో పతకం సాధించేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహకారం అందిస్తామని చికితకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఇటీవల చైనాలో షాంఘైలో జరిగిన సీనియర్ వరల్డ్ కప్ జట్టు రజత పతకాన్ని ఆమె సాధించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు, శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, రాజేందర్‌రావు తదితరులు చికిత వెంట ఉన్నారు.

## నియోపోలిస్ ట్రంపెట్ ఇంటర్‌చేంజ్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 8:** కోకాపేట వద్ద నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్‌ను సోమవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హెచ్ఎండీఏ నిర్మించిన నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాన్ని ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్ట్ చేస్తూ ట్రంపెట్‌ను నిర్మించారు. నియో పోలిస్ ప్రాంతంలో భారీగా రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయి. దీంతో నియోపోలిస్, కోకాపేట ప్రాంతంలో భారీగా ఐటి కంపెనీలు తరలి రానున్నాయి. ఫ్యూచర్ ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్రంపెట్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ ట్రంపెట్ జంక్షన్‌తో మోకిల, శంకర్‌పల్లి ప్రాంతాలకు ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. నియో పోలిస్ నుంచి ట్రంపెట్ ద్వారా 20 నిమిషాల్లో ఎయిర్ పోర్ట్ చేరుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. అలాగే నియోపోలిస్ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలికి ఈజీగా కనెక్టివిటీ ఉంటుందని పేర్కొంటున్నారు. ఓఆర్ఆర్‌కు కనెక్ట్ చేసేందుకు నియోపోలిస్ వద్ద ట్రంపెట్‌కి రెండు చోట్ల టోల్ గేట్స్ ఏర్పాటు చేశారు.

## హింసకు నైతిక బాధ్యతగా నేపాల్ హోంమంత్రి రాజీనామా

**ఖాట్మండు, సెప్టెంబరు 8:** నేపాల్‌లో సోషల్‌మీడియాపై నిషేధం ప్రకటించడంతో అక్కడ ప్రజ్వరిల్లిన హింస అంతా ఇంతా కాదు. సుమారు 20 మందికిపైగా గాయపడ్డారు. 300 మందికిపైగా తీవ్ర గాయాల పాలయ్యారు. నేపాల్‌హోంమంత్రి రమేష్ లేఖక్ నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామాచేసారు. కేబినెట్ సమావేశం సందర్భంగా హింసను కట్టడిచేయలేని నైతిక బాధ్యతకు రాజీనామాచేస్తున్నట్లు తెలిపారు. అలాగే పదులకొద్దీ మాతృభూమి యువత నేలకొరిగారని, వందలాది మంది తీవ్రగాయాలు పాలయిన అంశం తనను కలిచివేసిందని, అందుకే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## 99.30% అక్షరాస్యతతో దేశంలోనే నంబర్ 2 హిమాచల్‌ప్రదేశ్

**సిమ్లా, సెప్టెంబరు 8:** స్వాతంత్రం వచ్చేనాటికి ఈరాష్ట్రంలోకేవలం ఏడుశాతం మాత్రమే అక్షరాస్యులున్న రాష్ట్రం ఇది. హిమాలయ రాష్ట్రంగా పేరుపొందిన హిమాచల్‌ప్రదేశ్‌లో 2025 నాటికి 99.30శాతం అక్షరాస్యతను సాధించింది. దేశంలో కేరళ తర్వాత అత్యంత భారీగా అక్షరాస్యతను సాధించిన రాష్ట్రంగా రికార్డునమోదుచేసింది. రాష్ట్ర విద్యాశాఖమంత్రి రోహిత్ ఠాకూర్ మాట్లాడుతూ మా రాష్ట్రం 99.30శాతం అక్షరాస్యత సాధించిందని ఇదొక గర్వకారణమని అన్నారు. అంతేకాకుండా ఈ ప్రణాళికలో అభ్యాసకులకు ఆర్థిక అక్షరాస్యత, క్రమశిక్షనను కూడా అలవరిచినట్లు మంత్రి తెలిపారు. చదవడం, రాయడం తెలిస్తే డిజిటల్ అక్షరాస్యత పెరుగుతుందన్న భావనతోనే ప్రతి ఒక్కరిని విద్యవైపు దృష్టిమళ్లించేవిధంగాప్రోత్సహించినట్లు తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా అక్షరాస్యత సాధించిన రాష్ట్రం అని ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు ప్రకటించారు.

## సృష్టి కేసులో ముగ్గురు వైద్యుల సస్పెన్షన్

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ అక్రమ సరోగసీ కేసులో ఏపీ(ఆంధ్రప్రదేశ్)కు చెందిన ముగ్గురు డాక్టర్లపై అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. ప్రధాన నిందితురాలు డా.నమ్రతతో సంబంధాలు కలిగి ఉన్న ముగ్గురిని ఆగస్టు 8న పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఇప్పటివరకు డా.నమ్రతతో సహా మొత్తం 29 మందిని అరెస్ట్ చేయడంతో పాటు కేసును మరింత క్షుణ్ణంగా పరిశీలించేందుకు సీసీఎస్ సిట్‌కు బదిలీ చేశారు.

ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం డా.నమ్రతతో సంబంధమున్న ముగ్గురు డాక్టర్లపై చర్యలు తీసుకుంది. ఆంధ్ర మెడికల్ కాలేజీ అనస్తీషియా డాక్టర్ రవి, గైనకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఉషాదేవి, శ్రీకాకుళం మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. విద్యుల్లతపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ సంబంధిత శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.



## అంగన్‌వాడీలకు ఆహార సరఫరాలో అంతరం తగదు

### త్వరలో అల్పాహార పథకం

### మహిళా, శిశు సంక్షేమ మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పాలతో సహా ఎక్కడా ఫుడ్ గ్యాప్ లేకుండా చూడాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మంత్రి దనసరి అనసూ స్పష్టం చేశారు. హైదరాబాద్ సచివాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గుడ్ల సరఫరాకు సంబంధించి 5 మినహా మిగిలిన 28 జిల్లాల్లో కలెక్టర్లు టెండర్లు ఖరారు చేసినట్లు చెప్పారు. గుడ్ల సరఫరాలో కలర్ కోడింగ్ తప్పనిసరి అమలు చేయాలన్నారు. ప్రతి పది రోజులకు ఒకసారి ఏజెన్సీలు గుడ్లు సరఫరా చేయాలని సూచించారు. లేనిపక్షంలో కాంట్రాక్టులను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఇక అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం త్వరలో బ్రేక్‌ఫాస్ట్ స్కీం ప్రారం భించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని 1,261 అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించి, నవంబర్ 19 లోపు పూర్తి చేయా లని పేర్కొ న్నారు. స్థానిక కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతే నిర్మాణ బాధ్యతలను ఏజెన్సీలకు అప్పగించాలని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో బల్లలు, సిబ్బంది యూనిఫాంలు, చిన్నారుల యూనిఫాంలు తక్షణం సరఫరా చేయాలన్నారు.

## కమర్షియల్ టాక్స్, గనుల శాఖల రాబడుల్లో పెరుగుదల

### డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 8:** కమర్షియల్ టాక్స్ శాఖలో 4.7శాతం, మైన్స్ శాఖలో 18.6 శాతం పెరుగుదల కనిపిస్తున్నది ఇతర శాఖల్లో ఆదాయ సమీకరణలో వెనుకబాటు కనిపిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఆదాయ వనరుల సమీకరణ సబ్ కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కమిటీ సభ్యులు, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. భారీ సాగునీటి ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ పూడిక తీత పనులతో సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుంది, ఇసుక ద్వారా రాష్ట్రానికి ఆదాయం సమకూరుతుందనీ మంత్రి ఉత్తమ్ వివరించారు. మొదట ఒక ప్రాజెక్టులో పూడికతీత కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక తవ్వకం పనులను పూర్తిగా ట్రైబల్ ఏజెన్సీల ద్వారా నిర్వహించాలని మంత్రులు సూచించారు. గిరిజనులకు యంత్ర సామాగ్రి అందుబాటులో ఉండదు ఈ నేపథ్యంలో ఐటీడీఏలోని ఇంజనీరింగ్ విభాగం యంత్ర సామాగ్రి సహాయం అందించాలని మంత్రులు సూచించారు. దీని ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు.ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమల తరలింపునకు మూడు వారాల్లో విధి విధానాలు రూపొందించాలని మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు.

## చర్లపల్లి, నాచారం డ్రగ్స్ కార్ఖానాల్లో ఈగల్, అబ్కారీ, పిసిపి, డ్రగ్స్ కంట్రోల్ అధికారుల తనిఖీ

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన చర్లపల్లి, నాచారం పారిశ్రామిక వాడల్లో రట్టయిన సింథటిక్ డ్రగ్స్ కార్ఖానాను రాష్ట్ర ఈగల్, అబ్కారీ పోలీసులతో పాటు కాలుష్య నియంత్రణ మండలి, డ్రగ్స్ కంట్రోల్ బోర్డు అధికారులు సోమవారం తనిఖీ చేశారు. ఈ రెండు ఫ్యాక్టరీలలో 11.58 కోట్ల మెఫిడ్రిన్ అనే సింథటిక్ డ్రగ్‌తో పాటు దానికి అవసరమయ్యే ద్రవరూపంలోని ముడిసరుకును మహారాష్ట్ర పోలీసులు జప్తు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా ఓలేటి విజయ్ శ్రీనివాస్, తనాజీ రావు అనే నిర్వాహకులతో పాటు మరో 11 మంది కార్మికులను కూడా అరె స్టు చేయడం విదితయే. వాగ్దేవి పేరిట ఏర్పాటైన ల్యాబ్‌లో సింథటిక్ డ్రగ్స్ తయారవుతుందని తేలింది. ఈ ఫ్యాక్టరీ గుట్టును మహారాష్ట్రకు చెందిన ఓ కానిస్టేబుల్ ఇక్కడ కార్మికుడుగా చేరి రట్టు చేయడం సంచలనం రేపింది. ఇందుకోసం అతను రెండు నెలలుగా ఇక్కడ పనిచే స్తూ పూర్తి సమాచా రం సేకరించాడు.

## 100 రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలి



### మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, సెప్టెంబరు 8:** మేడారం అభివృద్ధి పనులు 100 రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మహా జాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. సోమవారం నాడు మేడారం, బాసర ఆల యాల అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.ఈ సంద ర్భంగా మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌లను సీఎంకు ఉన్నతాధికారులు వివరించారు. అలాగే మేడారం అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను సైతం సీఎం రేవంత్ పరిశీలించారు. ఆ తర్వాత ఆదేశాలు జారీ చేశారు. అలాగే పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్‌తోపాటు పార్కింగ్ వసతులు ఉండాలని సూచించారు.

అలాగే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ఏరియాల వారీగా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వారంలో మేడారానికి వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానని అధికారులకు సీఎం రేవంత్ తెలిపారు. అందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ఈ సందర్భంగా సీఎం పలు సూచనలు చేశారు. అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్‌ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని వారికి సీఎం సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గండిపేటకు మీరు తెస్తున్నది కాళేశ్వరం జలాలు కాదా?

### బనకచర్ల కోసమే మేడిగడ్డకు మరమ్మతులు చేయించడం లేదు

### రూ,12వేల కోట్ల డ్రగ్స్ తయారీలో సిఎంకు ముడుపులు ముట్టాయా?

### ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు వేయాల్సిందే: మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 8:** తెలంగాణ కల్పతరువు, కామధేనువు కాళేశ్వరం ప్రాజెక్టే అన్న నిజాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డికి మల్లన్నసాగర్‌కు గోదావరి నీళ్లు ఎక్కడి నుంచే వస్తాయో చెప్పే నీతి, నిజాయితీ,దమ్ము ఉన్నాయా అని ప్రశ్నించారు. తెలంగాణ వర ప్రదాయని కాళేశ్వరంను విఫల ప్రాజెక్టుగా ప్రచారం చేసినందుకు రేవంత్ తో సహా కాంగ్రెస్ నేతలంతా ముందుగాల ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం మీద చెప్పిన అబద్దాలను కప్పి పుచ్చుకోవడానికి మల్లన్న సాగర్ దగ్గర కాకుండా గండిపేట దగ్గర ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నాడని విమర్శించారు. లక్షకోట్ల అవినీతి, కాళేశ్వరం కూలేశ్వరం అన్న ఆరోపణలు చేసిన రేవంత్, ముఖం చెల్లకనే ఇలా చేశారని చెప్పారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో ఎలాంటి స్టోరేజ్ కెపాసిటీలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదన్న కేటీఆర్, తాము మాత్రం కాళేశ్వరం ప్రాజెక్టులో 141 టిఎంసి ల నిల్వ సామర్థంతో 15 రిజర్వాయర్లను నిర్మించామన్నారు. దీంతో సహజంగానే నిర్మాణ వ్యయం పెరిగిందన్నారు. 2006లో అంచనాలు రూపొందించిన ప్రాణహిత చేవెళ్లకు, 2015లో అంచనాలు రూపొందించిన కాళేశ్వరానికి మధ్య తేడా ఉంటుందన్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్‌కు గోదావరి జలాలను తీసుకొచ్చేందుకు తమ హయాంలో రూ.1100 కోట్లతో రూపొందించిన అంచనాలను 7390 కోట్లకు అంటే ఏడు రెట్లు పెంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాధనాన్ని లూటీ చేస్తుందన్నారు. ఇంతేకాదు రూ.16 వేల కోట్లతో పూర్తయ్యే మూసి సుందరీకరణ ప్రాజెక్టును కూడా రూ.1,50,000 కోట్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెంచితే హైదరాబాద్ ప్రజలతో కలిసి దాన్ని బీఆర్ఎస్ అడ్డుకుందన్నారు. దీంతో రూటు మార్చిన రేవంత్ రెడ్డి విడతల వారీగా జనాల సొమ్మును దోచుకునేందుకే ఈ పథకాలను మొదలుపెట్టారని కేటీఆర్ విమర్శించారు. మొన్న 12 లక్షల క్యూసెక్కుల వరద నీటిని తట్టుకుని చెక్కు చెదరకుండా ఉన్న మేడిగడ్డ బరాజ్ లోని మూడు పిల్లర్లను ఇప్పటివరకు ఎందుకు రిపేర్ చేయించడం లేదో కాంగ్రెస్ ప్రభుత్వం జవాబు చెప్పాలన్నారు.

## రాష్ట్రంలో ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

### ఆస్ట్రేలియా డికన్ వర్సిటీ భాగస్వామ్యంతో ఏర్పాటు

### మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సంతకాలు



**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్‌ను ఏర్పాటు చేసేందుకు ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ డికన్ విశ్వవిద్యాలయం ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్(ఎల్ఓఐ)పై సోమవారం సచివాలయంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో డికన్ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ ఇయాన్ మార్టిన్, ఐటి శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రా సంతకాలు చేశారు. అనంతరం ఈ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్పిడి చేసుకు న్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా ఏఐ రంగంలో తెలం గాణను గ్లోబల్ లీడర్‌గా తీర్చిదిద్దాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఏఐలో నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు డికన్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకున్నారు. ఇది కేవలం లాంఛనప్రాయ ఒప్పందం కాదు. రాబోయే రోజుల్లో కీలక రంగాల్లో తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య ద్వైపాక్షి సంబంధాల మెరుగుదలకు దిక్సూచీగా మారుతుందని మంత్రి తెలిపారు. సమాజానికి ఉపయోగపడే అత్యాధునిక ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడంతో పాటు పరిశోధనలు, వ్యవస్థాపకతకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

**ఎఐ కోర్సుల రూపకల్పన, శిక్షణ, స్టార్టప్‌లకు చేయూత**

ఏఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ రంగాల్లో ప్రపంచానికి అత్యంత నైపుణ్యమున్న మానవ వనరులను తెలంగాణ నుంచే అందించాలని లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీ సంయుక్తంగా నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఏఐ కోర్సులకు రూపకల్పన చేసి, ఇక్కడి యువతకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణ ఇవ్వనున్నాయి. మన ఏఐ స్టార్టప్ సంస్థలు అంతర్జాతీయ మార్కెట్‌లో తెలంగాణ బ్రాండ్‌ను మరింత విశ్వవ్యాప్తం చేసేలా ఆస్ట్రేలియా నిపుణులు మార్గదర్శకత్వం చేస్తారు అని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఏఐ ఆధారిత పౌర సేవలను అందించేలా ఏఐ కేవలం ఒక సాంకేతికత మాత్రమే కాకుండా, సమ్మిళిత వృద్ధికి, మానవాభివృద్ధికి ఒక శక్తివంతమైన సాధనంగా మార్చేలా మా ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలను రూపొం దించి అమలు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## బీహార్ ఎన్నికలకు గుర్తింపుపత్రంగా ఆధార్ చెల్లుబాటు

### సుప్రీంకోర్టు ఉత్తర్వులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** బీహార్ ఓటర్ల జాబితా ఇంటెన్సివ్ రివిజన్ కేసులో ఆధార్ చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే, అది పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమని తేల్చి చెప్పింది. బీహార్ ఓటర్ల జాబితా ఇంటెన్సివ్ రివిజన్ కేసుపై విచారణ సందర్భంగా సోమవారం ఓటర్లు తమ పేరును ఓటరు జాబితాలో చేర్చేందుకు ఆధార్ కార్డును 12వ పత్రంగా పరిగణించాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే 11 పత్రాల జాబితాను విడుదల చేసింది. గతంలో జారీ చేసిన పత్రాల జాబితాలో ఆధార్ కార్డును మాత్రం



చేర్చలేదు. తాజాగా సుప్రీంకోర్టు ఆధార్ కార్డును 12వ పత్రంగా అంగీకరించాలని ఆదేశించింది. ఆధార్ కార్డును ఆమోదించేందుకు వీలుగా అధికారులకు సూచనలు జారీ చేయాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి సూచించింది. అయితే, ఆధార్ కార్డును పౌరసత్వ రుజువుగా పరిగణించలేమని సుప్రీంకోర్టు క్లారిటీ ఇచ్చింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘానికి సుప్రీం భారీ ఉపశమనం ఇచ్చింది.

ఆధార్ కార్డు చెల్లుబాటును తనిఖీ చేసేందుకు ఎన్నికల సంఘానికి పూర్తి అధికారం ఉంటుందని తెలిపింది. ఆధార్ కార్డు చూపించి ఓటర్ల జాబితాలో చేర్చాలని ఆర్జేడీ పార్టీతో పాటు పలువురు డిమాండ్ చేశారు. ఆయా పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

సుప్రీంకోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసినప్పటికీ బూత్ లెవల్ అధికారులు ఆధార్ కార్డులను అంగీకరించడం లేదని ఆర్జేడీ తరఫున విచారణకు హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తెలిపారు.



## గోదావరి జలాల తరలింపునకు ఎల్లంపల్లి రాష్ట్రానికి గుండెకాయ

### జూబ్లీహిల్స్ ఎన్నికలపై కాంగ్రెస్ కార్యాచరణకు నిర్ణయం

### బిసి సంక్షేమం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** గోదావరి జలాల తరలింపునకు ఎల్లంపల్లి ప్రాజెక్టు రాష్ట్రానికి గుండెకాయ వంటిదని శ్రీరామసాగర్ ప్రాజెక్టు నుంచి వరదలకాలువ,ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు,మల్లన్న సాగర్,కొండా పోచమ్మ సాగర్‌లోకి నీరు వస్తాయని ఆయన వివరించారు. టిపిసిసి విస్తృత స్థాయి సమావేశం అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సాట్ చైర్మన్ శివసేనారెడ్డి, ఉపాధ్యక్షులు అలామ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి లతో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన టిపిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం ,ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టడం పై చర్చించామని తెలిపారు. గోదావరి ఫేజ్ 1 ,కృష్ణ ,మంజీర నీళ్ళు తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అని తెలిపారు.ఇప్పుడు గోదావరి ఫేజ్ 2 కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకొస్తుందని,అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ పేరు మార్చి తమ్మిడి హాట్టి ప్రాజెక్టు నిర్మించకుండా దానిపేరు మాత్రమే కాళేశ్వంగా మార్పుచేశారని ఆయన వివరించారు.కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ విమర్శిస్తే అది రాజకీయ విమర్శ అని కొట్టివేశారు.కాళేశ్వంలో అవినీతి జరిగిందని ఇప్పుడు వారి కుటుంబసభ్యులే చెప్తున్నారని గుర్తుచేశారని ఆ అంశం ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము : ఆదిలాబాద్
టెండరు నోటీసు
నెం.వ్య.మా.క/ఆ/జే బ్రిడ్జి/18/2025-26 తేది: 08.09.2025
ఇందుమూలముగా తెలియపరుచునదేమనగా 2025-26 సంవత్సరంనకు గాను వ్యవసాయ మార్కెట్ యార్డు, ఆదిలాబాద్ నందు గల "ఎలక్ట్రానిక్ వే-బ్రిడ్జిల" మరమ్మతులకై (Annual Maintenance) సీల్డ్ టెండర్లను కోరనైనది. అనుభవము వున్న ఆసక్తి గల వారు తేది: 09.09.2025 నుండి 16.09.2025 సాయంత్రం 5.00గం. వరకు మాత్రమే షెడ్యూల్ ఫారములను కార్యాలయము పని దినములలో పొందగలరు. తేది: 17.09.2025 రోజు మధ్యాహ్నము 02.00గం.లకు సీల్డ్ టెండర్లను టెండరు బాక్స్ లలో వేయగలరు. అదే రోజు అనగా తేది: 17.09.2025 సాయంత్రము 04.00గం.లకు శ్రీయుత పర్సన్-ఇన్-ఛార్జ్/ఉన్నత శ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆదిలాబాద్ గారి సమక్షములో తెరువబడును. ఇతర వివరములకు కార్యాలయ పని దినములలో సంప్రదించగలరు.
సం/-. ఉన్నత శ్రేణి కార్యదర్శి (FAC), వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆదిలాబాద్.
DIPR.NO. 7746-PP/CL/ADVT/1/2025-26 తేది: 08.09.2025

# ఈ చిత్రంతో సినిమా ఖ్యాతి మరో మెట్టు పైకి ఎక్కేలా రూపొందిస్తున్నాం..



శుక్ర, మాటరాని మౌనమిది వంటి డిఫరెంట్ మూవీస్ తర్వాత దర్శకుడు పూర్వాజ్ రూపొందిస్తున్న కొత్త సినిమా "ఏ మాస్టర్ పీస్" . అరవింద్ కృష్ణ, జ్యోతి పూర్వజ్, మనీష్ గిలాడ, అషు రెడ్డి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీకాంత్ కండ్రేగుల, మనీష్ గిలాడ, ప్రజయ్ కామత్ నిర్మిస్తున్నారు. "ఏ మాస్టర్ పీస్"సినిమా ఒక న్యూ కాన్సెప్ట్ సూపర్ హీరో మూవీ ఎక్స్‌పిరియన్స్ ను తెలుగు ప్రేక్షకులకు అందించబోతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. క్లైమాక్స్ సీన్స్ రూపొందిస్తున్నారు. ఈ రోజు "ఏ మాస్టర్ పీస్" షూటింగ్ కవరేజ్ కు మీడియా మిత్రులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లోదర్శకుడు పూర్వాజ్ మాట్లాడుతూ "ఏ మాస్టర్ పీస్" సినిమా షూటింగ్ కవరేజ్ కు వచ్చిన మీడియా మిత్రులకు థ్యాంక్స్. ఈ ప్రాజెక్ట్ మొదలయ్యేందుకు శ్రీకాంత్ కండ్రేగుల కారణం. ఆ తర్వాత మనీష్ గిలాడ మా చిత్ర ప్రొడక్షన్ లో భాగమై సినిమాను ఇంకో స్థాయికి తీసుకెళ్లారు. ఆయన ఈ చిత్రంలో సూపర్ విలన్‌గా నటిస్తున్నారు. అరవింద్ కృష్ణ కెరీర్ గురించి మీ అందరికీ తెలిసిందే."ఏ మాస్టర్ పీస్" చిత్రంలో సూపర్ హీరోగా ఆయన కనిపిస్తారు. ఈ చిత్ర కథను మన పురాణా ఇతిహాసాల నుంచి స్ఫూర్తి పొంది తయారుచేశాను. దశరథ మహారాజు మంత్రుల్లో ఒకరైన సుమంత్రుడికి శ్రీరాముడు వనవాసం వెళ్తున్న సమయంలో ఒక వరం లభిస్తుంది, ఆ వరం నేపథ్యంగా సూపర్ హీరో క్యారెక్టర్ ను, హిరణ్యకశ్యపుడి ద్వాపర యుగానికి చెందిన ఒక అంశంతో సూపర్ విలన్ పాత్రను క్రియేట్ చేశాం. శ్రీరాముడి త్రేతాయుగానికి, హిరణ్యకశ్యపుడి ద్వాపర యుగానికి, ఇప్పటి కలియుగానికి అనుసంధానిస్తూ సాగే ఒక కొత్త తరహా స్క్రిప్ట్ ను "ఏ మాస్టర్ పీస్"చిత్రంలో చూస్తారు. అరవింద్ కృష్ణ సూపర్ హీరోగా అద్భుతంగా పర్ ఫార్మ్ చేశారు. అలాగే మనీష్ గిలాడ సూపర్ విలన్ గా ఆకట్టుకుంటాడు. డిఫరెంట్ రోల్స్ లో జ్యోతి పూర్వజ్ నా వైఫ్, ఎంతో బాగా నటించింది. మా టీమ్ అంతా నా వెన్నంటి ఉండి మూవీకి వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం క్లైమాక్స్ షూటింగ్ జరుగుతోంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం అని అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ యోగి పోసాని మాట్లాడుతూ "ఏ మాస్టర్ పీస్" సినిమా షూటింగ్ తో పాటు వీఎఫ్ఎక్స్ పరంగా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా రూపొందిస్తున్నాం. క్లైమాక్స్ షూటింగ్ ఎంత గ్రాండ్‌గా చేస్తున్నామో మీకు చూపించాలనే మీడియా మిత్రులను ఇన్వైట్ చేశాం. ఈ భారీ క్లైమాక్స్‌ను పక్కా ప్లానింగ్ తో చేస్తున్నాం.ప్రతి టీమ్ మెంబర్ మాకు బాగా సపోర్ట్ చేస్తున్నారు.హీరో అరవింద్ కృష్ణ మాట్లాడుతూ "ఏ మాస్టర్ పీస్" చిత్రంలో నటించే అవకాశం కల్పించిన మా డైరెక్టర్ పూర్వాజ్‌కి మనస్ఫూర్తిగా థ్యాంక్స్ చెబుతున్నా. అనివార్య కారణాలతో మా సినిమా షూటింగ్ కొంత ఆలస్యమైంది. నాకోసం మా డైరెక్టర్ పూర్వాజ్ చాలా వెయిట్ చేశారు. నాకే కాదు మా టీమ్ లోని చాలా మందికి ఇబ్బందులు ఎదురయ్యాయి. అవన్నీ గుర్తొస్తే నేను ఎమోషనల్ అవుతాను. మనం జీవితంలో ఏదో గొప్పగా సాధించబోయో ముందు ఇలాంటి కష్టాలు వస్తుంటాయని అంటారు. "ఏ మాస్టర్ పీస్" సినిమా తెలుగు సినిమా ఖ్యాతిని పెంచేలా రూపొందుతోంది. మనీష్ గిలాడ మా చిత్రంలో సూపర్ విలన్, కానీ మా సినిమాకు ప్రొడక్షన్ సైడ్ నిలబడ్డ సూపర్ హీరో. జ్యోతి పూర్వాజ్ బాగా నటించారు. మా ప్రొడ్యూసర్స్ ఎంతో ప్యాషనేట్‌గా మూవీ చేస్తున్నారు. మా టీమ్ అందరికీ థ్యాంక్స్. మీ అందరి సపోర్ట్ మాకు కావాలని కోరుకుంటున్నా. అన్నారు.హీరోయిన్ జ్యోతి పూర్వాజ్ మాట్లాడుతూ నేను రెండేళ్ల కిందట ఈ ప్రాజెక్ట్ లోకి వచ్చాను. ఏ మాస్టర్ పీస్‌సూపర్బ్ స్క్రిప్ట్ తో వస్తోంది. ఈచిత్రంలో నాక్యారెక్టర్ డిఫరెంట్ వేరియేషన్స్ లో ఉంటుంది. ప్రేక్షకులు ఒక్కోసారి ఆశ్చర్యపోతారు. నా కెరీర్ లో నటిగా సంతృప్తినిచ్చిన క్యారెక్టర్ ఇది.




# విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ 'బుకీ' గ్రాండ్ గా లాంచ్

అజయ్ దిషన్, ధనుష హీరో హీరోయిన్స్ గా గణేష్ చంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న యూత్ ఫుల్ ఎంటర్టైనర్ 'బుకీ'. విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, శరవంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్స్ పై రామంజేయులు జవ్వాజీ నిర్మిస్తున్నారు. విఎఫ్సి ప్రజెంట్ చేస్తున్నారు.
ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ఈ రోజు గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ముహూర్తపు సన్నివేశానికి సత్య దేవ్ ఫస్ట్ క్లాప్ కొట్టారు. సి కళ్యాణ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. మంచు లక్ష్మి స్క్రిప్ట్




అందించారు. విజయ్ ఆంథోని, రామాంజనేయులు గౌరవ దర్శకత్వం వహించారు.
ఈ చిత్రంలో పాండియరాజన్, సునీల్, లక్ష్మీ మంచు, ఇందుమతి, వివేక్ ప్రసన్న కీలక పాత్రలు పోషిస్తున్నారు. విజయ్ ఆంటోని మ్యూజిక్ అందిస్తున్నారు.
మూవీ లాంచింగ్ ప్రెస్ మీట్ లో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ సినిమా షూటింగ్ ని ఆల్రెడీ మొదలుపెట్టాం. సినిమా ఫుటేజ్ చూశాను. చాలా అద్భుతంగా ఉంది. చాలా అద్భుతమైన టీం తో చేస్తున్న సినిమా ఇది. డైరెక్టర్ చంద్ర డాక్టర్ సలీం సినిమాకి కెమెరామెన్‌గా వర్క్ చేశారు. బుకీ మంచి కమర్షియల్ సక్సెస్ అవుతుందని నమ్మకం ఉంది. ఫిబ్రవరిలో సినిమాని రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాము. అందరికీ థాంక్యూ సో మచ్. హీరో అజయ్ దిషన్ మాట్లాడుతూ, మార్గన్ సక్సెస్ ఈ సినిమా చేయడానికి మంచి కాన్ఫిడెన్స్ వచ్చింది. విజయ్ అంటోని గారికి, డైరెక్టర్, నిర్మాతకి ధన్యవాదాలు. సునీల్ లక్ష్మిఅందరితో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. సినిమా చాలా అద్భుతంగా వస్తుంది. ఫిబ్రవరిలో సినిమాని రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది.హీరోయిన్ ధనుష మాట్లాడుతూ, ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకం. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమా మీ అందరిని అలరిస్తుందిడైరెక్టర్ మాట్లాడుతూ, విజయ్ డాక్టర్ సలీం సినిమాకి నేను సినిమాటోగ్రాఫర్‌గా పని చేశాను. నన్ను బిలీవ్ చేసి ఈ సినిమా ఇచ్చిన నిర్మాత రామ్‌కి ధన్యవాదాలు. సినిమా చాలా అద్భుతంగా వస్తుంది. మీ అందరి బ్లెస్సింగ్స్ కావాలని కోరుకుంటున్నాను. మంచు లక్ష్మి మాట్లాడుతూ, ఇది అందరికీ యూనివర్సల్‌గా అర్థమయ్యే కథ. ఈ సినిమాలో భాగం కావడం చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్‌కి టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్ . సినిమా అద్భుతమైన విజయం సాధించాలని కోరుకుంటున్నాను.ప్రొడ్యూసర్ రామంజేయులు మాట్లాడుతూ,అందరికీ నమస్కారం. మా పూజా కార్యక్రమానికి వచ్చిన అతిథులకు ధన్యవాదాలు. ఇప్పుడున్న యూత్ కి అద్భుతంగా కనెక్ట్ అయ్యేలా ఈ స్క్రిప్ట్ ని రెడీ చేసాము. ఈ సినిమాలో మంచి మెసేజ్ కూడా ఉంది. చిన్నలకు పెద్దలకు అందరికీ నచ్చేలా ఉంటుంది. అజయ్ చాలా టాలెంటెడ్. మంచు లక్ష్మిసునీల్ మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ ఈ సినిమాలో ఉండడం పెద్ద ఎసెట్. డైరెక్టర్‌కి చాలా విజన్ ఉంది. ఈ సినిమాకి సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. నటీనటులు: అజయ్ దిషన్, ధనుష, పాండియరాజన్, సునీల్, లక్ష్మి మంచు, ఇందుమతి మణిగండన్, వివేక్ ప్రసన్న, బ్లాక్ పాండి, ఆదిత్య, బిగ్ బాస్ సత్య,... శ్రీరామ్, రాధ, అశ్విన్ రామ్, షియారా శర్మ, ప్రియాంక.

# 'తెలుసు కదా' సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్న రాశీ ఖన్నా

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ డ్రామా తెలుసు కదా. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న నిర్మిస్తున్నారు. తాజాగా హీరోయిన్ రాశీ ఖన్నా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్నారు.'తెలుసు కదా' జర్నీ గురించి రాశీ ఖన్నా మాట్లాడుతూ, కెమెరాలు ఆగిపోయిన తర్వాత కూడా మరిచిపోలేని కథలు ఉంటాయి.తెలుసు కదా అలాంటి కథల్లో ఒకటి. అద్భుతమైన అనుభవాలన్నీ కలగలిసిన ప్రయాణం ఇది. ఈప్రయాణంలో నాతో పాటు నడిచిన అద్భుతమైన టీంకి కృతజ్ఞతలు. మేము సృష్టించిన ఈ ప్రపంచంలోకి మీరు అడుగుపెట్టే రోజుకోసం ఎదురుచూస్తున్నాను. ఇది మీకు ఒక గొప్ప రైడ్‌గా ఉంటుంది. థమన్ ఎస్ ఈ చిత్రానికి సంగీతం అందించారు.ఫస్ట్ సింగిల్ మల్లికా గంధ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ మూవీకి డీవోపీ జ్ఞాన శేఖర్. నేషనల్ అవార్డు విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. అవినాష్ కొల్ల ఆర్ట్ డైరెక్షన్, కాస్ట్యూమ్స్ షీతల్ శర్మ.తెలుసు కదా సినిమా ఈ దీపావళి కానుకగా అక్టోబర్ 17న విడుదల కానుంది.తారాగణం: సిద్ధు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి, వైవా హర్షరచన, దర్శకత్వం: నీరజ కోన నిర్మాతలు: టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్,బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సంగీతం: థమన్ ,ఎస్‌డిఓపి: జ్ఞాన శేఖర్ విఎస్, ఎడిటర్: నవీన్‌నూలి,ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్‌కొలా,కాస్ట్యూమ్ డిజైనర్: శీతల్ శర్మ,పిఆర్‌ఓ: వంశీశేఖర్.



# పప్పీ షేమ్' సాంగ్ రిలీజ్



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్, యూనిక్ ఎంటర్ టైనర్ ఆంధ్రా కింగ్ తాలూకా ఫస్ట్ సింగిల్ నువ్వుంటే చాలే తో తన పెన్ పవర్ చూపించారు. మహేష్ బాబు ఎదర్శకత్వంలో ప్రముఖ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ పాట అగ్రస్థానంలో కొనసాగుతోంది. బిగ్గెస్ట్ మ్యూజిక్ హిట్లలో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు, సెకండ్ సింగిల్ పప్పీ షేమ్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. రామ్ పోతినేని హైఆక్టేన్ వోకల్స్, అద్భుతమైన స్క్రీన్ ప్రజెన్స్ హైలైట్ నిలిచింది.వివేక్ మెర్విన్ స్వరపరిచిన ఈ ట్రాక్, ఎనర్జిటిక్ బీట్స్‌తో యూత్ అండ్ ఫెస్టివల్ వైబ్‌ను సృష్టిస్తుంది. ఈ పాట రామ్, అతని గ్యాంగ్ తమ అభిమానస్టార్‌చిత్రం విజయంపై ఆనందిస్తున్న ప్పుడు, పందెం ఓడిపోయిన యాంటీఫ్యాన్స్‌ను ట్రోల్ చేస్తున్న మూమెంట్ ని ప్రజెంట్ చేస్తోంది.భాస్కరభట్ల క్యాచి లిరిక్స్ తో వినోదాన్ని, అభిమానుల జ్ఞాపకాలను అద్భుతంగా అందించారు. ఈ ట్రాక్ ముఖ్యంగా ఫస్ట్ డే ఫస్ట్ షో (ఎఫ్‌డిఎఫ్‌ఎస్) మ్యాడ్ నెస్ ని ప్రజెంట్ చేసింది. ఇది రామ్ అభిమానులకే కాకుండా ప్రతి స్టార్ అభిమానులకు ఒక వేడుకగా మారింది. రామ్ పోతినేని తొలిసారిగా పాడిన ఈ సాంగ్ లో ఆయన వోకల్స్ ఎనర్జీ, ఫన్, వైబ్, కరిజ్మా పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎనర్జిటిక్ బీట్‌లో ఆయన వాయిస్ కలిసిపోతూ ఫెస్టివ్ మూడ్‌ను మరింత ఎలివేట్ చేసింది. విజువల్స్ కూడా అదే స్థాయిలో ఆకట్టుకుంటూ, రామ్ తన గ్యాంగ్‌తో కలిసి సెలబ్రేషన్ మోడ్‌లో ఎంజాయ్ చేస్తూ కనిపించటం ఫ్యాండమ్,స్టార్ మానియాకి అద్దం పడుతుంది.ఈ చిత్రంలోబాగ్యశ్రీ బోర్స్ హీరోయిన్‌గా నటించగా, సూపర్‌స్టార్‌గా ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించనున్నారు. రావు రమేష్, మురళిశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ వంటి ప్రముఖ నటులు ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు.ప్రస్తుతం చివరి దశ షూటింగ్ జరుపుకుంటున్న ఆంధ్ర కింగ్ తాలూకా" నవంబర్ 28న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.తారాగణం: రామ్ పోతినేని, ఉపేంద్ర, భాగ్యశ్రీ బోర్సే, రావు రమేష్, మురళీశర్మ, సత్య,రాహుల్ రామకృష్ణ, జుగిజు గణేష్ స్క్రీన్ ప్లే, దర్శకత్వం: మహేష్‌బాబు పి.

# డీమన్ స్లేయర్ స్క్రీనింగ్‌లో రష్మికతో ఫ్యాన్స్ హంగామా



సోనీ పిక్చర్స్ ఎంటర్టైన్మెంట్ ఇండియా నిర్వహించిన డీమన్ స్లేయర్: కిమెట్సు నో యైబా – ఇన్ఫినిటీ క్యాసిల్ ప్రత్యేక ఫ్యాన్ స్క్రీనింగ్ ముంబైలో ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో 250కి పైగా అభిమానులు పాల్గొనగా, ప్రత్యేక ఆకర్షణగారష్మిక మందన్నా , టైగర్ ష్రాఫ్ హాజరై అనిమే కల్చర్‌ను సెలబ్రేట్ చేశారు. రష్మిక, టాంజిరో – నెజుకో సోదర సోదరీ మణులకి ప్రేరణగా ఉండే ప్రత్యేక డ్రెస్సులో అభిమానులను అలరించగా, టైగర్‌తన జెనిట్సు – ఇన్‌స్పైర్డ్ జాకెట్‌లో ఫ్యాండమ్‌ను ప్రదర్శించారు. అభిమానులతో మాట్లాడిన టైగర్, తనకు బాగానచ్చిన సీన్ జెనిట్సు్స కైగాకు" అని చెప్పారు. అందరూ పడిపోయినా,జెనిట్సు మాత్రమేప్రశాంతంగా కోటలోకిప్రవేశించాడు" అని ఆయన గుర్తుచేశారు. రష్మిక కూడా అభిమానులను వారి ఫేవరెట్ సీన్ గురించి అడిగింది.దీనికి పెద్ద ఎత్తున స్పందన రావడంతో అకాజా గియు, టాంజిరో" ఫైట్ సీక్వెన్స్‌కు థండరస్ రెస్పాన్స్ లభించింది. భారతదేశవ్యాప్తంగా విడుదల:డీమన్ స్లేయర్: ఇన్ఫినిటీ క్యాసిల్‌టికెట్లు ఇప్పటికేఅందుబాటులో ఉన్నాయి.750కిపైగా స్క్రీన్లలోవిడుదల – భారతదేశంలోఇప్పటి వరకు ఎప్పుడూలేని స్థాయి రిలీజ్. రిలీజ్ డేట్: సెప్టెంబర్ 12, 2025:.భారతదేశంలోనే అతిపెద్ద అనిమే థియేట్రికల్ రిలీజ్‌గా నిలిచే ఈ ఫిల్మ్‌ను తప్పక థియేటర్స్‌లో చూడండి.

# ఆడియన్స్‌కు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది



విజయం తర్వాత మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్ 'భద్రకాళి'తో వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ తృప్తి రవీంద్ర, రియా జిత్తు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. హీరోయిన్ తృప్తి రవీంద్ర మాట్లాడుతూ,మాది మహారాష్ట్ర. తమిళ్లో హీరోయిన్ గా ఇది నా ఫస్ట్ సినిమా. సినిమాల్లోకి రాకముందు నేను సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేశాను. ఇంజనీరింగ్ సమయంలోనే నాకు సినిమా పట్ల చాలా ఆసక్తి ఉండేది. థియేటర్స్ ప్లేస్ కోసం ఆడిషన్స్ ఇచ్చాను. కెమెరా ముందు నటించడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చే విషయం. కొన్ని టీవీ కమర్షియల్స్ కూడా చేశాను.అరుణ్ డైరెక్షన్ టీం నుంచి ఈ సినిమా కోసం ఆడిషన్ కాల్ వచ్చింది. తర్వాత అడిషన్ ఇచ్చాను. లుక్ టెస్ట్ చేసిన తర్వాత ఈ క్యారెక్టర్ కోసం ఓకే చేశారు. ఈ సినిమాలో చాలా రిలేటబుల్ క్యారెక్టర్ చేస్తున్నాను. అందరూ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. డైరెక్టర్ చాలా అద్భుతంగా క్యారెక్టర్ డిజైన్ చేశారు. ఈ సినిమా చాలా బ్యూటిఫుల్ ఎక్స్పీరియన్స్. షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాను. విజయ్‌తో నటించడం చాలా మంచి ఎక్స్పీరియన్స్ డైరెక్టం ప్రొడ్యూసర్ అందరు చాలా సపోర్ట్ చేశారు. తెలుగు ఆడియన్స్ అన్ని రకాల సినిమాల్ని గొప్పగా ఆదరిస్తారు. సినిమాని గొప్పగా సెలబ్రేట్ చేసుకుంటారు. ఈ సినిమా కూడా ఆడియన్స్ మంచి ఎక్స్పీరియన్స్ ఇస్తుందని కోరుకుంటున్నాను. హీరోయిన్ రియా జిత్తు మాట్లాడుతూ.. నేను మలయాళీ. తమిళ్, మలయాళీ సినిమాలు చూస్తూ పెరిగాను. చైల్డ్ ఆర్టిస్ట్ గా నాకు అనుభవం ఉంది. దాదాపు 15 సినిమాలు చైల్డ్ ఆర్టిస్ట్‌గా చేశాను. సినిమాల నుంచి కొంత బ్రేక్ తీసుకొని చదువుపై దృష్టి పెట్టాను. చదువు పూర్తయిన తర్వాత మళ్లీ సినిమాల్లోకి వచ్చాను.విజయ్ ఆంటోనీ 25వ సినిమాలో భాగం కావడం చాలా ఆనందంగా ఉంది. ఆయన మ్యూజిక్ వింటూ పెరిగాను. ఆయన మ్యూజిక్ నాకు చాలా ఇష్టం. ఈ సినిమాలో ఒక డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. ఇప్పుడే ఎక్కువ రివిల్ చేయకూడదు. విజయ్ చాలా హంబుల్ పర్సన్. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. డైరెక్టర్ అరుణ్ చాలా క్లారిటీ ఉన్న మేకర్. మాకు చాలా కాన్ఫిడెన్స్ ఇచ్చారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు నిర్మాతలు. ఇది చాలా ఇంపాక్ట్ ఫుల్ కథ. ఇలాంటి కథ సొసైటీ కి చాలా అవసరం. తప్పకుండా ఈ సినిమా అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది.తెలుగు ఆడియన్స్ మంచి సినిమాలని ఆదరిస్తారు. భద్రకాళి కూడా చాలా ఇంపాక్ట్ ఫుల్ కంటెంట్ తో వస్తున్న సినిమా. తప్పకుండా అందరినీ అలరిస్తుందని కోరుకుంటున్నా న్నానని అన్నారు.

# ఎంగేజింగ్ హారర్ మిస్టరీ థ్రిల్లర్ "కిష్కింధపురి"




"కిష్కింధపురి" చాలా ఎంగేజింగ్ హారర్ మిస్టరీ థ్రిల్లర్. ఆడియన్స్ కి ఎడ్జ్ ఆఫ్ సీట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది: డైరెక్టర్ కౌశిక్ పెగల్లపాటి బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ కిష్కింధపురి. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కౌశిక్ పెగల్లపాటి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టు ఎలా స్టార్ట్ అయింది?**

ఒక సందర్భంలో నిర్మాత సాహుకి ఈ కథ చెప్పాను. ఆయనకి చాలా నచ్చింది. తర్వాత బెల్లంకొండ శ్రీనివాస్ విన్నారు. ఆయన చాలా ఎక్సైట్ అయ్యారు. అందరికీ కథ నచ్చడంతో ప్రాజెక్ట్ ని మొదలుపెట్టాం.

**హారర్ సినిమానే చెప్పాలని ఎందుకు అనిపించింది?**

నాకు హారర్ సినిమా చాలా ఇష్టం, ఆ జానెర్ కి ఒక సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. హారర్ ని ఇష్టపడే ఆడియన్స్ కి నచ్చేలా ఒక కథ చేయాలని ఎప్పటినుంచో ఉండేది. కిష్కిందపురి హారర్ మిస్టరీ రెండు బ్లెండ్ అయిన సినిమా. ఇందులో ఎడ్జ్ అఫ్ ది సీట్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ చాలా వున్నాయి.

**ఈ కథ విన్న తర్వాత సాయి శ్రీనివాస్ ఎలా రియాక్ట్ అయ్యారు?**

ఈ కథ ఆయనకు చాలా నచ్చి. సాయి యాక్షన్ హల్క్ హీరో. ఆయన ఈ కథ విని ఉన్నది ఉన్నట్లుగా తీయమని చెప్పారు. మేము ఏదైతే అనుకున్నామో అది స్క్రీన్ మీదకి అద్భుతంగా వచ్చింది. కథ, విజువల్, టెక్నికల్ గా ఆడియన్స్ కి ఒక మంచి ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని సాయి మొదటి నుంచి నన్ను చాలా సపోర్ట్ చేశారు.

**కిష్కిందపురి టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

కిష్కింధపురి అంటే మనకి రామాయణం గుర్తొస్తుంది. ఈ కథకి స్ఫూర్తి రామాయణం. అయితే ఆ స్ఫూర్తి చాలా మెటాఫర్‌గా వుంటుంది.

**అనుపమ క్యారెక్టర్ గురించి?**

అనుపమ ఇప్పటివరకు చేయని క్యారెక్టర్ చేశారు. ఇందులో హీరో హీరోయిన్ క్యారెక్టర్స్ నేను చూసిన రియల్ లైఫ్ ఇన్సిడెంట్ ఇన్స్పిరేషన్‌గా తీసుకున్నాను. ఇద్దరు కూడా కొత్తగా కనిపిస్తారు. సాయి అనుపమ కాంబినేషన్లో వచ్చిన రాక్షసుడు సూపర్ హిట్ కదా.

**ఈసినిమా అంచనాలను అందుకుంటుందా?**

ఒక సెన్సిబుల్, మంచి సినిమా చేశామని నమ్మకం ఉంది.కచ్చితంగా వర్కౌట్ ఉందనే వర్క్ అవుట్ అవుతుందనే నమ్ముతున్నాం.

# రివెంజ్ సేవింగ్స్ ట్రెండ్



'రివెంజ్ సేవింగ్స్'.. వినడానికి ఈ పదం కొత్తగా ఉంది కదూ. ఖర్చును పరిమితం చేయాలనే లక్ష్యంతోనే ఇది మొదలైంది. అకస్మాత్తుగా తెరపైకి వచ్చిన ఈ ట్రెండ్.. ప్రస్తుతం చైనాలో ఎక్కువగా వినిపిస్తోంది. ఇందులో భాగంగానే సోషల్ మీడియాలో కొనసాగుతున్న 'సేవింగ్ పార్టనర్' విధానాన్ని మహిళలే ఎక్కువగా అనుసరిస్తున్నారట. ఏ దేశమైనా కుటుంబ ఆర్థికపరిస్థితి మెరుగ్గా ఉండాలంటే ఆ ఇంటికి మహిళే ఆర్థికమంత్రి కావాల్సి ఉంది. అయితే అక్కడివారు పాటిస్తున్న విధానాలు తెలుసుకుని మనమైే ఈ ట్రెండ్‌ను ఫాలో అవుదామా..

దేశంలో జీరో కోవిడ్ విధానం, అప్పటివరకూ విధించిన కఠిన చర్యలను ప్రభుత్వం ఎత్తివేసింది. దాంతో అంతా విలాసవంతంగా ఖర్చు చేశారు. తీరా ఇప్పుడు ఆర్థికవ్యవస్థ బలహీనపడే సంకేతాలు కనిపిస్తున్నాయి. దీంతో ఓ ఉద్యమంలా మొదలైన 'రివెంజ్ సేవింగ్స్ పిలుపులో ఇప్పుడు ఎక్కువగా మహిళలే ఉన్నారట. నగదు పొదుపులో వీళ్లంతా కొత్త మార్గాలనూ వెతుకుతున్నారట. దీనికి అనుసంధానంగా సేవింగ్ పార్టనర్ హ్యాష్‌ట్యాగ్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చినదానికి 17 లక్షలకుపైగా వ్యూస్ వచ్చాయని ఓ డేటా విశ్లేషణ సంస్థ తెలిపింది. ఆన్‌లైన్ గ్రూప్స్‌లో వేలమంది ఈ పొదుపు పార్టనర్‌ను వెతకగా, వీరిలో 20-40 ఏళ్ల మధ్య ఉన్న మహిళలే ఎక్కువ శాతం ఉన్నట్లు తేలింది. పెనుభారంగా మారిన పిల్లల చదువులతోపాటు ప్రస్తుతం దేశార్థిక వ్యవస్థ బాగా లేకపోవడంతో రానున్న రోజుల్లో ఉద్యోగం పోవడం, జీతం తగ్గడంవంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్త వంటివే తమను పొదుపువైపు అడుగులేసేలా చేశాయని మహిళలు ఈ సర్వేలో చెప్పారు.

**పొదుపు ఎలా అంటే...** సేవింగ్ పార్టనర్ వెబ్‌సైట్స్‌లో చాలా పొదుపు సంఘాలుంటాయి. ఇందులో మహిళలు సభ్యులుగా చేరి తాము రోజూ ఎంత దాచుకున్నాం, ఎంత ఖర్చు చేశామన్నది రికార్డు చేస్తుంటారు. సభ్యుల్లో ఒకర్ని ఒకరు సంప్రదించుకుని ఖర్చుల్ని తగ్గించుకుంటారు. సహచరుల సూచనలు పాటించి నెలవారీ ఖర్చుల్లో దాదాపు 40 శాతాన్ని ఆదా చేయగలుగుతున్నారు. మరికొందరైతే ఆన్‌లైన్‌లో ఆర్డరు తెప్పించుకోవడం మానేసి బుద్ధిగా వంట చేసుకుంటున్నారు. ఇలా తమ దుబారాను తగ్గించారు. కొందరైతే ఫోన్‌లో చెల్లించే విధానానికి దూరంగా ఉంటూ, నగదునే వినియోగిస్తున్నారు. దీంతో తమ ఖర్చెంతో తెలుస్తోందని చెబుతున్నారు. అంతేకాదు, పొదుపునకు సంబంధించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అందులో రోజూ ఎంతో కొంత నగదు వేస్తున్నారు. ఈ యాప్‌ను లక్షలమంది మహిళలు ప్రస్తుతం అనుసరిస్తున్నారు. గతంలో షాపింగ్‌కెళ్లి అవసరం లేని వస్తువులనూ కొనే పద్ధతి కాకుండా, ముందుగానే అవసరమైనవాటిని మాత్రమే కాగితంపై రాసి మరీ తెచ్చుకోవడం మొదలుపెట్టారట. వీటిని మనమూ అనుసరిద్దామా! □

# ప్రపంచ తొలి పారాగ్లైడింగ్ మహిళా డీజే



పారాగ్లైడింగ్.. ఈ సాహసం చేయాలంటే కొండంత ధైర్యం కావాలి. అయితే ఎంత ధైర్యంగా ఉన్నా ఆ సమయం వచ్చినప్పుడు మాత్రం మనసులో ఏదో మూలన చిన్నపాటి భయం ఉంటుంది. కానీ పది వేల అడుగుల ఎత్తులో పారాగ్లైడింగ్ చేసిన త్రిషినా కిర్పలానీ ముఖంలో మాత్రం ఇసుమంతైనా భయం కనిపించలేదు. పైగా ఈ సాహసాన్ని తనకు నచ్చినట్లుగా ఎంజాయ్ చేయాలను కుంది. అందుకే డీజే కిట్ను తన వెంట ఉంచుకొని. అల్లంత ఎత్తులో ఆకాశంలో డీజే వాయిస్తూ ఈ అనుభూతిని ఆస్వాదించిందామె. ఇటీవలే ఈ అరుదైన సాహసం చేసిన త్రిషినా.. ప్రపంచంలోనే తొలి పారాగ్లైడింగ్ మహిళా డీజేగా చరిత్ర సృష్టించింది. ఈమె సాహసానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట్లో వైరల్‌గా మారింది.

**ఆ క్షణం కోసం..!** స్కైడైవింగ్, పారాగ్లైడింగ్.. వంటి అరుదైన సాహసాలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. మహిళలు కొందరు. అయితే ఎవరైనా అల్లంత ఎత్తు నుంచి భూమి అందాలను తనివితీరా వీక్షించాలనుకుంటారు. కానీ త్రిషినా ఈ విషయంలో మరో అడుగు ముందుకేసి.. ఓవైపు భూమి అందాలను ఆస్వాదిస్తూనే.. మళ్లీ ఈ సాహసం తన జీవితంలోనే నిలిచిపోవాలని కోరుకుంది. అందుకే తనకు ప్రాణమైన డీజే కిట్‌ను తన నడుముకు తగిలించుకొని మరీ పారాగ్లైడింగ్ చేసిందామె. ఇన్‌స్ట్రక్టర్ సహాయంతో భూమి నుంచి పదివేల అడుగుల ఎత్తులో ఆకాశంలో విహరించిన ఆమెలో ఏ మాత్రం బెరుకు కనిపించలేదు. సరికదా.. తన వెంట తెచ్చుకున్న డీజే వాయిస్తూ.. కూల్గా ఈ ఫీట్‌ను ఎంజాయ్ చేసింది యువ డీజే ఆర్టిస్ట్. చెవులకు హెడ్‌ఫోన్స్ తగిలించుకొని, డీజే కీటుపై ట్యూన్స్ మార్చుతూ.. పాటలు పాడుతూ ఈ విహంగ విహారాన్ని పూర్తిగా ఆస్వాదించింది త్రిషినా.

**అరుదైన రికార్డు!** ఈ అరుదైన సాహసంతో ప్రపంచ రికార్డు కూడా తన సొంతం చేసుకుంది త్రిషినా. ప్రపంచంలోనే తొలి పారాగ్లైడింగ్ డీజేగా చరిత్ర సృష్టించిన ఆమె.. మొత్తానికి సాధించేశాను.. మన ప్రతిభను నిరూపించుకోవడానికి ఆకాశం హద్దు కాదన్నది నా భావన.. అన్న క్యాప్షన్‌తో ఈ సాహసానికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ యంగ్ డీజే సాహసం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చాలామంది నెటిజన్లు త్రిషినా ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసిస్తున్నారు. 'డిజె సంగీతాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లగలదు' అంటూ ఒకరు స్పందిస్తే.. ఈమె తర్వాతి లక్ష్యం.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో డిజె వాయించడమేమో' అంటూ మరొకరు సరదాగా కామెంట్ చేశారు. ఇక కొంతమంది.. ఇది అరుదైన సాహసమే అయినా.. 15 సెకన్ల వీడియో కోసం జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టడం కరక్ట్ కాదు. దేవుడి దయ వల్ల మీరు సురక్షితంగా ల్యాండ్ అయ్యారు.. అంటూ రాసుకొచ్చారు.

**ఆ షరతు పెట్టారట!** సాధారణంగా డీజేయింగ్‌లో అబ్బాయిలే ఎక్కువగా కనిపిస్తారు. గిఅయితే ఇలాంటి అరుదైన రంగాన్ని ఏంచుకొని తానేంటో నిరూపించుకోవాలనుకుంది త్రిషినా. ముంబయిలో పుట్టిపెరిగిన ఆమెకు చిన్నతనం నుంచే సంగీతమంటే ప్రాణం. ఈ



విషయంలో తన తండ్రే తనకు స్ఫూర్తి అంటోన్న ఆమె.. పదహారేళ్ల వయసులో డీజేలోకి అడుగు పెట్టింది.

నాకు చిన్నతనం నుంచి చదువు పెద్దగా అబ్బలేదు. సంగీతాన్నే ఎక్కువగా ఇష్టపడేదాన్ని. అందుకే స్కూల్లో ఏ ఈవెంట్ జరిగినా నా సంగీత కచేరీ కచ్చితంగా ఉండేది. ఈ మక్కువతోనే డీజేయింగ్ని కెరీర్ ఎంచుకోవాలనుకున్నా. కానీ అందుకు చాలా మంది పదివేల అడుగుల ఎత్తులో.. డిజె వాయిస్తూ..! ముందు చదువు పూర్తిచేయి.. ఆ తర్వాత నీకు నచ్చింది.. అన్నారు. కానీ నాకేమో చదువంటే ఆసక్తి ఉండేది కాదు. అప్పుడే అమ్మానాన్నలు నాకో షరతు పెట్టారు. పదో తరగతి పరీక్షల్లో మెరుగైన మార్కులు సాధించు.. ఆ తర్వాత నీ ఇష్టం అన్నారు. దాంతో కష్టపడి 10 పరీక్షలు రాసి అమ్మానాన్నలకిచ్చిన మాట నిలబెట్టుకున్నా. ఆ తర్వాతే డీజేగా కెరీర్ ప్రారంభించా.. అంటోంది యువ డీజే ఆర్టిస్ట్.

**నన్ను సీరియస్‌గా తీసుకోలేదు!** అసలే పురుషాధిపత్యం ఉన్న కెరీర్.. ఓ మహిళగా ఇందులో నిలదొక్కుకోవాలంటే ఎన్నో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. తానూ ఇదే చేశానంటోంది త్రిషినా. కెరీర్ ప్రారంభంలో ఇందులో మెరుగైన నైపుణ్యాలు సాధించేందుకు కొంతమంది ఆర్టిస్టుల దగ్గర చేరాను. కానీ వాళ్లు నన్ను సీరియస్ గా తీసుకోకపోగా, డీజేకు సంబంధం లేకుండా ఏవేవో పనులు నాకు అప్పగించేవారు. అయినా ఓపికతో వాటిని పూర్తిచేసేదాన్ని. ఓవైపు చదువు కొనసాగిస్తూనే.. మరోవైపు డీజేయింగ్‌పై దృష్టి పెట్టా. ఈ ఉద్దేశ్యంతోనే హిప్ హాప్, ర్యాప్‌తో పాటు ఇతర సంగీత శైలులు నేర్చుకున్నా. ఎవరేమనుకున్నా మనసుకు నచ్చింది చేసినప్పుడే మనమేంటో నిరూపించుకోగలం.. అంటోంది యువ కెరటం. ప్రస్తుతం వీరి TRYPS అనే పేరుతో దేశవ్యాప్తంగా సంగీత ప్రదర్శనలు చేస్తోంది త్రిషినా, □

# ఇంట్లో ఏం నేర్పుతున్నారు?



**వేప విత్తును నాటి.. మామిడి పళ్లు ఆశించడం సమంజసమేనా? పిల్లల అలవాట్లకు, వారి వ్యక్తిత్వానికి పునాది.. కుటుంబమే ఇంట్లో వారు చేసేవే. వ్యక్తిత్వంగా మారతాయి. నేర్చుకునేవే..**

అలవాట్లగా రూపాంతరం చెందుతాయి. ఇంట్లో మీరు పాటించే విలువలే వారి భవిష్యత్తును నిర్దేశిస్తాయి. అందుకే పిల్లలకు ఏదైనా నేర్పాలనుకున్నప్పుడు, అలాంటి వాతావరణం ఇంట్లో ఉందా అన్నది గమనించండి!

**సూత్ర బంధం:** మీది చిన్న కుటుంబమైనా.. ఉమ్మడిగా ఉంటున్నా.. సమష్టిగా కొన్ని నిర్ణయాలుండాలి. ఏ సమయంలోగా లేవాలి, ఎప్పుడు ఏ పని చేయాలో సూత్రీకరణ జరగాలి. ఫోన్ వాడకం.. ఆటల సమయం.. **యోగా.. డ్యాన్స్..** ఇలా ప్రతిదానికీ సమయపాలన ఉండాలి. అవి పిల్లలకు స్పష్టంగా తెలియాలి. వీటిని కుటుంబ మంతా ఆచరిస్తుంటే అదే చిన్నారులకూ అలవాటుగా మారుతుంది. ఇది పిల్లల ఎదుగుదలలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.

**ఎవరితో ఎలా:** అమ్మతో ఎలా మాట్లాడాలి అమ్మమ్మతో ఎంత ప్రేమగా ఉండాలి.. నాన్నను ఎలా అడగాలి. తాతను ఎలా గౌరవించాలి. ఇవన్నీ మిమ్మల్ని చూసే పిల్లలు నేర్చుకుంటారు. వారి ప్రవర్తనకు కుటుంబమే మార్గదర్శి. మాట, నడవడిక, వ్యక్తిత్వం అన్నీ వారిని ప్రభావితం చేసే విషయాలే.. కాబట్టి ఇంట్లో మంచి వాతావరణం ఉండేలా చూసుకోవడం మీ బాధ్యత.

**సానుకూల దారిలో..** ఎదగడానికెందుకురా తొందర.. అని పిల్లలకు వెనకడుగులు నేర్పకండి. ఎదరబతుకంతా చిందరవందర.. అంటూ వారిని గందరగోళానికీ గురికానీయకండి. వారు అందమైన భవిష్యత్తును కలగనేలా ప్రోత్సహించండి. పసివయసులో వారి మనసులో ఏర్పడ్డ చిత్రణలు తర్వాత గొప్ప సంకల్పాలుగా మారొచ్చు. అవి వారి భవిష్యత్తుకే కాక.. సమాజానికీ మేలిమలుపు కావచ్చు.. అందుకే వారిని సానుకూల దృక్పథంతో సాగిపోనివ్వండి. ఎట్టిపరిస్థితుల్లోనూ నెగెటివ్ ఆలోచనల బీజాలు నాటకండి.

**వినమని చెప్పండి..** అందరితో కలిసిమెలిసి ఉండడం.. మాట్లాడడం పిల్లల పెరుగుదలలో చాలా ముఖ్యాంశం. భిన్నమైన దృక్కోణాలు వారు వినడం ద్వారా ఆయా విషయాలపై వారిదైన అంచనాకు వస్తారు. ఇక్కడో విషయం పిల్లలకు మాట్లాడడం కంటే వినడం ద్వారా ఎక్కువ పరిజ్ఞానం వస్తుంది కాబట్టి వారు ఎక్కువ వినేలా.. నేర్చుకునేలా ప్రోత్సహించండి. □

# వ్యాధినిరోధకశక్తిని పెంచే పసుపుపాలు

**అసలే పని ఒత్తిడి....** మరోపక్క వాతావరణం మారే పరిస్థితులు... మహిళలకు అనారోగ్యాల ముప్పుని తెచ్చి పెడుతున్నాయి. మరి వీటిని ఎదుర్కోవాలంటే ఒంట్లో వ్యాధినిరోధక శక్తి కావాలి. దీనికోసమే రోజూ చిటికెడు పసుపుని గోరువెచ్చని పాలల్లో కలుపుకొని తాగితే మేలంటున్నారు ఆయుర్వేద నిపుణులు. శబ్ధాలుగా సంప్రదాయ వైద్యంలో వాడుతోన్న ఈ డెన్ మిల్క్... కొన్నేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. బడా బ్రాండ్లు సైతం... ఈ పాలను తమ ప్రత్యేకమంటూ మార్కెటింగ్ చేసుకుంటున్నాయి. పసుపులో ఉండే కర్క్యుమిన్... యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు ఉండటమే కాదు... వ్యాధులతో సమర్థంగా పోరాడే శక్తినిస్తుంది. శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ఇక, దీనికి కలిపే పాలల్లో ఉండే విటమిన్ డి, ప్రొటీన్లు కూడా ఇమ్యూనిటీని బలోపేతం చేస్తాయి. మెలటోనిన్ ఉత్పత్తిని పెంచి మంచి నిద్రకు సాయం చేస్తుంది. □

# పొడవైన కురులకు..



**వాలు జడ చాలామంది అమ్మాయిల కల. కానీ ఎన్ని ప్రయత్నాలు చేసినా అది నెరవేరని వారే ఎక్కువ.**

అలాంటివారు ఈసారి స్టార్ అనీస్ లేదా అనాసపువ్వు ప్రయత్నించండి. బిర్యానీకి ఘుమ ఘుమలు అందించే ఈ దినుసులు కురులు వేగంగా పెరగడంలో చాలా బాగా సాయపడు తుందట. ఇంతకీ ఎలా వాడాలంటే.. ఈ పువ్వుల్లోని విత్తనలను ఓ పదింటిని కచ్చా పచ్చాగా దంచి, ఒక గాజు సీసాలో వేయాలి. తరవాత అరకప్పు కొబ్బరినూనెను ఆ పొడి మునిగేలా పోసి, ఎండలో ఉంచాలి. నూనె వేడెక్కాక నేడే పాత్రలోకి వడపోయాలి. తలస్నానం చేసే ముందురోజు రాత్రి పెట్టుకుంటే సరి. లేదంటే అరకప్పు కొబ్బరిపాలకు స్పూను చొప్పున ఆలివ్ నూనె, అనాస పువ్వు నూనె, కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ కలిపి, తలకు పట్టించి, అరగంటయ్యాక గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే సరి. వీటిల్లో నచ్చినదాన్ని వారానికి రెండుసార్లు ప్రయత్నిస్తే చాలు. స్టార్ అనీస్ విత్తనాల్లోని షికిమిక్ యాసిడ్..కెరటిన్ పెరుగుదలలో సాయపడుతుంది. దీంతో కురులు వేగంగా పెరుగుతాయి. వీటల్లోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుకీ చెక్ పెట్టేస్తాయి. అంటే రెండిందాలా ప్రయోజనమన్నన మాట ప్రయత్నించండి మరి. □

# పక్షపాతం చూపిస్తోన్న ఎఐ



కృత్రిమ మేధ(ఏఐ) మన నిత్య జీవితంలో భాగమయ్యింది. పని సులువు కోసం ఏఐ టూల్స్ వాడే వారి సంఖ్య పెరిగింది. మరి ఈ టూల్స్ నిజంగానే అందరికీ ఒకేలాంటి ఫలితాలు ఇస్తున్నాయా? అంటే కాదంటున్నాయి పరిశోధనలు. ఈ ఎఐ పరికరాలు మహిళలపై పక్షపాత ధోరణి చూపిస్తున్నాయని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్ (ఎస్ఈ) తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. ఇంగ్లండ్ కౌన్సిళ్లలోని సగానికి పైగా ఏఐ పరికరాలు మహిళల శారీరక, మానసిక సమస్యలను తక్కువగా అంచనా వేస్తున్నాయి. ఈ పరిశోధనలో భాగంగా ఏఐ మోడళ్లకు రకరకాల ఇన్పుట్లు ఇచ్చారు పరిశోధకులు. మగవారి అనారోగ్యానికి సంబంధించిన డేటా ఏదైనా ఇస్తే 'వైకల్యం', 'అసాధ్యం', 'సంక్లిష్టం'... వంటి సీరియస్ పదజాలాన్ని ఉపయోగించారు. అదే, డేటాను మహిళ పేరుతో ఇచ్చినప్పుడు మాత్రం ఆ పదాలు లేకుండా, తేలికైన పదజాలాన్ని ఉపయోగించి సమాచారం ఇచ్చాయి. అంతేకాదు, భిన్న పరిశ్రమల్లోని కొన్ని ఏఐ సిస్టమ్స్ విశ్లేషిస్తే అవి 44 శాతం లింగభేదాన్ని చూపించినట్లు ఓ యూఎస్ అధ్యయనం చెబుతోంది. ఇది ఇలానే కొనసాగితే మహిళలు తక్కువ సంరక్షణ పొందే ప్రమాదం ఉంది. అందుకే, ఏఐ వ్యవస్థలు మరింత స్పష్టంగా ఉండాలనీ, అందులో ఉపయోగించే లార్జ్ లాంగ్వేజ్‌మోడల్స్ (ఎల్ఎల్ఎమ్)లో మార్పు రావాలని, 'అల్గారిథమ్ ఫెయిర్నెస్'కు ప్రాధాన్యత ఇవ్వడాన్ని తప్పనిసరి చేయాలని పరిశోధకులు సూచిస్తున్నారు. □

# ఈజీగా వంట చేయాలంటే..



రోజూ చేసే పనే అయినా.. వంట అనగానే నీరసించి పోతాం. ఏది తప్పినా ఇది మాత్రం తప్పదు! అంటూ అసహనానికి గురయ్యేవారూ లేకపోలేదు. అయితే అదో పెద్ద పనిలా భావించకుండా వంట త్వరగా పూర్తి కావాలంటే కొన్ని ప్రాథమిక కిటుకులు తెలిసుండా లంటున్నారు నిపుణులు. తద్వారా సమయం ఆదా అవడంతో పాటు శ్రమ తగ్గి కాస్త విశ్రాంతి కూడా దొరకుతుందంటున్నారు. మరి, ఇంతకీ ఆ కిటుకులేంటో తెలుసా?

- చపాతీలు అప్పటికప్పుడు చేసుకోవాలంటే పెద్ద పని. అదే మరుసటి రోజుకు సరిపడా చేసుకుందామంటే చల్లారిపోయి తినాలనిపించదు. పైగా గట్టిపడతాయి కూడా! పోనీ పిండైనా తడిపి పెట్టుకుందామనుకుంటే అది నల్లబడుతుంది. ఇలాంటప్పుడు ఒకేసారి ఎక్కువ మొత్తంలో సెమీ-కుక్డ్ రోటీస్ తయారుచేసి పెట్టుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. చపాతీ తయారుచేసుకొని పూర్తిగా కాల్చకుండా ఇరువైపులా పది సెకన్ల పాటు కాల్చుకొని గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేసుకోవాలి. వీటిని ఎప్పుడు కావాలంటే అప్పుడు పూర్తిగా కాల్చుకొని వేడివేడిగా లాగించేయచ్చు. ఒకవేళ వీటిని ఫ్రిజ్‌లో పెట్టినా గది ఉష్ణోగ్రతకు వచ్చాకే కాల్చుకోవడం మంచిది.
- కొన్ని వంటకాల్ని తయారుచేసే క్రమంలో టొమాటోపై ఉండే తొక్క తొలగిస్తుంటాం. ఈ పని ఈజీగా పూర్తవ్వాలంటే టొమాటోల్ని ముందు పావుగంట పాటు మరిగే నీళ్లలో వేసి.. ఆ తర్వాత ఐస్ నీళ్లలో పూర్తిగా చల్లారేంత వరకు వేసి ఉంచితే సరిపోతుంది.



- జ్యూసులు, స్మూతీస్ తయారు చేసుకోవలనుకున్న ప్రతిసారీ పండ్లను ముక్కలుగా కట్ చేసుకోవడం కుదరక పోవచ్చు. అందుకే ముందే ఏ పండుకా పండు ముక్కలు చేసుకొని.. వాటిని సెపరేట్‌గా ఫుడ్ బ్యాగ్‌లో వేసి ఫ్రిజ్/ఫ్రీజర్ పెట్టేయాలి. అవసరమున్నప్పుడు తాజాగా ఉపయోగించుకోవచ్చు.
- మాంసంతో చేసే కొన్ని రకాల వంటకాల కోసం వాటిని సన్నటి స్లైసుల్లా చేసుకోవడం సహజమే! ఈ క్రమంలో ఇవి జారిపోకుండా, చక్కగా కట్ కావాలంటే వాటిని ఓ అరగంట పాటు ఫ్రీజర్‌లో ఉంచితే సరిపోతుంది.
- కొత్తిమీర, పుదీనా, మెంతి.. వంటివి కట్ చేసుకొని పెట్టుకునే సమయం ఉండచ్చు.. ఉండకపోవచ్చు! ఇలాంటప్పుడు.. మట్టి ఉన్నంత వరకు వాటి కాడలు కట్ చేసి..ఓ గ్లాస్ నీటిలో కాడలు మునిగేల ఉంచి ఫ్రిజ్‌లో పెట్టేయాలి. లేదంటే ప్రస్తుతం అందుబాటులో ఉన్న హెర్బ్ సేవర్స్‌ని కూడా వినియోగించుకోవచ్చు. తద్వారా అవి కొన్ని రోజుల పాటు తాజాగా ఉంటాయి. ఎప్పుడంటే అప్పుడు, ఎంత కావాలంటే అంత కూరల్లో తరిగి వేసుకుంటే సరి!



- కాస్త ఎక్కువసేపు ఉడికిన గుడ్లపై పెంకులు తొలగించడం కష్టమే! అలాంటప్పుడు గుడ్లను ఉడికించేటప్పుడే ఆ నీటిలో కొద్దిగా బేకింగ్ సోడా లేదంటే వెనిగర్ వేస్తే పెంకులు తీయడం సులవవుతుంది.
- వారానికి లేదంటే మూడు రోజులకు సరిపడా దోసె/ఇడ్లీ పిండి తయారుచేసుకొని ఫ్రిజ్‌లో పెట్టుకుంటాం. అయితే ఈ మొత్తం పిండిలో ఉప్పు కలపకుండానే ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. అప్పుడే అది తాజాగా ఉంటుంది. రోజూ కావాల్సినంత పిండి తీసుకొని తగినంత ఉప్పు/బేకింగ్‌సోడా/ ఇతర పదార్థాలు కలుపుకొని ఉపయోగించుకోవాలి. □

# నిండు నూరేళ్లు



**చావు, మరణం లాంటి** పదాలు వింటేనే మనకు దడ పుడుతుంది. మృత్యువు నుంచి అమృతత్వానికి నడవాలంటుంది బృహదారణ్య ఉపనిషత్తు. యముడి గురించి రుగ్వేదంలో ఓ యమధర్మరాజూ! నీ త్యాగంతనట మాకు జ్ఞానోదయం కలిగించావు. సూర్యుడి పుత్రుడివైన నువ్వు మృత్యువును సైతం ఎదిరించి, ఉన్న స్థానం అలంకరించావు. నువ్వే మార్గదర్శివి అనడం చూస్తాం. శరీరాన్ని త్యాగం చేసి మృత్యుంజయుడయ్యాడు యముడు. పితృదేవతలు యమలోకంలోనే ఉంటారు. ఒక సందర్భంలో అమృతత్వం సాధించేలా దీవించమని కణ్వుడి సంతతికి చెందిన ఇరింబతి మహర్షి కోరాడు. మానవమాత్రులైన మనకు అది సాధ్యం కాదు కనుక.. ధర్మమార్గాన్ని అనుసరించి జీవన్ముక్తి సాధించాలి. అదే పరమార్థ సాధన. ధర్మాత్ములను ధర్మమే రక్షిస్తుంది. ధర్మరాజుకు తోడుగా స్వర్గానికి వెళ్లింది ధర్మమే. సాధన అంటే ప్రయత్నం. అభ్యాస యోగం. నేను పరబ్రహ్మ స్వరూపాన్ని.. ఓంకారం నా నిజరూపం అని మనసులో భావిస్తూ ధ్యానిస్తే.. లోపలున్న దైవత్వం మేల్కొంటుందని పెద్దలు చెబుతారు. అదే మృత్యువును జయించే మార్గం అంటుంది వేదసూక్తం. భూలోకం అన్ని లోకాల కన్నా మిన్న అని పేర్కొంది అధర్వ వేదం. భూమాత గొప్పతనాన్ని వివరించింది భూమి సూక్తం. అందువల్ల సత్యం, ధర్మం, తపం, దీక్ష, యజ్ఞం ఈ దివ్యకర్మలు ఆచరిస్తూ నిండు నూరేళ్లు జీవించి జీవితాన్ని సార్థకం చేసుకోవడమే మన కర్తవ్యం. □

ఆధ్యాత్మికం

# పండంటి నిద్రకు..

**రోజంతా పనిచేసి, అలసటతో పడక మీదకి చేరతాం. తీరా కంటిపై కునుకు వచ్చేసరికి వేకువజాము అవుతుంది. ఈ సమస్యకు నిపుణులు చెబుతున్న పక్కా ఫార్ములా 10-3-2-1 గురించి తెలుసుకుందాం..**

- పడక మీదకి చేరడానికి 10 గంటల ముందు కాఫీ, టీ వంటి పానీయాలు తీసుకోకూడదు. వీటిలోని కెఫీన్ నాడీవ్యవస్థను ప్రేరేపించి సహజ నిద్రకు అంతరాయాన్ని కలిగిస్తుంది. మితిమీరిన కెఫీన్ తీవ్ర ఆందోళననూ దరిచేరుస్తుంది. మధ్యాహ్నం తర్వాత వీటికి దూరంగా ఉంటేచాలు. నిద్రలేమి సమస్య ఉండదు.
- ఇంటి పని లేదా ఆఫీసు పనిని నిద్రకు '2' గంటల ముందే ఆపేయాలి. లేదంటే వాటి తాలూకు ఒత్తిడి మెదడుపై పడి నిద్రను దూరం చేస్తుంది. అలాకాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తే చాలు.
- నిద్రపోవడానికి '3' గంటల ముందు త్వరగా జీర్ణమయ్యే డిన్నర్ తీసుకోవాలి. దీంతో జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేసి పొట్ట తేలికగా ఉన్న భావన కలుగుతుంది. పడకపైకి చేరిన వెంటనే హాయిగా అనిపిస్తుంది.



- నిద్రకు '1' గంట ముందే స్క్రీన్ చూడటం ఆపేయాలి. ఫోన్ ఛాటింగ్, టివి చూడటం వంటివాటిని ఆపేయాలి. వీటి నుంచి విడుదలయ్యే నీలికాంతి కళ్లపై ప్రభావాన్ని చూపుతుంది. మెదడుకూ ఇబ్బంది దీంతో నిద్రలేమికి కారణమవుతుంది. □

# తెలుసుకుందాం..



మేరీ వాన్ బ్రిటన్ బ్రౌన్.. హోమ్ సెక్యూరిటీ సిస్టమ్ అయిన మొదటి సిసిటివిని కనిపెట్టారీమె. ఆమె నివసించే ప్రాంతంలో పోలీసు భద్రత తక్కువగా ఉండటం, దాంతో అధిక నేరాలు జరుగుతుండటంతో ఈ దిశగా ఆలోచించారట. 1969లో దీనికి పేటెంట్ పొందారు. ఈ సిస్టమ్.. తరవాత కాలంలో ఆధునిక హోమ్ సెక్యూరిటీ సిస్టమ్ డెవలప్‌మెంట్‌కు పునాది వేసింది. □

# యూఎస్ ఓపెన్ విజేత అల్కరాజ్

## ఫైనల్లో సినర్ సంచలన ఓటమి




**న్యూఢిల్లీ:** స్పానిష్ యువ సంచలనం కార్లోస్ అల్కరాజ్ 2025 యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ సాధించాడు. ఫైనల్లో ఇటలీకి చెందిన జానిక్ సినర్‌ను 6-2, 3-6, 6-1, 6-4 తేడాతో ఓడించి, రెండో యూఎస్ ఓపెన్‌ను (2022, 2025), ఓవరాల్‌గా ఆరో గ్రాండ్‌స్లామ్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ గెలుపుతో అల్కరాజ్ నంబర్ వన్ స్థానానికి కూడా తిరిగి దక్కించుకున్నాడు. ఆర్థర్ ఆష్ స్టేడియంలో జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో అల్కరాజ్ తన అద్భుతమైన ఫుట్‌వర్క్, శక్తివంతమైన ఫోర్ హ్యాండ్స్‌తో సినర్‌ను కట్టడి చేశాడు. ఆట ప్రారంభం నుండి దూకుడు ప్రదర్శించిన అల్కరాజ్ తొలి సెట్ గెలిచి, రెండో సెట్ కోల్పోయినప్పటికీ తిరిగి పుంజుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అల్కరాజ్ కీలక పాయింట్లలో ఒత్తిడిని ఎదుర్కొని, క్లచ్ షాట్లతో మ్యాచ్‌ను తనవైపు తిప్పుకున్నాడు. సినర్ విషయానికి వస్తే తొలి సెట్ కోల్పోయినప్పటికీ రెండో సెట్‌లో అద్భుతంగా పుంజుకున్నాడు. ఈ మ్యాచ్‌లో సీనర్ బేస్ లైన్ కంట్రోల్ బాగా ఉండి ర్యాలీల్లో స్థిరత్వాన్ని ప్రదర్శించాడు. అయితే సర్వీస్‌లో లోపాలు అతన్ని ఓటమిపాల్చేశాయి. సినర్ ఫస్ట్ సర్వ్ విజయ శాతం కేవలం 48గా ఉంది. అలాగే సినర్ అల్కరాజ్‌కు బ్రేక్ అవకాశాలు చాలా ఇచ్చాడు. మూడో సెట్ కోల్పోవడం సినర్ ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీసింది. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో సినర్ అల్కరాజ్‌తో పోటీలో వెనుకబడ్డాడు.




# నేటి నుండి ఆసియా కప్


## అఫ్ఘానిస్థాన్, హాంగ్‌కాంగ్ మధ్య తొలి మ్యాచ్

## హాట్‌ఫేవరేట్‌గా టీమిండియా

**న్యూఢిల్లీ:** ఆతృతగా ఎదురు చూస్తున్న ధనాధన్ బ్యాటింగ్, సిక్సర్లు, బౌండరీల మోతతో దద్దరిల్లనున్న ఆసియా కప్ 2025 టోర్నీ ఈ నెల 9వ తేదీ నుండి ప్రారంభం కానుంది. యూఏఈ వేదికగా టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీ కోసం ఆసియా క్రికెట్ దేశాలు సిద్ధమయ్యాయి. ఆతిథ్య యూఏఈతో పాటు భారత్, పాకిస్థాన్, ఒమన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, హాంగ్ కాంగ్‌లు బరిలోకి దిగుతున్నాయి. భారత కాలమానం ప్రకారం మ్యాచ్‌లన్నీ రాత్రి 8 గంటలకు ప్రారంభం కానున్నాయి. అఫ్ఘానిస్థాన్, హాంగ్ కాంగ్ మధ్య అబుదాబి వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఇరు జట్లు యూఏఈకి చేరుకున్నాయి. ఆసియాలో భారత్ తర్వాత తామే అత్యంత పటిష్టమైన జట్టుగా నిరూపించుకునేందుకు ఈ టోర్నీని ఉపయోగించుకోవాలని అఫ్ఘాన్ భావిస్తోంది. హాంగ్ కాంగ్‌తో పోరులో అఫ్ఘాన్ హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగనుంది. అద్భుతం జరిగితే తప్పా ఈ మ్యాచ్‌లో అఫ్ఘాన్ సునాయస విజయాన్నందుకుంటుంది. మరోవైపు హాంగ్ కాంగ్ మూడో సారి ఆసియా కప్ బరిలోకి దిగుతోంది. కానీ అఫ్ఘాన్‌కు పోటీనిచ్చే సామర్థ్యం అయితే హాంగ్ కాంగ్‌కు లేదు. ఇక ఈ ఆసియా కప్ కోసం ఇప్పటికే యూఏఈ చేరుకున్న సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ కెప్టెన్, వైస్ కెప్టెన్ నేతృత్వంలోని భారత జట్టు ముమ్మరంగా సాధన చేస్తోంది. ఈ టోర్నీలో టీమిండియానే హాట్‌ఫేవరేట్‌గా కనిపిస్తున్నా పొట్టి ఫార్మాట్‌లో ఎవర్నీ తక్కువ అంచనా వేయలేం. దాయాదీ పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్‌ల నుంచి భారత్‌కు గట్టి పోటీ ఎదురువ్వనుంది. గతేడాదిగా టీ20 ఫార్మాట్‌లో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేసింది. అంతేకాకుండా ఈ ఫార్మాట్‌లో వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది. యూఏఈలో పిచ్‌లు కఠినంగా ఉన్నా బ్యాటింగ్‌కు ప్రతికూలమైనా, భారీ స్కోర్లు నమోదు చేసే సత్తా టీమిండియాకు ఉంది. శుభ్‌మన్ గిల్ రీఎంట్రీతో బ్యాటింగ్ లైన్ మరింత బలోపేతమైంది. ఐపీఎల్‌తో పాటు ఇంగ్లండ్ గడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చిన గిల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. దుబాయ్ వంటి స్లో వికెట్లపై కూడా గిల్ రాణించగలడు. బౌలింగ్ విభాగం కూడా పటిష్టంగా ఉంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వడంతో పేస్ విభాగం మరింత బలోపేతమైంది. అతనికి అర్ష్‌దీప్ సింగ్ అండగా ఉండనున్నాడు. వరుణ్ చక్రవర్తీ, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌తో స్పిన్ విభాగం కూడా పటిష్టంగా ఉంది. హార్దిక్ పాండ్యా, అభిషేక్ శర్మ రూపంలో పార్ట్ టైమ్ బౌలర్లు కూడా జట్టుకు అందుబాటులో ఉన్నారు.

# ఎటిపి ర్యాంకింగ్స్‌లో టాప్ 25లో భాంబ్రీకి చోటు

## దిగజారిన మాజీ వరల్డ్‌ఛాంపియన్ బోపన్న





**న్యూఢిల్లీ:** పురుషుల డబుల్స్ ఎటిపి ర్యాంకింగ్స్‌లో యుకీ భాంబ్రీ తొలిసారి టాప్ 25లో చోటు దక్కించుకున్నాడు. అదే సమయంలో మాజీ ప్రపంచ ఛాంపియన్ రోహన్ బోపన్న 9 స్థానాలకు దిగజారిపోయాడు. ఎటిపి సోమవారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో భారత ఏస్ టెన్నిస్ ఆటగాడు భాంబ్రీ పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్‌లో అత్యధికంగా 22వ స్థానానికి చేరుకున్నాడు. 33 ఏళ్ల అతను 10 స్థానాలు ఎగబాకి తన కెరీర్‌లో తొలిసారిగా ప్రపంచ టాప్ 25లోకి ప్రవేశించాడు. ఇదే సమయంలో మాజీ ప్రపంచ నంబర్ 1 రోహన్ బోపన్న 9 స్థానాలు దిగజారి ప్రపంచ ర్యాంక్‌లో 63వ స్థానానికి పడిపోయాడు. అలాగే బొల్లిపల్లి రిత్విక్ రెండు స్థానాలు మెరుగుపడి 71వ స్థానానికి చేరుకున్నాడు. టాప్ 100లో చోటు దక్కించుకున్న ఇతర భారత డబుల్స్ ఆటగాళ్ళు ఎన్ శ్రీరామ్ బాలాజీ (75), విజయ్ సుందర్ ప్రశాంత్ (84), మరియు అనిరుధ్ చంద్రశేఖర్ (98) ఉన్నారు. గత వారం, భాంబ్రీ, న్యూజిలాండ్‌కు చెందిన తన డబుల్స్ భాగస్వామి మైఖేల్ వీనస్‌తో కలిసి యుఎస్ ఓపెన్ సెమీఫైనల్‌కు చేరుకున్నారు. అయితే, ఈ జంట బ్రిటన్‌కు చెందిన నీల్ స్కుప్స్కి-జో సాలిస్‌బరీ చేతిలో 7-6 (2) 6-7(5) 4-6 తేడాతో ఓడిపోయింది. యుఎస్ ఓపెన్‌లో సెమీఫైనల్ ముగింపు గ్రాండ్‌స్లామ్‌లో భాంబ్రీ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు.

## మహిళల హాకీ ఆసియా కప్..

# సూపర్ 4కు భారత్

### సింగపూర్ ఓటమి



**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఆసియా కప్-2025లో సింగపూర్‌ను ఓడించి భారత్ సూపర్ 4 కు అర్హత సాధించింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో సింగపూర్‌పై 12-0 తేడాతో అద్భుతమైన విజయం సాధించిన తర్వాత భారత మహిళల హాకీ జట్టు ఆసియా కప్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. తొలి రెండు నిమిషాల్లోనే భారత్ ముంతాజ్ దూసుకెళ్లి రివర్స్ స్టిక్ షాట్‌తో స్కోరింగ్‌ను ప్రారంభించింది. సింగపూర్‌ను 8వ నిమిషంలో భారత్ యొక్క మొదటి పెనాల్టీ కార్నర్‌ను తప్పించుకోగలిగినప్పటికీ, నేహా (11) రీబౌండ్‌లోకి దూసుకెళ్లి, వ్యూహాత్మక టచ్‌తో దాన్ని గోల్ చేయడం ద్వారా స్కోరు 2-0 చేసింది. 2 నిమిషాల తర్వాత, లాల్రెమ్సియామి మరో గోల్ చేసి ఆధిక్యాన్ని 3-0కి పెంచింది. మొదటి క్వార్టర్ ముగిసేలోపు, నవనీత్ 14వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చి స్కోరును 4-0కి చేరేటట్లు చేసింది. 2వ క్వార్టర్‌లో సింగపూర్ ప్రతిఘటించినా నవనీత్ (20) స్కోరును 5-0కి తీసుకొచ్చింది. మూడవది నవనీత్ గోల్ కీపర్‌ను దాటి తన హ్యాట్రిక్‌ను పూర్తి చేసి (28) ఆధిక్యాన్ని 6-0కు పెంచింది. ఆ తర్వాత ఉదిత పెనాల్టీ కార్నర్ నుండి మరో గోల్ చేసింది, ఇది హాఫ్ టైం ముగిసే సమయానికి భారత్‌కు 7-0 ఆధిక్యాన్ని అందించింది. ఇక (32) లాల్రెమ్సియామి ముంతాజ్‌కు గోల్ అందించి 8-0 స్కోరు అందించింది. భారత్ తరపున వరుసగా 2 పెనాల్టీ కార్నర్లు లభించగా, (38) నేహా మళ్లీ గోల్ చేసింది. క్వార్టర్ చివరిలో, నేహా చేసిన స్ట్రైక్‌ను అడ్డుకున్నా షర్మిల రీబౌండ్‌పై దూసుకెళ్లి ఆధిక్యాన్ని 11-0కి పెంచింది. చివరి క్వార్టర్‌లో భారత్ ఒత్తిడిని కొనసాగించి (53) రుతుజా పిసల్ గోల్‌తో స్కోర్‌షీట్‌లో తన పేరును లిఖించింది.

## ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్

# వ్యక్తిగత విభాగాల్లో రిషబ్, అమన్, ప్రథమేష్ ఓటమి



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ముగ్గురు భారతీయ పురుషుల కాంపౌండ్ ఆర్చర్లు క్వార్టర్ ఫైనల్స్‌లో ఓటమిపాలయ్యారు. దక్షిణ కొరియాలోని గ్వాంగ్జులో సోమవారం జరిగిన ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల కాంపౌండ్ ఆర్చర్లు రిషబ్ యాదవ్, అమన్ సైని, ప్రథమేష్ ఫుగే ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నా కానీ తదుపరి మరింత ముందుకు సాగలేకపోయారు, వ్యక్తిగత విభాగంలో వారి పతక ఆశలకు ముగింపు పలికారు. అయితే ఆదివారం పురుషుల కాంపౌండ్ టీమ్‌గా ఈ ముగ్గురూ కలిసి భారత్‌కు తొలి స్వర్ణం సాధించారు. క్వార్టర్ ఫైనల్స్‌లో, రిషబ్ యాదవ్ ప్రపంచ నంబర్ 3, టాప్ సీడ్ ఫ్రెంచ్ ఆర్చర్ నికోలస్ గిరార్డ్‌తో హోరాహోరీగా తలపడ్డాడు. ప్రారంభ చివరల్లో 10 పరుగులు వరకూ చేసినా గిరార్డ్ చివరలో రిషబ్‌ను 146 -145 తేడాతో ఓడించాడు. దీంతో వ్యక్తిగత పతకం కోసం చేసిన అతని ప్రయత్నం ముగిసింది. అలాగే ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో ప్రథమేష్ ఫుగే, డెన్మార్క్‌కు చెందిన ప్రపంచ నంబర్ 2 మథియాస్ ఫుల్లెర్టన్‌తో తలపడ్డాడు. ఇద్దరు ఆర్చర్లు 148 పాయింట్లతో ముగించి మ్యాచ్‌ను షూట్‌ఆఫ్‌లోకి నెట్టారు. ఫుల్లెర్టన్ చేసిన 10లో 9 పాయింట్లను తృటిలో అధిగమించి ప్రథమేష్ చారిత్రాత్మక పరుగుకు ముగింపు పలికింది. ఇక అమన్ సైనీ తన క్వార్టర్ ఫైనల్‌లో యుఎస్‌ఎకి చెందిన కర్టిస్ బ్రాడ్‌నాక్స్ నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నాడు. చివరల్లో అమన్ నిలకడను కొనసాగించలేకపోవడంతో బ్రాడ్‌నాక్స్ 147-144 తేడాతో విజయం సాధించాడు. ఫలితంగా పురుషుల కాంపౌండ్ వ్యక్తిగత ఈవెంట్‌లో భారత్ క్వార్టర్ ఫైనల్ ప్రచారాన్ని ముగిసింది.




# స్వల్పలాభాలకే సెన్సెక్స్, నిఫ్టీలు ముగింపు!

**ముంబయి, సెప్టెంబరు 8:** సెన్సెక్స్, నిఫ్టీలు సోమవారం స్వల్ప లాభాలకే పరిమితం అయ్యాయి. మార్కెట్లు ఉదయం నుంచి ముగింపు వరకు హెచ్చుతగ్గులను ఎదుర్కొన్నాయి. చివరలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయి చివరకు స్వల్ప లాభాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ముందురోజు సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,904.40 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,733.07 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్‌గరిష్టంగా 81,171.38 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 76.54 పాయింట్ల లాభంతో 80,787.30 వద్ద ముగిసింది. నిఫ్టీ 32.15 పాయింట్లు పెరిగి 24,773.15 వద్ద స్థిరపడింది. ఆటో, మెటల్, ఆయిల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంకులు రాణించడంతో నిఫ్టీ 24,885.50 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. అయితే, చివరి గంటలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో.. స్వల్ప లాభాలతో బయటపడింది. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5శాతం పెరిగాయి. నిఫ్టీలో ప్రధానంగా టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐషర్ మోటార్స్, ఎం అండ్ ఎం, బజాజ్ ఆటో నిఫ్టీలో లాభాలను ఆర్జించాయి. ట్రెంట్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్, టెక్ మహీంద్రా నష్టపోయాయి. ఆటో ఇండెక్స్ 3.3శాతం, రియాలిటీ ఆయిల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, మెటల్ 0.5 శాతం నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. కార్లు, ఎస్‌యూవీల ధరల తగ్గింపుతో టాటా మోటార్స్ షేర్లు 3.6శాతం పెరిగాయి, ఐసీఈ ఎస్‌యూవీ పోర్ట్‌ఫోలియోలో ధరల తగ్గింపుతో మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు 4శాతం వృద్ధిని నమోదు చేశాయి. జుహై పివిన్ న్యూ ఎనర్జీతో వ్యూహాత్మక భాగస్వామ్యం తర్వాత సర్వోటెక్ షేర్లు 5.8శాతం పెరగ్గా.. భూటాన్‌లో 570 మెగా వాట్స్ జలవిద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడంతో అదానీ పవర్ షేర్ ధర 4.2శాతం పెరిగింది.

# చోక్సీని భద్రతగా చూసుకుంటాం..

## బెల్జియంకు భారత్ భరోసా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని భారత్‌కు రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. విచారణ నిమిత్తం ఆయనను అప్పగించాలని కోరుతూ దాఖలు చేసిన అభ్యర్థనలో కీలకమైన హామీలను పొందుపరిచింది. భారత్‌లోని జైలులో చోక్సీకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని బెల్జియంకు భరోసా ఇచ్చింది. రూ. 12,000 కోట్ల పీఎన్‌బీ మోసం కేసులో విచారణ ఎదుర్కొనేందుకు చోక్సీని భారత్‌కు అప్పగించే ప్రక్రియలో భాగంగా, ఆయనకు జైలులో కల్పించబోయే సౌకర్యాలపై భారత ప్రభుత్వం స్పష్టమైన హామీలు ఇచ్చింది. చోక్సీకి సరిపడా నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు, 24 గంటల పాటు నిరంతర వైద్య సంరక్షణ అందుబాటులో ఉంటుందని తన అభ్యర్థనలో పేర్కొంది. అంతేకాకుండా, ఆయన ఉండే గది, పరిసరాలు అత్యంత పరిశుభ్రంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. విదేశాల్లో తలదాచుకుంటున్న ఆర్థిక నేరగాళ్లు, అక్కడి కోర్టులలో తమను అప్పగించవద్దని కోరేటప్పుడు తరచుగా భారత జైళ్లలోని దుర్భర పరిస్థితులను కారణంగా చూపుతుంటారు. ఈ వాదనలను తిప్పికొట్టేందుకే కేంద్ర ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యగా ఈ హామీలను తన అప్పగింతల అభ్యర్థనలో చేర్చినట్టు తెలుస్తోంది. ఈ హామీల ద్వారా చోక్సీని వీలైనంత త్వరగా భారత్‌కు రప్పించి, చట్ట ప్రకారం విచారణ పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.

## గణేశ్ నవరాత్రులు బిజినెస్

# రూ.45వేల కోట్లు!

## కెయిట్ అంచనాలను మించిన వ్యాపారం



**ముంబయి, సెప్టెంబరు 8:** దేశవ్యాప్తంగా నిర్వహించిన గణేశ నవరాత్రులు భక్తి, సంస్కృతి పెంపొందించడం మాత్రమే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఊపు తెచ్చిందని చెప్పవచ్చు. గణేష్ చతుర్థికి ఈ ఏడాది దేశవ్యాప్తంగా దాదాపు రూ. 45,000 కోట్ల వ్యాపారాన్ని తెచ్చిందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (కెయిట్) అంచనా వేసింది. గత ఏడాది రూ.25,000 కోట్ల వ్యాపారం జరిగినట్లు తెలిపింది. ఈసారి పూర్తిగా స్వదేశీ ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల అనేక వ్యాపార రంగాలకు మేలు జరిగిందని చెప్పింది. విగ్రహాలే రూ. కెయిట్‌జాతీయ అధ్యక్షుడు బీసీ భారతియా మాట్లాడుతూ ఒక్క గణపతి విగ్రహాల వ్యాపారమే రూ. 1000 కోట్లకు పైగా జరిగింది. పుష్పాలు, దండలు, కొబ్బరికాయలు వంటి అవసరమైన సామగ్రి కొనుగోళ్ల మరో రూ. 500 కోట్ల బిజినెస్ అయితే ఇక మోదకాలు, ఇతర స్వీట్ల డిమాండ్ ద్వారా రూ. 2,000 కోట్లను దాటేసింది. పండగ సమయంలో కేటరింగ్, స్నాక్స్ సర్వీసులు రూ. 3,000 కోట్ల వ్యాపారాన్ని సృష్టించాయి. ఈ ఏడాది దేశవ్యాప్తంగా సుమారు 20 లక్షలగణేష్ పందిళ్లు ఏర్పాటయ్యాయి. ఒక్కమహారాష్ట్రలోనే 7లక్షలపందిళ్లు, కర్ణాటకలో 5 లక్షలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్‌లలో ఒక్కో చోట 2 లక్షల చొప్పున పందిళ్లు వెలిశాయి. ఒక్కో పందిరికి కనీసం రూ.50,000 ఖర్చు చేసినా, అలంకరణలు, ఏర్పాట్లు, పూజల కోసం మొత్తం రూ. 10,000 కోట్లకు పైగా ఖర్చయిందని భారతియా వెల్లడించారు. గణేష్ చతుర్థి కేవలం పూజలు, పందిళ్లతోనే ఆగలేదు. స్థానిక టూరిజం, బస్సులు, క్యాబ్‌లు, రైళ్ల వ్యాపారాలకు రూ.2,000 కోట్ల ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. బట్టలు, ఆభరణాలు, హోమ్ డెకర్, గిఫ్ట్ ఐటెమ్‌ల రిటైల్ వ్యాపారం రూ. 3,000 కోట్లకు చేరింది. పెద్ద ఎత్తున ఈవెంట్‌లు నిర్వహించే ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు రూ. 5,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాయి. గణేష్ చతుర్థి మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, తమిళనాడు, గోవా వంటి రాష్ట్రాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చిందని కెయిట్ సెక్రటరీ జనరల్ ఎమెరిటస్ ప్రవీణ్ ఖండేల్‌వాల్ తెలిపారు. రక్షా బంధన్‌తో మొదలైన పండగల సీజన్ గణేష్ చతుర్థి, నవరాత్రులు, దసరా, కర్వా చౌత్, దీపావళి, ఛత్ పూజ ఆ తర్వాత పెళ్లిళ్ల సీజన్‌తో భారత ఆర్థిక వ్యవస్థ ఊపందుకోనుందని కెయిట్‌అంచనా వేసింది.




# కొత్తపరివర్తన జీఎస్టీ లబ్ధి అవాస్తవం

## జిఎస్టీపై వైరల్‌పోస్టుకు సిబిఐసి వివరణ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 8:** జీఎస్టీలో చేపట్టిన సంస్కరణలు ఈనెల 22నుంచి అమలుకు రానున్న నేపథ్యంలోకేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ పేరుతో వైరల్ అవుతున్న పోస్టు ఆందోళన కలిగించింది. సిబిఐసి వరకూ వెళ్లిన ఈ పోస్టుపై సిబిఐసి ఛైర్మన్ పేరిట ఆ విభాగం క్లారిటీ ఇచ్చింది. ఈనెల 22వ తేదీ నుంచి అమలులోకి వస్తోన్న జీఎస్టీ కొత్త రూల్స్ కింద కొత్త ట్రాన్సిషన్ బెనిఫిట్స్ ఉంటాయన్న ప్రచారాన్ని ఖండించింది. అలాంటి బెనిఫిట్స్ ఏం లేవని తేల్చేసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్, కస్టమ్స్ విభాగం (సీబీఐసీ) ఛైర్మన్ అది తప్పుడు ప్రచారమని స్పష్టం చేశారు. అలాంటి ప్రచారాలు తప్పుడు, తప్పుదారి పట్టించేవి అని తెలిపింది. సీబీఐసీ ప్రకటన ప్రకారం జీఎస్టీ మార్పుల ద్వారా చాలా రకాల బెనిఫిట్స్ ఉంటాయంటూ సీబీఐసీ ఛైర్మన్ జారీ చేసినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న ఓ పోస్టు మా దృష్టికి వచ్చింది. అన్‌యుటిలైజ్డ్ సెస్ క్రెడిట్, ఎగ్జెంప్టెడ్ సప్లాయిస్ ఐటీసీ, కొత్త ధరల సవరణ బెనిఫిట్స్ వంటివి అందులో క్లెయిమ్ చేశారు. అటువంటి వాదనలు వాస్తవంగా తప్పు, తప్పుదారి పట్టించేవని తెలియజేస్తున్నాం అని పేర్కొంది. దేశ ప్రజలు, ట్రేడ్ యూనియన్లు, ఇండస్ట్రీ కమ్యూనిటీల సభ్యులు, ఇతర భాగస్వామ్యులు ఇలాంటి వాటిని నమ్మవద్దని సూచించింది. ప్రభుత్వం అధికారికంగా జారీ చేసే నోటిఫికేషన్లు, సర్క్యూలర్లు, ఎఫ్ఏక్యూలను మాత్రమే చూడాలని కోరింది. దాని ద్వారానే తదుపరి తరం జీఎస్టీ సంస్కరణల గురించి తెలుసుకోవాలని స్పష్టం చేసింది. అయితే, సిన్‌న్ గూడ్స్, లగ్జరీ వస్తువులకు సంబంధించి 40 శాతం ట్యాక్స్ శ్లాబ్ తీసుకొస్తున్నారు. వాటి ధరలు అమాంతం పెరుగుతాయి. కానీ, చాలా వరకు నిత్యావసర వస్తువుల ధరలు దిగివస్తాయని చెప్పవచ్చు. 12, 28 శాతం శ్లాబులను పూర్తిగా తొలగించారు.

# బిఎస్ఇలో ట్రేడింగ్ గంట మోగించిన బాలకృష్ణ




**ముంబయి, సెప్టెంబరు 8:** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లో ట్రేడింగ్ ప్రారంభానికి సూచికగా మోగించే గంటను ఆయన మోగించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా అందరితో పంచుకున్నారు. ఈ గౌరవం దక్కించుకున్న మొట్టమొదటి దక్షిణ భారత నటుడిగా ఆయన ఒక ప్రత్యేక గుర్తింపు పొందారు. ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో చిరస్మరణీయ, మరపురాని ఘట్టం. ఈ రోజు నేను మా బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ప్రతినిధులతో ముంబై పర్యటనలో భాగంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ని సందర్శించడం జరిగింది. ఆ సందర్భంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అధికారులు చూపిన ఆత్మీయత, ఇచ్చిన గౌరవం నా హృదయాన్ని తాకింది. ప్రత్యేక ఆహ్వానం ఇచ్చి, నాకు స్టాక్ ఎక్స్ఛేంజ్ బెల్ మోగించే అవకాశాన్ని ఇచ్చారు. దక్షిణ భారతీయ నటుడిగా, హీరోగా ఈ వేదికపై బెల్ మోగించిన మొదటి వ్యక్తిగా నిలవడం నాకు గర్వకారణం మాత్రమే కాదు ఇది నా తెలుగు ప్రజల ప్రేమ, ఆదరణ, ఆశీర్వాదాల ప్రతిఫలమని భావిస్తున్నాను. ఈ క్షణం నాకు మరపురానిది. ఇది వ్యక్తిగత ఘనత కాదని, మనందరి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని నమ్ముతున్నాను అంటూ బాలయ్య స్పందించారు.

# రూ.15వేల కోట్ల సమీకరణకు ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఐపిఒ




**ముంబయి, సెప్టెంబరు 8:** దక్షిణకొరియా ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఎల్జీ అనుబంధ సంస్థఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. రూ.15వేల కోట్లు మార్కెట్‌నుంచి సమీకరించేందుకు వచ్చే అక్టోబరులో రానున్నట్లు బ్యాంకింగ్ వర్గాలు చెపుతున్నాయి. అన్నీ అనుకున్నట్లు అయితే 2025 అతిపెద్ద ఐపిఒగా నిలుస్తుంది. టాటాక్యాపిటల్, అర్బన్ కంపెనీ, బోట్, జునిపెర్‌గ్రీన్ కంపెనీలుకూడాఐపిఒకు క్యూలో ఉన్నాయి. గత ఏడాదిడిసెంబరులో దరఖాస్తుచేసిన ఎల్జీకి ఈ ఏడాది మార్చిలో సెబీ ఆమోదం తెలిపింది. ఐపిఒలో భాగంగా 15శాతం లేదా 10.2 కోట్ల షేర్లను విక్రయించి రూ.15వేల కోట్లను మాతృసంస్థ సమీకరించనుది. వాస్తవానికి ఈ ఏడాది ఏప్రిల్ మేనెలల్లోనే ఐపిఒకు రావాలని ఎల్జీ సన్నాహాలుచేసినప్పటికీ మార్కెట్‌పరిస్థితులు సానుకూలంగా లేకపోవడంతో వాయిదావేసింది. గత ఏడాది అక్టోబరులో దక్షిణకొరియా హుండైయి మోటార్ ఐపిఒతో రూ.25వేలకోట్లు సమీకరించింది. ఈఏడాది 30కిపైగా ఐపిఒలు మార్కెట్‌నుంచి రూ.60వేలకోట్లు సమీకరించాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ అనుబంధ హెచ్‌డిపి ఫైనాన్షియల్ రూ.12,500 కోట్లుసమీకరించి అతిపెద్ద ఐపిఒగా ఉంది. మరికొన్ని నెలల్లోనే ట్యాటాక్యాపిటల్, గ్రో, మీషో, ఫోన్‌పే, బోట్, లెన్స్‌కార్ట్, ఫిజిక్స్ వంటి మరికొన్ని కంపెనీలు ఐపిఒకు వస్తున్నాయి. టెక్నాలజీతో పనిచేసే ఆన్‌లైన్‌మార్కెట్‌ప్లేస్ అర్బన్ కంపెనీ ఐపిఒ ఈనెల 10న ప్రారంభం అయి 12తో ముగుస్తుంది. పబ్లిక్ ఇష్యూతో రూ.1900 కోట్లు సమీకరిస్తుంది. షేర్లు రూ.98 నుంచి రూ.103గానిర్ణయించారు. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక లాట్ 145షేర్లు కొనుగోలుచేయాలి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.